




# న్యూస్-9®

సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం

తెలుగు దినపత్రిక

news9telengana@gmail.com www.news9-india.com








సంపుటి : 19 | సంచిక : 202 వెల : 4 బుధవారం 09 జూలై 2025 www.news9-india.com హైదరాబాద్ | విశాఖపట్నం పేజీలు : 12






# ఢిల్లీలో బిజీగా సిఎం రేవంత్

- పలువురు కేంద్రమంత్రులతో భేటీ
- సరిపడా యూరియా విడుదల చేయాలని నడ్డాకు వినతి
- జహీరాబాద్ ఇండస్ట్రియల్ సిటీకి సహకరించాలని గోయల్‌కు అభ్యర్థన

**న్యూఢిల్లీ,జూలై8:** న్యూఢిల్లీలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన బిజీ బిజీగా సాగుతోంది. ఈ పర్యటనలో భాగంగా పలువురు కేంద్ర మంత్రులతో సీఎం రేవంత్ వరుసగా భేటీ- అయ్యారు. అందులోభాగంగా జెపి నడ్డా, పీయూష్ గోయల్‌లతో భేటీ అయ్యారు. తెలంగాణ రాష్ట్ర అవసరాలకు కేటాయించిన యూరియాను సకాలంలో సరఫరా చేయాలని కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖ మంత్రి జె.పి.నడ్డాకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి

మిగతావి 2లో



## రాష్ట్రపతి,మాజీ రాష్ట్రపతి పేర్లు తప్పుగా ఉచ్చారణ

- ఛత్తీస్‌గడ్ పర్యటనలో ఖర్గే వ్యాఖ్యలపై బిజెపి విమర్శలు

**రాయ్‌పూర్, జులై 08:** ఛత్తీస్‌గఢ్‌లోని ఓ సభలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ప్రసంగిస్తూ.. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్

మిగతావి 2లో

## శాంతియుతంగా బోనాల జాతర నిర్వహణ

- బోనాల ఉత్సవాలపై సమీక్షలో మంత్రి పొన్నం



వివరాలు 2లో



# కెటిఆర్ లెక్కలకు సమాధానం ఉంది

- అసెంబ్లీలో ఏ అంశమైనా చర్చిస్తాం
- కృష్ణా, గోదావరి జలాలపై చర్చకు సిద్ధమే
- అసత్యాలతో ప్రజలను మభ్య పెట్టలేరు
- కెటిఆర్ విమర్శలపై భట్టి ప్రతి విమర్శలు
- మానుకోటలో పేదలకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ

**మహబూబాబాద్,జూలై8:** బిఆర్ఎస్ అధినేత కెసిఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ లెక్కలు తీసుకొని అసెంబ్లీకి వస్తే ఏ అంశమైనా చర్చించడానికి సిద్దంగా ఉన్నామని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క తెలిపారు. కృష్ణా, గోదావరి బేసిన్ జలాలపై చర్చకు ఎప్పుడైనా సిద్ధ మేనని సవాల్ విసిరారు. కాళేశ్వరం నిర్మించి

మిగతావి 2లో

## మాట తప్పడం రేవంత్‌కు అలవాటే...

- ☛ఆరు గ్యారెంటీలు..420 హామీలో మోసం
- ☛నీళ్ల ఆంధ్రాకు...నిధులు ఢిల్లీకి.. నియామకాలు సొంతవారికి
- ☛ప్రెస్‌క్లబ్ వద్ద కెటిఆర్ బృందం హంగామా



**హైదరాబాద్,జూలై8:** తెలంగాణ ఉద్యమం,పోరాటం నీళ్లు, నిధులు, నియామకాల కోసమే అన్నది అందరికీ తెలుసని, కాంగ్రెస్ కూడా ఇప్పుడు అదే అనుసరిస్తోందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ ఎద్దేవా చేశారు. నీళ్లేమో ఆంధ్రాకు, నిధులు రాహుల్‌కు, నియామకాలు కొందరు తాబేదార్లకు అప్పగిం చారని మండిపడ్డారు. మాట తప్పడం సీఎం రేవంత్‌రెడ్డికి అలవాటేనని కేటీఆర్ అన్నారు. రైతు సంక్షేమం తదితర అంవాలపై చర్చకు సిద్ధమంటూ ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డికి సవాల్ విసిరిన కేటీఆర్ మంగళవారం ఉదయం ప్రెస్‌క్లబ్ వద్దకు వచ్చారు.

మిగతావి 2లో



## అమెరికాలో ఘోర రోడ్డు ప్రమాదం

- రాంగ్‌రూట్‌లో వచ్చి కారును ఢీకొన్న ట్రక్కు
- ప్రమాదంలో దంపతులు, ఇద్దరు పిల్లల మృతి
- కారులో మంటలు చెలరేగడంతో నలగురి దేహాలు బుగ్గి

**హైదరాబాద్,జూలై8:** అమెరికాలోని గ్రీన్‌కౌంటీలో జరిగిన రోడ్డు ప్రమాదంలో హైదరాబాద్‌కు చెందిన ఒకే కుటుంబంలోని నలుగురు సజీవ దహనమయ్యారు. విహారయాత్రలో భాగంగా తమ కుటుంబ సభ్యుల

మిగతావి 2లో

## నీట మునిగిన బ్యాంకుకు కాపలా..?

- బంగారం, నగదు దొంగల పాలుకాకుండా చర్యలు
- కుక్క అరుపుతో బతికిన పలువురు గ్రామస్థులు
- హిమాచల్‌లో వరదలతో అతలాకుతలం



**సిమ్లా, జులై 08:** హిమాచల్‌లో కురుస్తోన్న భారీ వర్షాలతో మండి జిల్లా తీవ్రంగా ప్రభావితమైంది. కాగా.. రుతుపవనాల రాకతో జూన్ 20 నుంచి కురుస్తున్న వర్షాలకు హిమాచల్‌లో 70 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. పలువురి ఆచూకీ గల్లంతయిందని రాష్ట్ర విపత్త నిర్వహణ విభాగం వెల్లడించింది. భారత వాతావరణ విభాగం

మిగతావి 2లో



## సిగాచి పరిశ్రమలో ఎన్‌డిఎంఎం బృందం పరిశీలన

- యాజమాన్యం నిర్లక్ష్యమేకారణమని వ్యాఖ్య
- క్షతగాత్రుల్లో చికిత్స పొందుతూ మరో ఇద్దరు మృతి

**హైదరాబాద్,జూలై8:** పాశమైలారంలోని సిగాచీ పరిశ్రమలో ఘోర ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ-(ఎన్‌డిఎంఎ) బృందం పరిశీలిచింది. అనంతరం నిర్వహణలోపాలపై సిగాచీ యాజమాన్యంపై ఎన్‌డిఎంఎ ప్రశ్నల వర్షం కురిపించింది. యాజమాన్యం సరిగ్గా సమాధానం ఇవ్వకపోవడంతో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. సంస్థ అధికారుల స్పందనపై బృందం అసంతృప్తి వ్యక్తం చేసింది. రసాయన పరిశ్రమ గురించి తమకు తెలుసని, పేలుడు ఎలా సంభవించిందో చెప్పాలని వ్యాఖ్యా నించింది. ప్రమాదానికి యాజమాన్య నిర్లక్ష్యమే కారణమని ప్రాథమికంగా అంచనా వేసింది. ఇదిలావుంటే సిగాచీ పరిశ్రమలో జరిగిన ప్రమాదంలో ఇప్పటివరకూ

మిగతావి 2లో

## నేపాల్-చైనా సరిహద్దులో కూలిన వంతెన..

- 18 మంది గల్లంతు



**కాఠ్‌మాండు,జూలై8:** రుతుపవనాల కారణంగా కురుస్తున్న భారీ వర్షాలతో నేపాల్‌లో వరదలు బీభత్సం సృష్టిస్తున్నాయి. నేపాల్-చైనా మధ్య ఉన్న మైత్రి వంతెన బోటెకోషి వద్ద మంగళవారం కొట్టుకుపోయింది. ఈ వరదల కారణంగా 12 మంది నేపాలీలు, 6 మంది చైనీయులు గల్లంతయ్యారు. కాట్‌మాండుకు ఈశాన్యంగా 120 కిమీ దూరంలో ఉన్న ఈ వంతెన వరద బీభత్సంతో మంగళవారం తెల్లవారు జామున 3.15 గంటల సమయంలో కూలిపోవడంతో సరిహద్దులో ట్రాఫిక్ దెబ్బ తింది. తప్పిపోయిన వారి కోసం గాలింపు కొనసాగుతోంది. ఇద్దరు పోలీస్ అధికారులతోపాటు మొత్తం 11

మిగతావి 2లో

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# రాష్ట్రపతి,మాజీ రాష్ట్రపతి పేర్లు తప్పుగా ఉచ్చారణ

(మొదటి పేజీ తరువాయి)

కోవింద్ పేర్లను తప్పుగా ఉచ్చరించారు. ఈ అంశంపై బీజేపీ నుంచి తీవ్ర విమర్శలు ఎదుర్కొన్నారు. రాయ్‌పూర్‌లోని సైన్స్ గ్రౌండ్‌లో జరిగిన ప్రసంగానికి సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఖర్గే రాష్ట్రపతిని 'ముర్మా జీ' అని ఉచ్చరించారు. అయితే.. ఆయన వెంటనే సరిదిద్దుకుని 'ముర్ము' అని పలికారు. కొన్ని సెకన్ల తర్వాత.. మళ్ళీ మాజీ రాష్ట్రపతి పేరును తప్పుగా ఉచ్చరించారు. 'కోవింద్'ను'కోవిడ్' అని పలికారు. ఛత్తీస్‌గఢ్ అడవుల్లో పెద్ద ఎత్తున చెట్ల నరికివేత అంశంపై మాట్లాడుతూ మల్లికార్జున ఖర్గే ఈ తప్పు చేశారు. బీజేపీ, దాని పారిశ్రామిక మిత్రులు భూమిని లాక్కుంటు న్నారని ఆయన ఆరోపించారు.'మన నీరు, అడవి, భూమిని కాపాడుకోవాలి. మనం ఐక్యంగా ఉండాలి. వారు (బీజేపీ) (ద్రౌపది) ముర్మాను రాష్ట్రపతిగా, (రామ్ నాథ్) కోవిడ్ (కోవింద్) ను రాష్ట్రపతిగా చేశామని అంటున్నారు. కానీ మన వనరులను, మన అడవి, నీరు, భూమిని దొంగిలించడానికి ప్రయత్ని స్తున్నారు. నేడు, అదానీ, అంబానీ వంటి వ్యక్తులు దానిని స్వాధీనం చేసుకుంటున్నారని ఖర్గే వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ చీఫ్ పై బీజేపీ తీవ్ర విమర్శలు గుప్పించింది. ఆయన చేసిన తప్పును మహిళా, దళిత, గిరిజన వ్యతిరేకి అని అభివర్ణించింది. బీజేపీ అధికార ప్రతినిధి గౌరవ్ భాటియా మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధ్యక్షురాలు ద్రౌపది ముర్ముపై అభ్యంతరకరమైన పదాలను ఉపయోగించారు. మొత్తం గిరిజన సమాజం దీనిని ఖండిస్తోంది. మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ ను ఉద్దేశించి కూడా ఆయన కోవిడ్ లాంటి పదాలను ఉపయోగించారు. కాంగ్రెస్ అధ్యక్షుడు రాష్ట్రపతి ద్రౌపది ముర్మును ముర్మా జీ అని, కోవింద్ జీని కోవిడ్ జీ అని పిలవడం కాంగ్రెస్‌కు ఎస్సీ, ఎస్టీ వర్గాల పట్ల తీవ్ర ద్వేషాన్ని తెలియజేస్తుందని అన్నారు.

# శాంతియుతంగా బోనాల జాతర నిర్వహణ

**- బోనాల ఉత్సవాలపై సమీక్షలో మంత్రి పొన్నం**

హైదరాబాద్,జూలై8: ఆషాఢ మాస బోనాల జాతర ఉత్సవాలు శాంతియుతంగా కొనసాగేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. హైదరాబాద్ అంబర్‌పేట్‌లో బోనాల జాతర ఉత్సవాలపై మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పొన్నం మాట్లాడుతూ.. పోలీసు, రెవెన్యూ, దేవాదాయశాఖ, జీహెచ్‌ఎంసీ, అగ్నిమాపక, విద్యుత్తు, జలమండలి ఇతర విభాగాల అధికారులు ఒక ప్రణాళికతో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు- పూర్తి చేయాలని సూచించారు. అంబర్‌పేట్‌లో నూతనంగా నిర్మించిన ÷-లపై ఓవర్, సర్వీస్ రోడ్లపై ఏర్పడిన గుంతలను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జంట నగరాల్లో జరిగే బోనాల ఉత్సవాలకు ప్రభుత్వం తరఫున మంత్రులు పట్టు-వస్త్రాలు సమర్పిస్తారని తెలిపారు. దొంగతనాలు, శాని-టైజేషన్, మహిళల భద్రత కోసం ప్రత్యేక బృందాల ఏర్పాటు-కు మంత్రి ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో కాంగ్రెస్ సీనియర్ నేత వి హనుమంతరావు, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, పోలీసు ఉన్నతాధికారులు, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

# అమెరికాలో ఘోర రోడ్డు ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

దగ్గరికి వెళ్లి తిరిగివస్తున్న క్రమంలో రాంగ్ రూట్‌లో వచ్చిన ట్రక్కు ఢీకొనడంతో ఈ ఘోర ప్రమాదం జరిగింది. కారులో మంటలు చెలరేగడంతో దంపతులు, వారి ఇద్దరు పిల్లలు దుర్మరణం చెందారు. మృతులు హైదరాబాద్‌లోని తిరుమలగిరికి చెందినవారుగా గుర్తించారు. స్థానిక జూపిటర్ కాలనీకి చెందిన బెజిగం శ్రీవెంకట్(40), కొంపల్లి మున్సిపాలిటీ పరిధి ఎన్‌సీఎల్ నార్త్ ఎవెన్యూకు చెందిన చొల్లేటి తేజస్విని(36)కి 2013లో వివాహమైంది. ఇద్దరూ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు. వీరికి సిద్ధా(9), మృదా(7) అనే ఇద్దరు పిల్లలున్నారు. మూడున్నరేళ్ల కిందట శ్రీవెంకట్ ఉద్యోగరీత్యా అమెరికాలోని డాలస్ వెళ్లారు. ఇటీవల సెలవులు రావడంతో శ్రీవెంకట్ కుటుంబం అట్లాంటా వెళ్లింది. ఆదివారం తెల్లవారుజామున శ్రీవెంకట్, తేజస్వినిలు తమ పిల్లలతో కలిసి కారులో డాలస్‌కు తిరుగు ప్రయాణమయ్యారు. గ్రీన్‌కౌంటీ- వద్దకు రాగానే ప్రమాదం జరిగింది. రాంగ్ రూట్‌లో దూసుకొచ్చిన మినీ ట్రక్కు వెంకట్ కారును ఢీకొంది. కారులో మంటలు చెలరేగడంతో మృతదేహాలు బూడిదైనట్లు బంధువులు తెలిపారు. ప్రమాద స్థలంలో శ్రీవెంకట్ కుమారుడు సిద్ధార్థ పాఠశాల ఐడీ కార్డు లభ్యమైంది. దీని ఆధారంగా పాఠశాలకు వెళ్లి ఆరా తీయగా శ్రీవెంకట్ చిరునామా దొరికింది. ఆయన నివాసానికి వెళ్లగా తాళం వేసి ఉంది. నలుగురూ అట్లాంటాలోని దీపిక ఇంటికి వెళ్లినట్లు- తెలుసుకుని ఆమెకు సమాచారం ఇచ్చారు. ప్రమాద స్థలంలో సిద్ధార్థ మృతదేహంలో కొంత భాగం లభ్యమైంది. పోలీసులు డీఎన్‌ఏనమూనాలు సేకరించి ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపారు.

# ఢిల్లీలో బిజీగా సీఎం రేవంత్

(మొదటి పేజీ తరువాయి)

విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రిని ఢిల్లీలోని ఆయన అధికారిక నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం కలిశారు. వానా కాలం సీజన్‌కు సంబంధించి ఏప్రిల్-జూన్ నెలల మధ్య 5 లక్షల మెట్రిక్ టన్నులకు గానూ కేవలం 3.07 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే సరఫరా చేశారని కేంద్ర మంత్రి దృష్టికి సీఎం తీసుకెళ్లారు. రాష్ట్రంలో ప్రాజెక్టులకు నీరు రావడం.. సాగు పనులు జోరుగా సాగుతున్నందున యూరియా సరఫరాలో ఆటంకాలు తలెత్తకుండా చూడాలని కోరారు. జులై నెలకు సంబంధించి 63 వేల మెట్రిక్ టన్నులు దేశీయంగా ఉత్పత్తి అయిన యూరియా, 97 వేల మెట్రిక్ టన్నుల విదేశాల నుంచి దిగుమతి చేసుకున్న యూరియా రాష్ట్రానికి సరఫరా చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు కేవలం 29 వేల మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే చేశారని కేంద్ర మంత్రికి సీఎం తెలిపారు. దేశీయంగా ఉత్పత్తి అవుతున్న యూరియా కోటాను తెలంగాణకు పెంచాలని సీఎం కోరారు. యూరియా సరఫరాకు సంబంధించి రైల్వే శాఖ తగిన రేక్‌లు కేటాయించడం లేదని... వాటి సంఖ్య పెంచాలని విజ్ఞప్తి చేశారు. కేంద్రమంత్రితో సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ క్రీడా సలహాదారు ఏపీ జితేందర్ రెడ్డి, ఎంపీలు డాక్టర్ మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ కార్‌దర్శి రఘునందన్‌రావు, కేంద్ర పథకాల సమన్వయ కార్యదర్శి డాక్టర్ గౌరవ్ ఉప్పల్ తదితరులు పాల్గొన్నారు. అఅలాగే కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి సహాయ, సహకారాలు అందించాలని ఆయనకు సీఎం వినతి పత్రం అందజేశారు. ఉమ్మడి మెదక్ జిల్లాలోని జహీరాబాద్ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ- అభివృద్ధికి సహకరించాలని కోరారు. అందులోభాగంగా జాతీయ పారిశ్రామిక కారిడార్ అభివృద్ధి, అమలు ట్రస్ట్ ఆమోదించిన రూ. 596. 61 కోట్లను త్వరగా విడుదల చేయాలని కేంద్ర మంత్రికి ఆయన విజ్ఞప్తి చేశారు. స్మార్ట్ సిటీకి అవసరమైన నీటి సరఫరా, విద్యుత్ తదితర మౌలిక సదుపాయాలకు ఆర్థిక సహాయం అందించాలని అడిగారు. హైదరాబాద్ - వరంగల్ పారిశ్రామిక కారిడార్‌లో భాగంగా వరంగల్ విమానాశ్రయానికి నిధులు మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని ఈ సందర్భంగా సీఎం రేవంత్ అభ్యర్థించారు. హైదరాబాద్ - బెంగళూరు ఏరో డిఫెన్స్ కారిడార్ మంజూరు చేయాలని కోరారు. అలాగే హైదరాబాద్ - విజయవాడ పారిశ్రామిక కారిడార్ ఫిజిబిలిటీని అధ్యయనం చేస్తున్నట్లు కేంద్ర మంత్రి దృష్టికి ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి తీసుకెళ్లారు. ఆదిభట్లలో అత్యుత్తమ మౌలిక సదుపాయాలతో ప్రత్యేక రక్షణ, ఏరోస్పేస్ పార్కును తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు- చేసిందని.. ఈ నేపథ్యంలో హైదరాబాద్ - బెంగళూరు పారిశ్రామిక కారిడార్‌ను ఏరో-డిఫెన్స్ కారిడార్‌గా మంజూరు చేయాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. పెట్టుబడులకు సిద్ధంగా ఉన్న వంద ప్లగ్ అండ్ ప్లే పారిశ్రామిక పార్కుల అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలు సమర్పిస్తామని.. వాటికి సైతం మోదీ ప్రభుత్వం మద్దతుగా నిలవాలని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి పీయూష్ గోయెల్‌ను సీఎం రేవంత్ రెడ్డి కోరారు.

# కెటిఆర్ లెక్కలకు సమాధానం ఉంది

(మొదటి పేజీ తరువాయి)

పది ఎకరాలకు కూడా నీళ్లు ఇవ్వలేదని, అసత్యాలు మానకపోతే.. బిఆర్ఎస్ కు డిపాజిట్లు రావని అన్నారు. నోరుందికదా అని కెటిఆర్ ఏది పడితే అది మాట్లాడమేనా? అని భట్టి ప్రశ్నించారు. సిఎం రేవంత్ రెడ్డి ఒకరికి సవాల్ విసిరితే మరొకరు బయటకు వచ్చారని అన్నారు. మహబూబాబాద్‌లో లబ్దిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు, కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. రూ. లక్ష రుణమాఫీ విషయంలో మాజీ సిఎం కెసిఆర్ రెండుసార్లు మోసం చేశారని మండిపడ్డారు. తొలిసారి రుణమాఫీ పూర్తి చేసేందుకు ఐదేళ్ల సమయం తీసుకున్నారని విమర్శించారు. బిఆర్ఎస్ నేతలు పదేళ్లలో రూ.లక్ష కోట్లు- దోచుకున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్రం వాళ్ల సొత్తు అన్నట్లు- కేసీఆర్ కుటుంబం వ్యవహరిస్తోందని సీఎం రేవంత్ రెడ్డి సలహాదారు, మాజీ ఎమ్మెల్యే వేం నరేందర్ రెడ్డి మండిపడ్డారు. 'తెలంగాణలో సంక్షేమ పనులు అభివృద్ధిని చూడలేని గత పాలకులు అవాకులు చెవాకులు పేలుతున్నారు. పేదలు తినే ప్రతి బుక్కలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం కనబడుతుంది. గత పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు. 14వ తేదీన 40 లక్షల మందికి రేషన్ కార్డులు ఇస్తున్నాం. కాంగ్రెస్ ప్రభుత్వం కష్టపడి పని చేస్తుంది. ప్రతీ కాంగ్రెస్ కార్యకర్త గర్వంగా గల్లా ఎగిరేసుకోవచ్చని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. మహబూబాబాద్ జిల్లాలో 'ప్రజాపాలన ప్రగతిబాట' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మున్సిపాలిటీ- కేంద్రంలో ప్రజాపాలన ప్రగతిబాట బహిరంగ సభలో మంత్రి సీతక్క మాట్లాడుతూ... 'డ్వాక్రా మహిళలకు 25 వేల కోట్ల రూపాయలు వడ్డీలేని రుణాలు అందజేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది. మహబూబాబాద్ నగరంలో మహిళ శక్తి భవనాన్ని ఏర్పాటు- చేస్తున్నాం. మహిళల కోసం 500 రూపాయలకు గ్యాస్ ఇస్తున్నాం. మహిళల సంక్షేమం ఇందిరమ్మ రాజ్య లక్ష్యం. ఆడబిడ్డలు సంతోషంగా ఉంటే ఆ ఇళ్ళు, ఊరు బాగుంటు-ంది. పేదలు కరెంట్ బిల్లులు కట్టలేదని విద్యుత్ సరఫరా నిలిపివేసిన చరిత్ర గత బీఆర్ఎస్ ప్రభుత్వానిది. మా ప్రభుత్వం అదే పేదలకు ఉచిత విద్యుత్ ఇస్తుందని పేర్కొన్నారు. ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయి. కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక పోతున్నాయి. గత పాలకుల కుటుంబాలు కోటీశ్వరులు అయ్యారు తప్ప.. పేదల బతుకులు బాగుపడలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలు గుర్తు పెట్టుకోవాలి. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని మంత్రి కొండా సురేఖ అన్నారు.

# మాట తప్పడం రేవంత్‌కు అలవాటే...

(మొదటి పేజీ తరువాయి)

ఆయన వెంట మాజీమంత్రులు, ఎమ్మెల్యేలు, కార్యకర్తలు భారీగా తరలి వచ్చారు. చర్చ కోసం ఓ కే÷-చీలో సిఎం కోసం అంటూ ఖాళీగా పెట్టారు. ఈ సందర్భంగా కెటిఆర్ మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ అరాచక పాలనలో రైతులు ఇబ్బంది పడుతున్నారు. దాదాపు 600 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. ఆరు గ్యారంటీలు, 420 హామీలు అంటూ ప్రజలను మోసం చేశారు. బేసిక్ల నాలెడ్జ్, బేసిక్ నాలెడ్జ్ లేని సీఎం చర్చకు రావాలి. బహిరంగ చర్చకు రేవంత్‌రెడ్డి సవాలు విసిరితే మేం వచ్చాం. సవాలు విసిరిన సీఎం ఇక్కడకు ఎందుకు రాలేదు? సీఎం రాకపోతే మంత్రులైనా వస్తారని భావించాం. బహిరంగచర్చకు రావాలని సీఎంకు మరోసారి చెబుతున్నాం. కొత్త తేదీ, ప్రదేశం రేవంత్‌రెడ్డి చెబితే మేం తప్పకుండా వస్తాం. అసెంబ్లీలో చర్చించేందుకు కూడా మేం సిద్ధంగా ఉన్నాం. మైకులు కట్ చేయకుండా.. పూర్తిగా మాట్లాడే అవకాశం ఇస్తే అసెంబ్లీలో కూడా చర్చకు సిద్ధం అని కేటీఆర్ అన్నారు. 18 నెలలుగా రైతులను మోసం చేశారని ఆరోపించారు. ఎన్నికల్లో ఇచ్చిన ఒక్క హామీని కూడా నిలబెట్టుకోకుండా రంకెలేస్తున్నారని మండిపడ్డారు. రేవంత్‌కు రచ్చ చేయడం తప్ప.. చర్చ చేయడం రాదని ఎద్దేవా చేశారు. రేవంత్ సవాల్‌ను స్వీకరిస్తే ఆయన చర్చకు రాలేదని, రేవంత్ మాట తప్పుతారని తెలిసినా సవాల్‌ను స్వీకరించామని కేటీఆర్ అన్నారు. తెలంగాణ నిధులు ఢిల్లీకి పోతున్నాయని, రైతులపై సీఎం రేవంత్ రెడ్డికి గౌరవం లేదని ఆరోపించారు. సీఎం ఢిల్లీకి ఎందుకు వెళ్లారని అడిగితే ఎరువుల బస్తాల కోసమని చెబుతున్నారని కేటీఆర్ తెలిపారు. ఎవరికి బస్తాలు మోస్తున్నారో తెలియంది కాదని అన్నారు. రైతుబంధు అందరికీ ఇచ్చేశామని చెప్పుకుంటున్నారని, కొడంగల్‌లో ఎంతమంది రైతులకు రైతుబంధు పడలేదో జాబితా సిద్ధంగా ఉందని చెప్పారు. రైతుల మరణాల జాబితా కూడా తీసుకొచ్చామని, ఆనాటి ఎమర్జెన్సీ పరిస్థితి ఇప్పుడు తెలంగాణలో కనిపిస్తోందని విమర్శించారు. ఇందిరమ్మ రాజ్యమంటే సంక్షేమ పాలన అందిస్తారని అనుకున్నామని అన్నారు. కానీ పోలీస్ పాలన నడుస్తోందన్నారు. గురుకులాల్లో విద్యార్థులు మరణిస్తున్నా పట్టింపు లేదన్నారు. చర్చ కోసం రేవంత్ ఇంటికి రమ్మన్నా వెళ్తామని చెప్పారు. రేవంత్ స్థాయికి కేసీఆర్ అవసరం లేదని, తాము చాలని అన్నారు. కాంగ్రెస్ నేతలకు నిజాయితీ ఉంటే చర్చకు రావాలని, లేదంటే క్షమాపణ చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి ముక్కు నేలకు రాసి కేసీఆర్‌కు క్షమాపణ చెప్పాలన్నారు. కేటీఆర్‌తో చర్చకు వచ్చే సత్తా లేనప్పుడు.. రేవంత్ రెడ్డి మరోసారి సవాల్ చేయొద్దని చెప్పారు. రేవంత్ రెడ్డి ఢిల్లీ వెళ్ళింది యూరియా బస్తాల కోసం కాదని, ఏ బస్తాలు మోసి రేవంత్ ముఖ్యమంత్రి పదవిని కాపాడుకుంటున్నారో అందరికీ తెలుసని అన్నారు. రేవంత్ హయాంలో నీళ్ళు ఆంధ్రకు.. నిధులు ఢిల్లీకి.. నియామకాలు రేవంత్ తొత్తులకు దక్కుతున్నాయని అన్నారు. గురువు చంద్రబాబు కోసం తెలంగాణ నీళ్ళను ఆంధ్రకు పంపుతున్నారని ఆరోపించారు.రేవంత్ మోసాలు చేసి నాలుగు రోజులు తప్పించుకోవచ్చని, కానీ ప్రజలు క్షమించరని కేటీఆర్ అన్నారు.సవాల్ విసిరి మాట తప్పడం సీఎం రేవంత్ రెడ్డికి అలవాటని ఆరోపించారు. 2018లో కొండగల్‌లో ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటానని చెప్పి, ఆ తర్వాత మాట తప్పాడని గుర్తుచేశారు. అందకుముందు తెలంగాణ భవన్ వద్ద ఆయన మీడియాతో మాట్లాడారు.కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలుపై ఈ ప్రభుత్వాన్ని 18 నెలలుగా నిలదీస్తున్నామని కేటీఆర్ అన్నారు. అభివృద్ధిపై చర్చకు రావాలని సీఎం రేవంత్‌రెడ్డిని ఎన్నో సార్లు ఆహ్వానించాం. అసెంబ్లీలో కాదంటే.. ప్రెస్‌క్లబ్‌లోనైనా చర్చకు రావాలని చెప్పా. రుణమాఫీ, రైతు బోనస్ వంటి అంశాలపై చర్చకు రావాలని ఆహ్వానించా. సీఎం రేవంత్‌రెడ్డి దిల్లీలో ఉన్నారని తెలిసింది... సీఎం రాకుంటే మంత్రులైనా రావాలి. సీఎం ఇవాళ హాజరుకాకుంటే.. మరో రోజు చర్చకైనా మేం సిద్ధం. సీఎం రేవంత్‌రెడ్డికి వీలైన తేదీ, ప్రదేశం చెప్పాలని అడుగుతున్నాం. అసెంబ్లీలో మైక్ కట్ చేయకుండా మాట్లాడిస్తామని హామీ ఇస్తే.. అసెంబ్లీలో కూడా సిద్ధం. ఈ ప్రభుత్వం ఒక్క హామీని కూడా నెరవేర్చలేదు. రేవంత్‌రెడ్డి తప్పుకొంటే.. అభివృద్ధి అంటే ఏంటో కేసీఆర్ చేసి చూపిస్తారని కేటీఆర్ అన్నారు. మీడియాతో మాట్లాడిన తర్వాత పార్టీ నేతలతో కలిసి సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌కు బయల్దేరారు.

# నీట మునిగిన బ్యాంకుకు కాపలా..?

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రంలోని పది జిల్లాలకు రెడ్, ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఇదిలాఉంటే.. మండి జిల్లాలోని తునాగ్ ప్రాంతంలోని కోఆపరేటివ్ బ్యాంక్‌ను వరద నీరు ముంచెత్తిన సంగతి తెలిసిందే. అందులో ఉన్న బంగారం, నగదు ఏమైందో..? అని ఆందోళన వ్యక్తమవుతోంది. దాంట్లో ఉన్న బంగారు ఆభరణాలు, ఇతర విలువైన వస్తువులు కొట్టు-కొనిపోకుండా, దొంగల చేతిలో పడకుండా గ్రామస్థులు కాపలా కాస్తున్నారు. భారీ వర్షాలు, ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడుతుండటంతో హిమాచల్ ప్రదేశ్ ప్రజల జీవితం దుర్భరంగా మారింది. ఎంతోమంది అయినవాళ్లను కోల్పోయి అనాథలుగా మారిపోతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఒక కుక్క అరుపు.. 67 మంది ప్రాణాలను కాపాడింది. అక్కడి సియతి గ్రామంలో జూన్ 30న అర్ధరాత్రి ఒంటి గంట సమయంలో పెద్ద కొండచరియ విరిగిపడింది. ఆ గ్రామస్థుడు ఒకరు మాట్లాడుతూ.. 'మా ఇంటి రెండోఅంతస్తులో ప్రతిరోజు ఓ శునకం నిద్ర పోతుంది. అయితే ఆరోజు ఉన్నట్టుండి అది విపరీతంగా అరవడం మొదలుపెట్టింది. మరోవైపు కుంభవృష్టి వర్షం కురుస్తోంది. ఆ అరుపుల శబ్దానికి నేను లేచి దాని దగ్గరకు వెళ్లాను. పైకి వెళ్లగా ఇంటిగోడకు పగుళ్లు కనిపించాయి. ఇంట్లోకి నీరు రావడం మొదలైంది. దాంతో వెంటనే కుక్కను కూడా కిందికి తీసుకెళ్లి, అందరినీ నిద్ర లేపాను. ఇంటి చుట్టుపక్కల వాళ్ల ఇళ్లకు వెళ్లి వారిని కూడా లేపి, సురక్షిత ప్రాంతానికి వెళ్లమని చెప్పాను. అలా దూరంగా వెళ్లామో, లేదో.. మా గ్రామంపై కొండచరియ విరిగిపడింది. పదుల సంఖ్యలో ఇళ్లు దానికింద నేలమట్టం అయ్యాయి. ఒక నాలుగైదు ఇళ్లు మాత్రం దెబ్బతినకుండా కనిపించాయని ఆయన వెల్లడించారు. ఇళ్లు ధ్వంసం కావడంతో గ్రామస్థులంతా తియంబాలా గ్రామంలోని నైనాదేవి ఆలయంలో ఆశ్రయం పొందుతున్నారు. సర్వం కోల్పోవడంతో అంతా నిరాశలో మునిగిపోయారు. కొందరు హైబీపీతో బాధ పడుతున్నారు.

## సిగాచి పరిశ్రమలో ఎన్‌డిఎంఎం బృందం పరిశీలన

(మొదటి పేజీ తరువాయి)

44 మంది ప్రాణాలు కోల్పోయారు. పాశమైలారం సిగాచీ పరిశ్రమ ప్రమాదంలో మృతుల సంఖ్య 44కు చేరింది. ఈ ఘటనలో గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారిలో మరో ఇద్దరు మృతి చెందారు. పనేషియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆరిఫ్, ధ్రువ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న అఖిలేశ్వర్ మృతి చెందారు. ఇవాళ ఇద్దరి మృతితో ఈ ఘటనలో ఇప్పటి వరకూ ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య 44కు చేరింది.మరోవైపు నేడు పాశమైలారం సిగాచీ పరిశ్రమకు నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ- బృందం రానుంది. ఘటనా స్థలాన్ని కఉఃఆ బృందం

# నేపాల్-చైనా సరిహద్దులో కూలిన వంతెన..

(మొదటి పేజీ తరువాయి)

మందిని నేపాల్ ఆర్మీ, సాయుధ పోలీస్, నేపాల్ పోలీస్ సంయుక్త బృందం రక్షించినట్టు జాతీయ విపత్తు నివారణ అథారిటీ వెల్లడించింది.వరదల వల్ల భారీ నష్టం జరిగిందని రసూవా జిల్లా ప్రధాన అధికారి అర్జున్ పాడెల్ వెల్లడించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తక్షణం తరలి వెళ్లాలని అధికారులు హెచ్చరించారు. ఈలోగా ధాడింగఖ జిల్లా గజూరి మున్సిపాలిటీ పరిధి లోని త్రిశూలి నది నుంచి రెండు మృతదేహాలను పోలీసులు వెలికి తీయగలిగారు. మునిగి పోయిన రసువగఢి జలవిద్యుత్ ప్రాజెక్టు వద్ద చిక్కుకుపోయిన చైనా జాతీయుడు ఒకరితోపాటు మొ త్తం 22 మంది కార్మికులను,నేపాల్ ఆర్మీ రక్షించగలిగింది. జలవిద్యుత్ ప్రాజెక్టు కూడా పాక్షికంగా దెబ్బతింది.

# భద్రాచలం ఇవోపై దాడి దుర్మార్గం

**● చంద్రబాబు వెంటనే స్పందించాలన్న మంత్రికొండా సురేఖ**



హైదరాబాద్,జూలై8: భద్రాచలం ఈవో రమాదేవిపై జరిగిన దాడి ఘటనపై మంత్రి కొండా సురేఖ తీవ్రంగా స్పందించారు. ఈవోలపై దాడి చేస్తే ఊరుకునేది లేదన్నారు. దేవాలయ భూములను కబ్జా చేస్తే పీడీ యాక్ట్ పెడతామని హెచ్చరించారు. ఈ సమస్యను పరిష్కరించాలని ఏపీ సీఎం చంద్రబాబును కొండా సురేఖ కోరారు. ఏపీలోని పురుషోత్తపట్నంలో భద్రాచలం రామాలయానికి చెందిన భూముల్లో ఆక్రమణలను అడ్డుకునేందుకు మంగళవారం ఈవోతో పాటు సిబ్బంది వెళ్లారు. ఈవోపై గ్రామస్థులు దాడి చేశారు. దీంతో ఆమె స్పృహ కోల్పోయారు. ప్రస్తుతం ఈవో రమాదేవి భద్రాచలం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ దాడిని తీవ్రంగా పరిగణిస్తున్నామని అన్నారు.

# రైతులందరూ తప్పకుండ 1912 కి ఫోన్ చేసి తమ విద్యుత్ సమస్యను తెలపాలి

**డివిజనల్ ఇంజనీర్ టెక్నికల్ టి. వెంకటేశ్వర్లు.**

**ములుగు ప్రతినిధి జూలై 08 :**రైతులు, వినియోగదారులు విద్యుత్ శాఖకు తెలపకుండా స్వయంగా కరెంట్ పనులను చేసుకొని నిండు ప్రాణాలు కోల్పుతున్నారని, కాబట్టి 24/7 అందుబాటులో ఉండే విద్యుత్ శాఖ సిబ్బంది ని సంప్రదించి విద్యుత్ పనులు పూర్తి చేసు కోవాలనీ భూపాలపల్లి సర్కిల్ సిప్టీ ఆఫీసర్, డివిజనల్ ఇంజనీర్ టెక్నికల్ టి. వెంకటేశ్వర్లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.రైతుల విద్యుత్ సమస్యల పరిష్కారానికి విద్యుత్ అధికారుల పొలంబాట కార్యక్రమాన్ని చేపడుతున్నామని, ఇందులో వంగిన పోల్ లను, లూజ్ లైన్ లను సరిచేస్తున్నామని, మద్య స్తంభాలను ఏర్పాటు చేస్తున్నామని, తీగల మధ్య అవసరం ఉన్న చోట స్పిసర్స్ పెడుతున్నామని తెలిపారు.ఇప్పటివరకు పొలంబాట కార్యక్రమం ద్వారా 351 వంగిన పోల్లు, లూజ్ లైన్లు -134. తక్కువ ఎత్తులో ఉన్న ట్రాన్స్ఫార్మర్ల గద్దెలు-36, మార్చినామని తెలిపినారు. రైతులకు మరింత మెరుగైన, నాణ్యమైన నిరంతర విద్యుత్ సరఫరా అందిస్తున్నామనీ, వారి సమస్యల పరిష్కార ద్యేయంగా పొలంబాట కార్యక్రమం సత్ఫలితాలు ఇస్తుందని అన్నారు. రైతులకు విద్యుత్ ప్రమాదల పట్ల అవగహన కల్పిస్తున్నామని అన్నారు. విద్యుత్ పట్ల జాగ్రత్త గా ఉండాలని ముఖ్యంగా రైతు సోదరులు తమ వ్యవసాయ అవసరాల నిమిత్తం, వ్యవసాయ పంపు సెట్లను వినియోగించినప్పుడు కరెంటు మోటార్లు, ఫుట్ వాల్వులు, సర్వీసు వైర్లకు ఇన్సులేషన్ విద్యుత్ ప్రసారం జరిగి ప్రమాదాలు జరుగుతున్నాయి. కరెంటు మోటార్లను కానీ, పైపులను కాని, ఫుట్ వాల్వులను కాని ఏమరపాటుతో తాకకూడదు. వ్యవ సాయ పంపుసెట్లను, స్టార్టర్లను విధిగా ఎర్త్ చేయవలెను. విద్యుత్ ప్రమాదాలు ఎర్త్ చేయబడని పరికరాల వల్లే జరుగుతాయని తెలిపారు అలాగే దీనితో పాటుగా విద్యుత్ సరఫరాలో హెచ్చు తగ్గులు లేకుండా మెరుగైన సరపరా అందించడానికి వ్యవసాయ పంపుసెట్లకు, కెపాసిటర్లు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని అన్నారు. కెపాసిటర్లు -పెట్టుకోవడం వలన మోటార్ల జీవిత కాలం పెరుగుతుందని, లో వోల్టేజి సమస్య ఉండదని అన్నారు. కెపాసిటర్లు అమర్చడం వలన రియాక్టివ్ పవర్ కాంపన్సేషన్ ద్వారా పవర్ ఫాక్టర్ మెరుగు పడి ట్రాన్స్ఫార్మర్లపై లోడ్ భారం తగ్గి మోటార్లు కాలిపోకుండా మన్నిక పెరుగుతుందని తెలిపారు.ఒకవేళ ట్రాన్స్ఫార్మర్లు ఫెయిల్ అయితే వ్యవసాయదారులు వెంటనే 1912 ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలనీ అన్నారు. ఆ పిర్యాదు సమాచారం వెంటనే వెబ్ అప్లికేషన్ ద్వారా సంబంధిత అధికారి మొబైల్ యాప్ కి వెళ్తుంది. సదరు అధికారి ఆ ట్రాన్స్ఫార్మర్ ను చెక్ చేసి ఫెయిల్ అయ్యిందని నిర్ధారించుకొని వెంటనే పెయిల్ అయ్యిందని యాప్ లో నమోదుచేస్తే సంబందిత ఎస్పి ఎం రోడ్ అధికారికి ఆ సమాచారం వెళ్తుంది. ఆ ఏర్వాత ఎస్పిఎం ఏఈ అధికారి వెంటనే మరొక ట్రాన్స్ఫార్మర్ ను ఏర్పాటు చేసి ఆ అధికారికి ట్రాన్స్ఫార్మర్ ను సుకు వెళ్ళవలసిందిగా సమాచారం యాప్ లో నమోదు చేయడం తో ఆ సమాచారం వెళ్తుంది. ఆ ట్రాన్స్ఫార్మర్ ను ఫెయిల్ అయిన చోట ఏర్పాటు చేయడం తో ఫిర్యాదు చేసిన రైతుకు ట్రాన్స్ఫార్మర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని మెసేజ్ వెళ్తుంది ఇలా త్వరిత గతిన ట్రాన్స్ఫార్మర్ లను మార్చడం వలన రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా విద్యుత్ సరఫరా అందించడం జరుగుతుందని తెలిపారు.ఈ ప్రక్రియలో ఒక వేళ 48 గంటలు దాటి ఆలస్యం జరుగుతుందని గుర్తిస్తే పై అధికారులు వెంటనే ఇస్పందించి ప్రత్యామ్నాయ చర్యలు తీసుకొని యుద్ధప్రాతిపదికన ఏర్పాట్లు జరిగేటట్లు చేస్తారని అన్నారు.ద

# ఆయిల్ పామ్ విస్తరణ లక్ష్యాలను పూర్తి చేయాలి

**రైతులకు ఆయిల్ పామ్ సాగు, లాభాలపై అవగాహన కల్పించాలి.**
**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**




**ములుగు ప్రతినిధి జూలై 08 :**ఆయిల్ పామ్ విస్తరణ లక్ష్యాలను పూర్తి చేయాలని, రైతులకు ఆయిల్ పామ్ సాగు, లాభాలపై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులకు సూచించారు.మంగళవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తన ఛాంబర్లో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి తో కలిసి ఆయిల్ ఫామ్ సాగు విస్తీర్ణము, ప్రాసెసింగ్ ఇండస్ట్రీ (ఫ్యాక్టరీ) నిర్మాణము పై సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో ఆయిల్ పామ్ పంట సాగు పై, ఆయిల్ ఫామ్ కంపెనీ ఫ్యాక్టరీ నిర్మాణం కోసం అవసరమైన డాక్యుమెంట్స్, పర్మిషన్స్, మౌలిక వసతుల కల్పన, కావలసిన ఏర్పాట్ల పై వివరంగా జిల్లా కలెక్టర్ అధికారులతో చర్చించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ హార్టికల్చర్ సహకార, సంఘాల బలోపేతం, రైతుల సౌకర్యార్థం అనేక పథకాలు ప్రవేశపెడుతుందని తెలిపారు.పంట మార్పిడి ద్వారా ఆయిల్ పామ్ పంట సాగు పై రైతులకు అవగాహన కల్పించాలని, క్షేత్రస్థాయిలో సంబంధిత శాఖ అవగాహన సదస్సులు, ప్రచారం నిర్వహించాలని సూచించారు. పామ్ ఆయిల్ పంట సాగు ద్వారా రైతులకు అనేక లాభాలు చేకూరుతాయని, ప్రభుత్వం కల్పించిన సబ్సిడీ, రాయితీల వివరాలను తెలియపరచాలన్నారు.జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగు లక్ష్యమునకు మించి సాధించాలని, లబ్ధిదారుల ఎన్నిక, రైతుల నుండి దరఖాస్తులను, రైతు వాటా సేకరణ, ప్లాంటేషన్ పూర్తి, మొదలగు పనులను, ఆయిల్ ఫామ్ కంపెనీ యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని ఆదేశించారు. జిల్లాకు కేటాయించిన ఆయిల్ ఫామ్ విస్తీర్ణం లక్ష్య%శీ% 3000 ఎకరాలు సాధించడానికి వ్యవసాయ శాఖ, ఉద్యాన శాఖ అధికారులు కలిసి ఒక నిర్దిష్ట ప్రణాళికలు తయారు చేసి ఈ మొదటి సీజన్ లోనే 75% లక్ష్యాన్ని సాధించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ప్రతి వారంలో బుధవారం, శనివారం గూగుల్ మీట్ ఏర్పాటు చేసి తద్వారా ప్రగతిని వివరించాలని,జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారిని ఆదేశించారు.జిల్లాలో ఇండస్ట్రీస్ ఏర్పాటు చేయడానికి స్థలం కేటాయింపు, సంబంధించిన అనుమతులు త్వరితగతిన అన్ని ఏర్పాట్లు త్వరగా చేయడాని కి సంబంధిత శాఖల అధికారులు సహకరించాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి డి. సంజీవరావు, జిల్లా వ్యవసాయ అధికారి సురేష్ కుమార్, జిల్లా ఇండస్ట్రీస్ అధికారిసిద్ధార్థ రెడ్డి, డి ఈ ఆర్ డబ్లు ఎస్ వెంకట సతీష్, విద్యుత్ శాఖ డీఈ నాగేశ్వరరావు, కే.ఎన్ బయోసైన్స్ ఏరియా మేనేజర్ హేమంత్ కుమార్ రెడ్డి, మైక్రో ఇరిగేషన్ ఇంజనీర్ (ఎంఎల్ ఈ) వి.వినోద్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఎక్కెలా గ్రామం లో ప్రభుత్వ భూమి పరిశీలన



**ఏటూరు నాగారంలో వెజ్ నాన్వెజ్ మార్కెట్ ఏర్పాటు కు స్థల పరిశీలన.**
**వన సంరక్షణ సమితి ఏర్పాటుపై రైతులకు అవగాహన.**
**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**

**ములుగు ప్రతినిధి జూలై 08 :** మంగళవారం జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్ అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్. మహేందర్ జి తో కలిసి ఎక్కెల గ్రామం లో ప్రభుత్వ భూమిని పరిశీలిం చారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గోదా వరి నది ప్రవాహ ప్రాంతం భూటారం ముంపు ప్రాంత గ్రామస్తులకు నివాస స్థలం కేటాయించుటకు స్థల పరిశీలన చేసి పూర్తి నివేదిక సమర్పిం చాలని సం బంధిత తహసిల్దార్‌ను ఆదే శించారు. అనంతరం మండల కేంద్రంలో ఫారెస్ట్ గెస్ట్ హౌస్ సమీపన ఉన్నఫారెస్ట్ నర్సరీ ప్రభుత్వ భూమిని పరిశీలించారు.ఏటూరు నాగారంలో వెజ్ నాన్వెజ్ మార్కెట్ ఏర్పాటు కొరకు ల్యాండ్ సర్వే చేసి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్, డి ఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్ తో కలిసి చిన్నబోయినపల్లి సర్వే నెంబర్.98 అటవీ భూ సాగుదారులకు ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టాలు ఇవ్వడానికి వీలు లేనందున అటవి సంరక్షణ సమితి ఏర్పాటు వలన కలుగు లాభాలను 70 మంది రైతులకు వివరించారు.

# సార్వత్రిక సమ్మెను, జిల్లా మహా సభలను విజయవంతం చేయాలి

**ములుగు ప్రతినిధి జూలై 08:**ఏటూర్ నాగారం సిపిఐ పార్టీ మండల మహాసభలు గ్యాస్ గోడౌన్ ఆవరణలో సమా వేశం జరిగింది.ఇట్టి సమావేశంలో ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై, వ్యక్తులపై జిల్లా కార్యదర్శి పాల్గొని చర్చించడం జరి గింది. ఇట్టి సమావేశంలో పాల్గొన్న వివిధ సంఘాల నాయకులు పాల్గొని వారి సమస్యలపై మల్లికార్జునరావు చెప్పినటువంటి విషయాన్ని పూర్తిగా ఏకీభవించి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఇట్టి కమిటీలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శిగా ఎండి నాసర్, కందగట్ల సత్యనారాయణ తదితరు లని తొమ్మిది మందితో కార్యవర్గం కౌన్సిలింగ్ ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలో సివిల్ సప్లై కార్మికులు, గ్యాస్ గోడౌన్ కార్మికులు,ఏటూరు నాగారం కు సంబంధించినటువంటి రైతు సంఘం నాయకులు తదితర గ్రామాల నుంచి హాజరైన ఇట్టి సమావేశంలో ప్రస్తుతం జరుగుతున్నటువంటి కార్మికులపై ఆగడాలను అరికట్టాలని, ప్రస్తుతం కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జరుగుతున్నటువంటి తొమ్మిదో తారీఖు జరిగే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. వచ్చేనెల ఆగస్టు 5వ తారీఖున జరగబోయే జిల్లా మహాసభలను జయ ప్రదం చేయాలని ఈ సందర్భంగా మల్లికార్జునరావు కోరటం జరిగింది. అదే సందర్భంలో ప్రస్తుతం జరుగుతున్న టువంటి ఖగారు ఏదైతే ఉందో దానిని నిలుపుదల చేసి మావో యిస్టులతో చర్చలు జరిపి, సమస్యలపై సానుకూలంగా స్పం దించి వారికి విముక్తి కలిగించాలని కోరారు. ఇదే సందర్భంగా గోదావరి పరివాహక ప్రాంతాల్లో గోదావరి ముంపు కు గురయ్యే ప్రాంతాల్లో కరకట్టను నిర్మించాలని, విలువైన కోతకు గురి కాకుండా రైతులను కాపాడాలని,కార్మికుల ఏ సమస్యలు న్నాయో ఆ సమస్యలను పరిష్కరించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం సాను కూలంగా స్పందించివారు ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలైన డబుల్ బెడ్రూమ్ ఇల్లు, అట్లనే కార్మికులకు కోరిన విధమై నటువంటి సమన్వయచమైన కోరికలు తీర్చాలని వృద్ధాప్య పెన్షన్లు పెంచాలని, పేదలకు, ఇల్లు లేని వారికి డబల్ బెడ్ రూమ్లు, డబల్ బెడ్ రూమ్ ఇల్లు, స్థలం కలిగినటువంటి వారికి ఐదు లక్షల ఇవ్వాలని లేని వారికి ఇంటి స్థలం ఇచ్చి ఇల్లు కట్టి ఇవ్వా లని కోరడం జరిగింది. ఈ సందర్భంగా పోడు భూలకు పట్టాలు ఇవ్వాలని భూభారతి ఏదైతే ఉందో గతంలో జరిగిన పొరపాటు జరగకుండా ఇప్పుడు వాటిని సరిదిద్ది ఏ రకమైన ఇబ్బంది



కలగకుండా చూడాలని ఈ సందర్భంగా కోరారు. ఇప్పటికైనా ప్రభుత్వం కార్మికుల సమస్యలపై పేదలపై కనికరం చూపి భవిష్యత్తులో మీరు మంచి పేరు తెచ్చుకోవాలని సందర్భం గా తెలియజేశారు.ఇందులో పాల్గొన్న నాయకులు మరియు శ్రీనివాస్ కొమరయ్య రాములు ఎండినాస్కర్ ప్రసాద్ తదితర ముఖ్య కార్యకర్తలు వివిధ గ్రామాల నుంచి ఒక 25 మంది పాల్గొని అందులో ఏకగ్రీవంగా నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది.

# పెండింగ్ లో ఉన్నా ఎక్స్ గ్రేషియాలు తాడి కార్పొరేషన్ చెక్కులు తక్షణమే విడుదల చేయాలి

**50 సంవత్సరాలు నిండిన ప్రతి గీత కార్మికునికి పింఛన్ 5000 వేలు ఇవ్వాలి**
**ఈనెల 14 న కలెక్టర్ ఆఫీస్ ముందు జరిగే నిరాహార దిక్షలను జయప్రదం చేయండి.**
**కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్**

**ములుగు ప్రతినిధి జూలై 08:**ములుగు:కల్లు గీత కార్మికుల కు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలనీ కల్లు గీత కార్మిక సంఘం ములుగు జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్ గీత కార్మికుల కు పిలుపు నిచ్చారు. మంగళవారంజిల్లా కేంద్రం లోని కెజికెఎస్ ఆఫీస్ లో ముఖ్యుల సమావేశంజరిగింది. ఈ సమావేశానికి హాజరై న బుర్ర శ్రీనివాస్ గౌడ్ మాట్లాడు తూ గత సంవత్సరం జులై 14 న రంగారెడ్డి జిల్లా కూతుబుల్లా పూర్ లో జరిగిన సెప్టి మొకుల పంపిణి కార్యక్రమం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడు తూ పెండింగ్ లో ఉన్నా ఎక్స్ గ్రేషియాలు. తాడి కార్పొరేషన్



చెక్కులు తక్షణమే మంజూరు చేస్తున్నట్లు ప్రకటించడం జరిగిందని. ఇప్పటికి సంవత్సరంగడిచిన ఒక్క ఎక్స్ గ్రేషియా తాడి కార్పొరేషన్ చెక్కులు మంజూరు చేయక పోవడం హేమమైన చర్య అని అన్నారు. తక్షణమే బాధితులకు చెక్కులు మంజూరు చేయాలనీ 50 సంవత్సరాలు నిండిన ప్రతి గీత కార్మికునికి వృత్తి పింఛన్ ఏజెన్సీ నాన్ ఏజెన్సీ అనే సంబంధం లేకుండా అందరికి ఇవ్వాలని పింఛన్ సైట్ తక్షణమే ఓపెన్ చేయాలనీ డిమాండ్ చేశారు. అలాగేఏజెన్సీ లో అనాదిగా కల్లు గీత వృత్తి చేస్తున్నా ప్రతిగీత కార్మికునికి సెప్టి మొకులు ఇవ్వాలని ఏజెన్సీ గీత కార్మికుల కు రద్దు అయినా విషయం లో గతం లో రేవంత్ రెడ్డి ఎంఎల్ఏ గా ఉన్నప్పుడు మాట్లాడిన విదంగా ఇప్పుడు ఏజెన్సీ లోని రద్దు అయినా గీత సోసైటీ లనుతక్షణమే పునరుద్దరణ చేయాలనీ జిల్లా కేంద్రం లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం ఏర్పాటు చేయాలనీ అలాగే జిల్లా కేంద్రం లో కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేయాలనీ కోరుతూ ఈనెల 14 న జరుగునిరాహార దిక్ష కలెక్టర్ కు వినతిపత్రం ఇచ్చే కార్యక్రమం ను జయప్రదం చేయాలనీ గీత కార్మికుల కు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన రవిగౌడ్ జిల్లా కమిటీ సభ్యులు రంగు సత్యనారాయణ గౌడ్. పులి రమేష్ గౌడ్ లు పాల్గొన్నారు.

# ప్రైమరీ స్కూల్ పిల్లలు ఇంగ్లీష్ లో మాట్లాడుతున్నారు

**జిల్లా కలెక్టర దివాకర టి.ఎస్.**
**ప్రైమరీ పిల్లల్లో ఇంగ్లీష్ పట్ల భయాన్ని పొగొట్టి ఇంగ్లీష్ లో మాట్లాడే విధంగా దిశా నిర్దేశనం చేసిన దిశా ఫౌండేషన్ & జిల్లా పాలనా యంత్రాంగం ములుగు జిల్లా**

**ములుగు ప్రతినిధి జూలై 08 :**విద్యాశాఖ దిశా ఫౌండేషన్ ఈఎల్ఎఫ్ ఇంగ్లీష్ వారి సౌజన్యంతో జిల్లాలోని 54 ప్రాథమిక పాఠశాలల్లో లర్న్ టు రీడ్ 90 రోజుల విద్యా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు ఉపాధ్యాయులకు శిక్షణ అదనపు మెటీరియల్

ఈ కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక స్థాయి పాఠశాలల విద్యార్థులలో ఇంగ్లీష్ పై ప్రత్యేక శిక్షణ.దిశా ఫౌండేషన్ఈఎల్ ఎఫ్ ఇంగ్లీష్ వారి సహకారంతో ముందుగా జిల్లా స్థాయిలో 54 ప్రాథమిక పాఠశాలలను ఎంపిక చేసి ఈ పాఠశాలల్లో బోధించే 108 మంది టీచర్స్ కు ప్రత్యేక శిక్షణను ఇప్పించి,ప్రాథమిక స్థాయి విద్యార్థులు సులువుగా ఆసక్తిగా ఇంగ్లీష్ నేర్చుకునేందుకు అనేక బోధనోపకరణాలను పోస్టర్స్, ఫ్లాష్ కార్డ్స్ డిజిటల్ పాటలు, రైమ్స్ ను డిజిటల్ రూపంలో పెన్ డ్రైవ్ నందు పొందు పరిచి అందజేయడం జరిగింది.అలాగే ప్రతి విద్యార్థికి సులువు గా అభ్యాసం చేసే విధంగా వర్క్ బుక్స్ అందిస్తూ, విద్యార్థుల కు కావలసిన అదనపు మెటీరియల్స్ అందజేసి 108 మంది టీచర్స్ తో దిశా ఫౌండేషన్, జిల్లా పాలన యంత్రాంగం జిల్లా విద్యాశాఖ ఒక ప్రత్యేక వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసి దాని ద్వారా టీచర్స్ ను ఎప్పటికప్పుడు మానిటర్ చేస్తూ విద్యార్థులకు ప్రారంభ పరీక్ష నిర్వహించి వారి యొక్క ప్రగతిని అంచనా వేస్తూ 90 రోజులపాటు ఈ ప్రత్యేక బోధన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.దీని ద్వారా ఎంపిక చేసినటువంటి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో ఆటపాటలతో ఇంగ్లీషు లో బోధిస్తూ, విద్యార్థులకు బోధనోపకరణ సామాగ్రి అందజేయడం ద్వారా ఆహ్లాదకరమైన స్వేచ్ఛాయుత వాతావరణంలో అనుభవం ద్వారా విద్యను అందించడం జరిగింది.దీని ఫలితంగా విద్యార్థులు ఆటపాటలతో ఇంగ్లీషు పై మక్కువ పెంచుకొని ఆశించిన అభ్యసన సామర్థ్యాలను మెరుగుపరచుకోవడం జరిగింది. తధానుగుణంగా దిశా కార్యక్రమం అమలు చేయబడుతున్నటువంటి పాఠశాలల్లో విద్యార్థులు ఇంగ్లీషులో ధారాళంగా మాట్లాడే విధంగా శిక్షణను ఇవ్వడం జరిగింది. దిశ కార్యక్రమం సాధించిన ప్రగతి ఈ కార్యక్రమం ద్వారా ప్రాథమిక స్థాయి పిల్లల్లో 50% విద్యార్థుల్లో




అక్షరాలను గుర్తించడం,20 శాతం విద్యార్థులు మూడు అక్షరాలు ఉన్న పదాలను చదవడం రాయడం,45 శాతం విద్యార్థులు వాక్యాల రూపంలో ఉన్న వాటిని చదవడం రాయడం ద్వారా ప్రగతిని సాధించారు. ఈ కార్యక్రమం ప్రారంభం తర్వాత విద్యార్థులలో చదవడం రాయడానికి సంబంధించి అభివృద్ధి అనేది స్పష్టంగా కనబడింది.రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ మన జిల్లా పర్యటనకు వచ్చినప్పుడు కొండపర్తి గ్రామంలో విద్యార్థుల యొక్క ఇంగ్లీష్ భాష నైపుణ్యాన్ని చూసి చాలా సంతోషించి విద్యార్థులను ఉపాధ్యాయులను అభినందించారు.రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క చల్వాయి ప్రాథమిక పాఠశాలను సందర్శించినప్పుడు విద్యార్థుల ఇంగ్లీష్ నైపుణ్యాన్ని చూసి సంభ్రమాశ్చర్యానికి గురై ఈ కార్యక్రమాన్ని మన జిల్లాలో చేపట్టిన జిల్లా కలెక్టర్ను ఇంతటి ప్రగతికి కృషి చేసిన దిశ ఫౌండేషన్ సభ్యులను, ఉపాధ్యాయులను అభినం దించారు చివరగా మొదటి విడతలో చేపట్టిన కార్యక్రమ ముగింపు ఉత్సవాలు కలెక్టరేట్ సమావేశ మందిరం నందు నిర్వ హించగా జిల్లా కలెక్టర్ హాజరయ్యి అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. అదే విధంగా పిల్లల్లో అంతటి నైపుణ్య సాధనకు కృషి చేసిన ఉపాధ్యాయులకు సన్మాన పత్రం, బహుమతులను అందచేశారు.ప్రైమరీ స్కూల్ పిల్లలు ఇంగ్లీష్ లో మాట్లాడుతున్నారు.. జిల్లా కలెక్టర దివాకర టి.ఎస్.బండారుపల్లి ప్రాథమిక పాఠశాలలో దిశ ఫౌండేషన్ వారు నిర్వహించిన కార్యక్రమంలో ఎంపిక కావడం జరిగింది. ఇందులో పనిచేసే ఉపాధ్యాయురాలు దిశ ఫౌండేషన్ వారిచే శిక్షణ పొంది వారిచ్చిన మెటీరియల్ సహాయంతో బోధించడం ప్రారంభించారు.పిల్లలు చాలా ఉత్సాహంగా పాల్గొంటూ ఆడుతూ పాడుతూ ఇంగ్లీష్ నేర్చుకోవడం లో చాలా క్రియాశీలకంగా



పాల్గొన్నారు. అతి తక్కువ కాలంలోనే ఒకటవ తరగతి చదివే పిల్లలు కూడా ఇంగ్లీష్ మాట్లాడేందుకు ప్రయత్నిస్తున్నారు. పిల్లల్లో ఇంగ్లీష్ మాట్లాడే స్పృహ కల్పించిన దిశ ఫౌండేషన్ విజయం సాధించిందని చెప్పుకోవచ్చు.అదే విధంగా ఈ విద్యా సంవత్స రంలో ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు పెరగడానికి కూడా ఈ దిశా ఫౌండేషన్ దోహదం చేసింది అనడంలో అతిశయోక్తి లేదని చెప్పవచ్చు.దిశ ఫౌండేషన్ వారి ఈ కార్యక్రమం అతి తక్కువ కాలంలోనే సత్ఫలితాలు ఇచ్చినందున ఈ సంవత్సరం కూడా కొనసాగిస్తూ రెండవ విడతలో మరో 52 పాఠశాలలను ఎంపిక చేసుకొని ఆ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం రూపొందించడం జరిగింది.ఈ రెండవ విడత ప్రారంభ కార్యక్రమాన్ని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభి వృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, కలెక్టరేట్ సమావేశ మంది రంలో ఈ నెల 9వ తేదీన జరిగే ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసి ప్రారంభిస్తారని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు.

# జిల్లాలో తల్లిదండ్రులు, వృద్ధుల పోషణ,సంక్షేమ చట్టం,2007 ను పకడ్బందీగా అమలు

**రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ (ఆర్డీఓ) ఎన్. వెంకటేశ్.**

**ములుగు ప్రతినిధి జూలై 08 :**ములుగు జిల్లాలో తల్లిదండ్రులు,వృద్ధుల పోషణ సంక్షేమ చట్టం, 2007 ను పకడ్బందీగా అమలుచేస్తున్నామని రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ (ఆర్డీఓ) ఎన్.వెంకటేశ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలి పారు.తల్లిదండ్రులు, వృద్ధుల హక్కులు, వారి ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు డివిజన్ లోని తాహసీల్దార్లు, న్యాయ బృందాల తో సమన్వయం చేసుకుంటూ గత 6 నెలల్లో 28 ఫిర్యాదులను స్వీకరించి 24 ఫిర్యాదులకి ఉత్తర్వులు జారీ చేయగా మిగతా 4 విచారణ దశలో ఉన్నాయని ఆయన తెలిపారు.పరిష్కరించిన ఫిర్యాదులలో 2 కేసులలో వారసుల పేరు మీద రిజిస్ట్రేషన్ చేయబడిన భూములను తిరిగి వారి తల్లితండ్రులు పేరు మీద బదిలీ చేయడానికి ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని తెలిపారు.వృద్ధుల పట్ల నిర్లక్ష్యం చేసిన వారసులకు నెలలవారీ పోషణ ఖర్చుగా రూ.3000/- నుంచి రూ.10,000/- వరకు సంబంధిత తల్లిదండ్రులు/ వృద్ధుల ఖాతాలో జమ చేయాలన్న



ఆదేశాలు జారీతో అనేక కేసులు విజయవంతంగా పరిష్కారమై, వృద్ధుల పోషణ రక్షణ సుస్థిరంగా అమ లయ్యాయి. వృద్ధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన లేదా వేధింపులకు పాల్పడ్డవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆర్డీఓ స్పష్టం చేశారు.పోషణ ఖర్చులు చెల్లించని వారసులపై తల్లిదండ్రులు పోషణ, వృద్ధుల సంక్షేమ చట్టం, 2007 ప్రకారం ఒక నెల జైలు శిక్ష విధించబడుతుందని హెచ్చరించారు.ఈ సందర్భంలో తహశీల్దార్లకు వ్యక్తిగతంగా ఇటువంటి కేసులను పర్యవేక్షిస్తూ చట్టపరంగా తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలందరూ వృద్ధులను గౌరవించి, వారి సంక్షేమం కోసం సహకరించాలని ఆర్డీఓ ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేసారు.వృద్ధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన లేదా వేధింపులకు పాల్పడ్డవారిపై ఫిర్యాదులు ఇవ్వాలనుకున్న వృద్ధులు తాహసీల్దార్ లేదా ఆర్డీఓ కార్యాలయాన్ని నేరుగా సంప్రదించవచ్చని ఆర్డీఓ పేర్కొన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# కార్మికుల హక్కులను కాలరాస్తున్న బిజెపి : దాస్యం వినయ్ భాస్కర్



**హనుమకొండ చౌరస్తా, జూలై 8 :** దేశంలో బిజెపి ప్రభుత్వం వచ్చిన తర్వాత కార్మికుల హక్కులను కాలరాస్తుందని, నాలుగు లేబర్ కోడ్లు తీసుకువచ్చి విపరీతమైన పని భారం, ఒత్తిడి పెంచి కార్మికుల ఆరోగ్య పరిస్థితి దయనీయంగా మార్చిందని బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ మండిపడ్డారు. మంగళవారం హనుమకొండలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. రేపు దేశవ్యాప్తంగా పార్టీలకతీతంగా కార్మిక సంఘాలన్నీ బంద్‌లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్ తర్వాత పెద్ద నగరమైన వరంగల్‌లోని వాణిజ్య, వ్యాపార సముదాయాలో పనిచేస్తున్న కార్మికులు స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొనాలన్నారు. మాల్స్, సినిమా థియేటర్లు, వ్యాపార సంస్థల్లో ఇండస్ట్రీలో పనిచేస్తున్న కార్మికులు పాల్గొనే విధంగా సహకరించాలన్నారు. ఎన్నో ఏళ్లుగా పోరాటాలు చేసి కార్మికులు సాధించుకున్న కార్మికుల చట్టాలను ప్రభుత్వాలు హరించివేస్తున్నాయన్నారు. ప్రపంచీకరణ తర్వాత అనేక చట్టాలనుబిజెపి ప్రభుత్వం రద్దుచేసి కార్మికుల హక్కులను కాల రాస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కార్మికుల హక్కుల కోసం పోరాడుతు ఒదన్నారు. ఐఎన్‌టీయూసీ, కాంగ్రెస్ మద్దతు ఇచ్చి మళ్లీ విరమి ంచుకోవడం, జీవో 282 కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చి పనిగం టలు పెంచడం సరైంది కాదన్నారు. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత చిరు వ్యాపారులకు చట్టం తీసుకువ చ్చామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం స్మార్ట్ సిటీ, నగర అభివృద్ధి పేరుతో చిరు వ్యాపారులపై దౌర్జన్యాలు చేస్తున్నారు .కార్పొరేషన్ అధికారులు చిరు వ్యాపారుల జోలికి రావొద్దన్నారు. ఆర్టీసీ అధికారులు కూడా కార్మికుల సమ్మెలో పాల్గొనే విధంగా సహకరించాలని వినయ్ భాస్కర్ కోరారు. ఈ సమావేశంలో వివిధ కార్మిక సంఘాల నాయకులు రాగుల రమేష్, ఉప్పలయ్య, నున్న అప్పారావు, సారంగపాణి, బిక్షపతి, సంజీవ్ పాల్గొన్నారు.

# కంటి మీద కునుకు లేకుండా కాపలా ఉన్నారు



**మొయినాబాద్, జూలై 08:** దశాబ్దాలుగా భూమిని నమ్ముకుని.. సాగు చేసుకుంటూ జీవనాధారం పొందుతున్న రైతులకు ప్రభుత్వం కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నది. రైతులకు బువ్వ పెట్టే భూమిని ప్రభుత్వం అప్పనంగా తీసుకునే ప్రయత్నం చేస్తూ రైతులను నిర్వాసితులను చేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుంది. కంటి తుడుపుగా పరిహారం చెల్లిస్తే తీసుకునేది లేదని.. భూములను వదలమని రైతులు మొండిగా వ్యవహరిస్తు న్నారు. ఏ సమయంలో ప్రభుత్వం పోలీసులను పెట్టి స్వాధీనం చేసుకుంటుందోనని భయంతోనే రైతులు భూముల వద్ద రాత్రి, పగలు కాపలా ఉంటున్నారు. ఆకలికి ఓర్చుకుంటూ రాత్రి సమయంలో చలి మంటలు కాస్తూ భూమికి కాపాలుగా ఉంటున్నారు. ఈ దయనీయ స్థితి రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఎన్కేపల్లి రైతులకు ఏర్పడింది. కాంగ్రెస్ సర్కార్ ఎన్కేపల్లిలోని 180 సర్వే నంబర్‌లోని 99.14 ఎకరాల భూమిని గ్రామానికి చెందిన 50 కుటుంబాలు గత ఏడు దశాబ్దాలుగా సాగు చేసుకుంటూ జీవనాధారం పొందుతున్నాయి. ఆ విలువైన భూములను ప్రభుత్వం గోశాలకు ఇవ్వాలని ప్రతిపాదించింది. రైతులకు ఇప్పటివరకు ఎలాంటి పరిహారం చెల్లించకుండా భూముల్లోనికి వెళ్లడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుంది. రెవెన్యూ అధికారులపై ప్రభుత్వం తీవ్ర ఒత్తిడి తీసుకొచ్చి ఎలాగైనా ఆ భూములను తీసుకోవాలని ఆదేశాలు జారీచేసింది. ఈ నేపథ్యంలో రెవెన్యూ అధికారులు పోలీసులను కాపలా పెట్టి ఆ భూముల్లోనికి వెళ్లే ప్రయత్నం చేస్తుండగా భూబాధితుల నుంచి తీవ్ర వ్యతిరేకత వస్తుంది. సోమవారం చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య చేతుల మీదుగా భూముల్లో పనులు ప్రారంభించడానికి భూమి పూజ సైతం చేశారు. అదేవిధంగా భూమికి కంచె వేయడానికి కడీలు, ఫెన్సింగ్ వైరు తీసుకురావడంతో రైతుల్లో మరింత ఆందోళన నెలకొన్నది. ప్రభుత్వం పోలీసులను పెట్టి ఎలాగైనా భూములను స్వాధీనం చేసుకోవాలని ప్రయత్నిస్తున్నదని రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. సోమవారం ఎమ్మెల్యే పూజ చేసి వెళ్లిన అనంతరం పోలీసులు, రైతుల మధ్య తోపులాటతో అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొన్నది. ఎట్టి పరిస్థితుల్లో భూములను వదిలేది లేదని భూ బాధితులు సోమవారం రాత్రి భూముల వద్దనే కాపలా ఉన్నారు. ఒకవైపు భూ బాధితులు.. మరోవైపు పోలీసుల పహార ఉండటంతో అక్కడ వద్ద టెన్షన్ వాతావరణం కొనసాగుతున్నది.

## ఇంటి నెంబర్‌తో రిజిస్ట్రేషన్ చేస్తున్నవారికి షాకింగ్ న్యూస్

# ఇకనుంచి అలాంటి రిజిస్ట్రేషన్లు చెల్లవు



**కరీంనగర్** జిల్లాలో వింత పరిస్థితి ఏర్పడింది. గతంలో గృహ పన్ను రశీదు, ఆన్?లైన్? అసెస్?మెంట్? ఉంటే ఆ ఇంటి నెంబరుతో రిజిస్ట్రేషన్? చేసేవారు. కానీ ఇప్పుడా పరిస్థితి లేదు. అలాంటి రిజిస్ట్రేషన్? చేయడానికి వీల్లేదని జిల్లా అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఇటీవల కలెక్టర్?కు భూ ఆక్రమణలపై ఫిర్యాదులు రావడంతో రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన తర్వాత సీపీ నిర్ణయం తీసుకున్నారు. 200 భూములను నిషేధిత జాబితాలోకి : రేకుర్తిలో మూడు సర్వే నెంబర్లలోని 476 రిజిస్ట్రేషన్లను కరీంనగర్ ఆర్డీవో మహేశ్వర్, అధికారులు రద్దు చేశారు. ఈ ఘటన సంచలనం సృష్టించింది. కొత్తపల్లి శివారులోని సుమారు 200 సర్వే నెంబర్లలోని స్థలాలను నిషేధిత జాబితాలో అధికారులు చేర్చారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి నుంచి ఇళ్లు, స్థలం వారిదేనని, ఎలాంటి వివాదాలు లేవని అమ్మేవారు ధ్రువీకరణ పత్రం తీసుకొస్తేనే రిజిస్ట్రేషన్ చేస్తామని సబ్ రిజిస్ట్రార్లు స్పష్టం చేస్తున్నారు. కార్యదర్శులు మాత్రం తమకు అధికారిక సమాచారం లేదని, రాసి ఇవ్వడానికి ముందుకు రావడం లేదు. ఇరు శాఖల తీరుతో క్రయవిక్రయదారులు, వారసులు ఇబ్బందులు పడుతున్నారు. కరీంనగర్?లోని చాలా గ్రామాల్లో 80 శాతం ఆస్తులకు ఎలాంటి పట్టాలు లేవు. ఇంటి నంబరు, గ్రామ పంచాయతీ పన్నులతోనే నెట్టుకొస్తున్నారు. పాత నివాసాలు కావడంతో వారి వద్ద ఇంటి నిర్మాణ అనుమతి పత్రాలు, రిజిస్ట్రేషన్ పత్రాలు కూడా లేవు. ఆ ఆస్తుల రిజిస్ట్రేషన్లకు మాత్రం చిక్కులు తప్పడం లేదుప్రస్తుతం పదిలోపే రిజిస్ట్రేషన్లు : గంగాధర సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో సబ్‌రిజిస్ట్రార్ నూర్ అఫ్జల్‌ఖాన్ నెల రోజులపాటు సెలవులకు వెళ్లారు. జూనియర్ సహాయకుడు అజ్మత్ సబ్‌రిజిస్ట్రార్‌గా అదనపు విధులు నిర్వహిస్తున్నారు. ఆరుగురు చేసే పనులు ఇద్దరే చేస్తుండటంతో పని ఒత్తిడి పెరిగిందని సిబ్బంది ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో గతంలో రోజుకు 48 రిజిస్ట్రేషన్లు జరిగేవి. అయితే ప్రస్తుతం కేవలం పదిలోపే జరుగుతున్నాయి. జిల్లాలో పది రోజులుగా ఇళ్ల రిజిస్ట్రేషన్లు ఆగిపోవడంతో ప్రభుత్వానికి రావాల్సిన రూ. 2 కోట్లు రాకుండా పోయాయి. ఇప్పటికైనా కలెక్టర్ స్పందించి ఇరు శాఖల ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించాల్సిన అవసరముంది. కలెక్టర్? స్పందించి పరిష్కారం చూపాలని స్థానికులు కోరుతున్నారు. అన్నిరకాల అనుమతులు ఉంటేనే రిజిస్ట్రేషన్ : న్యాయస్థానం, జిల్లా కలెక్టర్, ఇతర ఫిర్యాదుల ద్వారా వచ్చిన భూములను రిజిస్ట్రేషన్ చేయకుండా వెంటనే సబ్‌రిజిస్ట్రార్లు నిషేధిత జాబితాలో చేరుస్తారని ఉమ్మడి కరీంనగర్? జిల్లా ప్రవీణ్? కుమార్? తెలిపారు. ఆ జాబితాలోనివి రిజిస్ట్రేషన్లు చేయడానికి వీలుపడదన్నారు. ఆ భూమికి సంబంధించి యజమానులు వచ్చినా పూర్తి వివరాలు ఇస్తారని, సబ్ రిజిస్ట్రార్లు అన్ని రకాల అనుమతి ఉన్న భూములను మాత్రమే రిజిస్ట్రేషన్ చేస్తున్నారని వివరించారు. ఎలాంటి ఇబ్బందులు లేని ఇళ్లు, నిషేధిత సర్వేలో లేని ప్రాంతాల్లో ఇల్లు విక్రయించే వారికి గ్రామ పంచాయతీ కార్యదర్శులు లేఖలు ఇచ్చేలా ప్రభుత్వం నుంచి ఆదేశాలు ఇవ్వాలని పలువురు కోరుతున్నారు.

## రాజేంద్రనగర్ లో అక్రమ నిర్మాణాలు కూల్చివేత

# హైడ్రా సిబ్బందిని అడ్డుకున్న స్థానికులు



**రాజేంద్రనగర్** అక్రమ నిర్మాణాలపై హైడ్రా అధికారులు కొరడా ఝుళిపించారు. రాజేంద్రనగర్‌లో మంగళవారం హైడ్రా అధికారులు కూల్చివేతలు చేపట్టారు. పార్క్ స్థలంకబ్జా చేశారంటూ నలందానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదు మేరకు నలందానగర్‌కు హైడ్రా అధికారులు చేరుకున్నారు. ఈ క్రమంలో హైడ్రా అధికారులతో స్థానికులు వాగ్వాదానికి దిగారు. జేసీబీ వాహనాలకు అడ్డంగా మహిళలు పడుకున్నారు. తమ పట్టా భూముల్లో తాము నిర్మాణం చేసుకున్నామని పట్టాదారులు వాదించారు. హైదర్‌గూడ విలేజ్ సర్వే నంబర్‌లోని 16లో 1000 గజాల పార్క్ స్థలం కబ్జా చేసి ప్రహరీ నిర్మించారని హైడ్రా అధికారులు చెబుతున్నారు. భారీగా పోలీసు బందోబస్తు నడుమ ప్రహరీని కూల్చివేశారు. ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా కూల్చివేతలు చేపట్టడం సరికాదని పట్టాదారులు ఆవేదన వ్యక్తం చేశారు. అయితే.. రాజేంద్రనగర్‌లో హైడ్రా అధికారులు కూల్చివేతలు చేపట్టారు. కూల్చివేయ డానికి వచ్చిన అధికారులతో వాగ్వాదానికి స్థానికులు దిగారు. దీంతో ఆ ప్రాంతంలో హై టెన్షన్ వాతావరణం నెలకొంది. పార్క్ స్థలం కబ్జా చేయడంతోనే కూల్చివేతలు చేపట్టామని అధికారులు చెబుతున్నారు. దీంతో హైడ్రా సిబ్బందికి, స్థానికులకు మధ్య ఘర్షణ నెలకొంది. భారీ పోలీస్ బందోబస్తు నడుమ అధికారులు కూల్చివేతలు చేపట్టారు. హైడ్రా పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేసిన తర్వాత అధికారులు మరింత దూకుడుగా వెళ్తున్నారు. ఎక్కడైనా అక్రమ నిర్మాణాలు ఉన్నాయని అధికారులకు ఫిర్యాదులు వస్తే వెంటనే రంగంలోకి దిగి చర్యలు చేపడుతున్నారు.

# వేగంగా అభివృద్ధి, మారనున్న రూపురేఖలు




**హైదరాబాద్** నగరానికి ఆనుకుని వేగంగా విస్తరిస్తున్న మేడ్చల్ జిల్లా రూపు రేఖలు మారిపోనున్నాయి. మరింత వేగంగా ఆ జిల్లా అభివృద్ధి చెందనుంది. మేడ్చల్ జిల్లాను పూర్తిగా గ్రేటర్ హైదరాబాద్ (%+ఎవీజ%) పరిధిలో విలీనం చేసేందుకు పురపాలక శాఖ ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు తెలిసింది. వేగవంతమైన అభివృద్ధి కోసం, ముఖ్యంగా సికింద్రాబాద్ నుంచి తూంకుంట, అలాగే సికింద్రాబాద్ నుంచి కొంపల్లి వరకు నిర్మించనున్న ఎలివేటెడ్ కారిడార్ల పనులను వేగంగా పూర్తిచేసేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. మేడ్చల్ జిల్లా పరిధిలో ఇప్పటికే 4 శాసనసభ నియోజకవర్గాలు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఉన్నాయి. వీటికి అదనంగా జిల్లాలో 10 మున్సిపాలిటీలు, 4 కార్పొరేషన్లు ఉన్నాయి. వీటిని మినహాయిస్తే కేవలం 34 పంచాయతీలు మాత్రమే ఉండగా.. వాటిని కూడా కలిపి 3 కొత్త మున్సిపాలిటీలుగా (అలియాబాద్, మూడుచింతలపల్లి, ఎల్లంపేట) మార్చారు. దీంతో మేడ్చల్ జిల్లా ఇకపై గ్రామాలు లేని జిల్లాగా రూపుదిద్దుకుంది. రెవెన్యూ, పంచాయతీరాజ్ శాఖల రికార్డులను పురపాలక శాఖకు అప్పగించారు. పంచాయతీల్లో కార్యదర్శులుగా పనిచేసినవారు, ఎంపీడీవోలను నేరుగా పురపాలక శాఖలో విలీనం చేస్తున్నారు. ఔటర్ రింగ్ రోడ్డు ఎగ్జిట్ 4 నుంచి మల్లంపేట, బాచుపల్లి క్రాస్‌రోడ్స్ మీదుగా ప్రగతినగర్‌కు చేరుకోవడానికి ఉన్న సులభమైన మార్గానికి ప్రణీత్ ఆంటిల్యా అనే కాలనీ నివాసులు అడ్డుగా గోడ కట్టడంతో వేలాది మంది ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వాస్తవానికి ఎగ్జిట్ నుంచి ప్రగతినగర్‌కు కేవలం 3 కిలోమీటర్ల దూరం మాత్రమే ఉంటుంది. అయితే ప్రణీత్ ఆంటిల్యా కట్టిన అడ్డుగోడ కారణ ంగా సుమారు 25,000 మందికి పైగా ప్రజలు 8 కిలోమీటర్ల దూరం ప్రయాణించాల్సి వస్తోంది. వారి సర్వీస్ సంవత్సరాలను పరిగణనలోకి తీసుకుంటున్నారు. సిబ్బంది ఎక్కువగా ఉన్న మున్సిపాలిటీల్లో పంచాయతీరాజ్ శాఖ సిబ్బందిని మాతృశాఖకు పంపుతున్నారు. పంచాయతీల్లో అవుట్‌సోర్సింగ్ పద్ధతిలో పనిచేసిన వారికి వార్డుల్లో పనివిధానం, ఇతర కార్యకలాపాలను బట్టి ఉద్యోగాలు కల్పిస్తున్నారు. సర్వే లెక్కలు, పన్నుల వసూళ్లు, అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలల్లో పనిచేసిన అవుట్‌సోర్సింగ్ సిబ్బందికి కూడా ఉద్యోగాలు ఇస్తున్నారు. అయితే, 34 పంచాయతీలు మున్సిపాలిటీలుగా మారడంతో ఉపాధి హామీ పథకం ఇకపై ఈ ప్రాంతాలకు వర్తించదు. మేడ్చల్ జిల్లాలో 17 వేల జాబ్ కార్డులుండగా.. క్రియాశీలకంగా పనిచేసే 6 వేల మందికి ఏటా రూ. 3 కోట్ల వరకు చెల్లించేవారు. ఉపాధి హామీ లేనందున, మున్సిపల్ అధికారులు హరితవనాల అభివృద్ధి నిధుల కింద మొక్కలు నాటించి కూలీ చెల్లించే ప్రత్యామ్నాయాన్ని సిద్ధం చేశారు.

## జనగామలో దారుణం ఇద్దరు

# భార్యల చేతిలో భర్త హతం



**లింగాల ఘనపురం:** జనగామ జిల్లా లింగలఘనపురం మండలంలో దారుణం చోటుచేసుకున్నది. ఇద్దరు భార్యలు కలిసి భర్తను హత్యచేశారు. లింగాలఘనపురం మండలంలోని ఏనబావి గ్రామ శివారు పిట్టలోనిగూడెంకు చెందిన కాల్య కనకయ్య (30)కు ఇద్దరు భార్యలు ఉన్నారు. మద్యానికి బానిసైన కనకయ్య తరచూ తన ఇద్దరు భార్యలను వేధిస్తుండేవాడు. ఈ క్రమంలో మే 18న నల్లగొండ జిల్లాలోని ఓ తోటలో తన రెండో భార్య శిరీష తల్లి జన్నువాయిని తాగిన మైకంలో హత్య చేశాడు. అప్పటి నుంచి పరారీలో ఉన్నాడు. అప్పుడప్పుడు గ్రామానికి వస్తూ.. భార్యలను, గ్రామస్థులను బెదిరిస్తుండేవాడు. సోమవారం రాత్రి గ్రామానికి వచ్చిన కనకయ్య భార్యలతో గొడవపడ్డారు. వారిని గొడ్డలితో బెదిరించాడు. దీంతో ఎదురుతిరిగిన ఇద్దరు భార్యలు అదే గొడ్డలితో భర్తను హత్య చేశారు. అనంతరం దేవాదుల కాలువలో పడేశారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. నిందితులను అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రహస్య కెమెరాతో అనంత పద్మనాభస్వామి

### ఆలయంలోకి ప్రవేశించేందుకు యత్నించిన భక్తుడు



**కేరళ** లోని ప్రఖ్యాత అనంత పద్మనాభస్వామి ఆలయంలో అనూహ్య ఘటన చోటు చేసుకుంది. భద్రత దృష్ట్యా పద్మనాభస్వామి ఆలయంలో ఫొటోలు, వీడియోలు తీయడాన్ని నిషేధించిన సంగతి తెలిసిందే. అయితే, తాజాగా రహస్య కెమెరా తో ఓ వ్యక్తి ఆలయం లోకి ప్రవేశించేందుకు యత్నించాడు. గమనిం చిన అధికారులు అతడిని అదుపులోకి తీసుకున్నారు. గుజరాత్‌కు చెందిన 66 ఏళ్ల సురేంద్ర షా అనే వ్యక్తి కుటుంబ సభ్యులతో కలిసి తిరువనంతపురం జిల్లాలోని ప్రఖ్యాత అనంత పద్మనాభస్వామి ఆలయ సందర్శనకు వెళ్లారు. ఆదివారం సాయంత్రం సమయంలో స్వామివారి దర్శనం కోసం వెళ్లారు. ఆ సమయంలో సురేంద్ర షా రహస్య కెమెరా అమర్చిన స్మార్ట్ గ్లాసెస్ తో ఆలయంలోకి ప్రవేశించేందుకు ప్రయత్నించాడు. ఆలయ ప్రవేశ ద్వారం వద్ద అతని అద్దాల నుంచి కాంతి రావడాన్ని భద్రతా సిబ్బంది గుర్తించింది. దీంతో అతడిని ప్రవేశ ద్వారం వద్దే ఆపి తనిఖీలు చేశారు. ఈ తనిఖీల్లో స్మార్ట్ గ్లాసెస్‌లో కెమెరాను గుర్తించారు. దీంతో పోలీసులు అతడిపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. సురేంద్రను అదుపులోకి తీసుకొని విచారించారు. అనంతరం విడిచిపెట్టారు. ఈపూర్తిస్థాయిలో దర్యాప్తు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

# నిత్యం ప్రమాదపు అంచున


## రోడ్ల మరమ్మతుల కోసం ప్రజల ఎదురుచూపు



**వర్గల్, జూలై 8 :** వర్గల్ మండలంలోని పలు గ్రామాలను కలుపుతూ వెళ్లేరోడ్డు మార్గాలు ఇప్పుడు ప్రమాదాలకు దారులుగా మారాయి. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆయా గ్రామాలను కలుపుతూ వెళ్లే రోడ్డు మార్గాలు, జాతీయరహదారులను మరిపించేలా ఉండేవి. ఎక్కడ గుంతలు పడినా వెంటనే అధికారులు స్పందించి మరమత్తులు చేపట్టేవారు. దీంతో ప్రయాణికులకు ఎలాంటి బాదారా బందీ లేకుండా ఉండేది. ప్రధానరోడ్డు మార్గాలే కాదు. గ్రామాలలో గల్లీలకు వెళ్లే తొవ్వలు కూడా అద్దంలా కనబడేవి. అమలు కాని హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న రోడ్లు బాగుచేయడానికి తట్టెడు మన్నువొయ్యాడినికి తీరిక లేకుండా పోయింది. మండలకేంద్రంతోపాటు తున్కిమక్త, మజీద్‌పల్లి, సింగాయిపల్లి తదితర గ్రామాల్లో ప్రధానరోడ్డు మార్గం దెబ్బతిని వర్షాలు పడితే నీటిమడుగులను తలపించడమే కాదు.. గల్లీల్ల నడక ప్రయాణం నరకంగా మారుతుంది. ఆర్‌అండ్‌బీ శాఖ అధికారులు వెంటనే పట్టించుకొని సత్వరచర్యలు చేపట్టాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతన్నారు. కానక పొక్కల వడితే.. అంతే సంగతులు : ఎండీ బాబా (మైలారం గ్రామస్తుడు శేరిపల్లి వర్గల్ ఊర్ల నడుమ ఉన్న డాంబర్‌రోడ్డు పొక్కలు వడి పెద్ద సొరంగమయింది. శిన్నపని, పెద్దపనికి వర్గల్‌కు వర్గల్‌కు రావాలంటే ఈ తొవ్వగ ండానే రావాలి. ఇక్కడ మూలమలుపు కూడా కానరాకుండా ఉంది. డాంబర్‌రోడ్డు మీదిభాగం మంచిగనే కన్పిస్తుంది, కింద పెద్ద సొరంగం పడింది. పెద్ద లారో, టిప్పరో లోడుతో పోయిం దంటే రోడ్డుమొత్తం కూలిపోతది. ప్రమాదం జరుగకముందే సర్కారోళ్లు పట్టించుకొనిచేయాలి.

# ఎక్కడ చూసినా వ్యర్థాలే

## వ్యవసాయ మార్కెట్ యార్డు కంపుమయం



**సదాశివపేట, జూలై 8 :** సదాశివపేట వ్యవసాయ మార్కెట్ యార్డు ప్రాంగణం దుర్వాసనతో కంపుకొడుతున్నది. ఎక్కడపడితే అక్కడ కుళ్లిన వ్యర్థాలు పారబోయడంతో దుర్వాసన వెదజల్లు తుంది. చెత్తా చెదారం, ప్లాస్టిక్ పారవేయడంతో చెత్త పేరుకుపోతున్నది. మార్కెట్ యార్డు ప్రహరీ గోడ లోపల గేదెల పేడ, ఆవుల పేడ వేయడ ంతో మార్కెట్‌కు వచ్చే రైతులు, పాదాచారులు ముక్కున వేలేసుకునే పరిస్థితి నెలకొన్నది. వ్యర్థాలను పారవేయడంతో పందులు, కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. అలాగే మార్కెట్ యార్డు ప్రాంగణంలో చెట్లు ఏపుగా పెరగడం, పిచ్చిమొక్కలు ఎక్కువగా ఉండడంతో కొంత మంది ఇక్కడే కాలకృత్యాలు ముగిస్తున్నారు. మార్కెట్‌కు ప్రతీ రోజు వందల సంఖ్యలో రైతులు రాకపోకలు సాగిస్తుంటారు. సివిల్ సప్లై బియ్యం గోదాం ఉండడంతో హమాలీ కార్మికులు వస్తూపోతుంటారు. అలాగే వెజ్ నాన్ వెజ్ ఇంటిగ్రేటెడ్ మార్కెట్ కూడా అసంపూర్తిగా ఉండట ంతో అసాంఘీక కార్యక్రమాలకు అడ్డాగా మారుతుందని పలువురు ఆరోపిస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ కరువవడంతోనే మార్కెట్‌యార్డు కంపుకంపుగా మారుతుందని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మొక్కలు,, కోరుతున్నారు.

# ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకోరా

**మేడ్చల్ కలెక్టరేట్, జూలై 8 :** రోడ్డు విస్తరణ పనులను వెంటనే పూర్తి చేసి ప్రజల ప్రాణాలను కాపాడాలని నాగారం మున్సిపాలిటీ రాంపల్లిలో యువజన సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా నిర్వహించారు. నాగారం నుండి యంనంపేట్ వరకు, చర్లపల్లి నుండి కరీంగూడం వరకు చేపట్టిన రోడ్డు విస్తరణ పనులు నత్తనడకన, ప్రమాదకరంగా నడుస్తున్నాయని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు పనులు మొదలైన నాటి నుండి 8 మంది ప్రాణాలు పోయాయని, అనేక మందికి ప్రమాదాలు జరిగాయని, ప్రమాదాలు జరుగుతున్నా ప్రభుత్వం, అధికారులు పట్టించుకోవడం లేదని విచారం వ్యక్తం చేశారు. ప్రమాదాలు జరుగకుండా, త్వరగా రోడ్డు విస్తరణ పనులను పూర్తి చేయాలని పలువురు డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో అన్ని రాజకీయ పార్టీల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువజన సంఘాల నాయకులు, ఇస్మాయిల్ ఖాన్ గూడ, కరీం గూడ నాయకులు, వాహనదారులు, ప్రయాణికులు, వివిధ కాలనీ వాసులు పాల్గొన్నారు.

# అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై ప్రాథమిక నివేదిక



**అహ్మదాబాద్** లో జూన్ 12న జరిగిన ఎయిరిండియా విమాన ప్రమాదంపై 'ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో కు, సంబంధిత ఇతర అథారిటీలకు తన ప్రాథమిక నివేదిక ను అందజేసింది. ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వంలోని ఉన్నత వర్గాలు వెల్లడించాయి.తాము ఇప్పటివరకు జరిపిన విచారణ వివరాలను, కనిపెట్టిన అంశాలను ఏఏఐబీ తన ప్రాథమిక నివేదికలో పొందుపర్చినట్లు తెలిసింది. అయితే ఈ నివేదికలో ఏముందనే విషయం ఇంతవరకు బహిర్గతం కాలేదు. ప్రభుత్వంలోని విశ్వసనీయ వర్గాలు వెల్లడించిన ప్రకారం.. ఫ్లైట్ డాటా, సిబ్బంది చర్యలు, వాతావరణ పరిస్థితులు, మెకానికల్ పర్ఫార్మెన్స్ తదితర అంశాలకు సంబంధించిన కీలక పరిశీలనలను నివేదికలో పొందుపర్చినట్లు తెలుస్తోంది.అయితే ప్రమాదంపై ఏఏఐబీ ఇంకా లోతుగా దర్యాప్తు చేయనుంది. ప్రమాదానికి గల కచ్చితమైన కారణం ఏమిటో గుర్తించి, ఇకపై అలాంటి ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన చర్యలను సూచించేందుకు కృషి చేయనుంది. కాగా గత నెల 12న అహ్మదాబాద్ నుంచి లండన్‌కు బయలుదేరిన విమానం టేకాఫ్ అయిన తర్వాత సెకన్లలోనే బీజే మెడికల్ కాలేజీ హాస్టల్‌పై కుప్పకూలింది. ఈ ప్రమాదంలో విమానంలో ఉన్న 241 మంది ప్రయాణికులతోపాటు హాస్టల్‌లో ఉన్న 38 మంది కూడా ప్రాణాలు కోల్పోయారు. కేవలం ఒక్క వ్యక్తి మాత్రమే స్వల్ప గాయాలతో ప్రమాదం నుంచి బయటపడ్డాడు.

# భారత్ బంద్.. ఎప్పుడంటే.




**న్యూఢిల్లీ, జులై 08:** కార్మికులు, రైతులకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరికి నిరసనగా బుధవారం అంటే.. జులై 9వ తేదీన దేశవ్యాప్తంగా బంద్‌కు ట్రేడ్ యూనియన్ సంస్థలు పిలుపు నిచ్చాయి. దీంతో బుధవారం భారత్ బంద్ నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా పలు ప్రభుత్వ రంగ సంస్థలు మూత బడనున్నాయి. బ్యాంకింగ్, పోస్టల్, మైనింగ్, నిర్మాణం రంగంతోపాటు రవాణా సంస్థల సేవలు నిలిచిపోనున్నాయి. ఈ బంద్ కారణంగా.. ప్రభుత్వ రంగంలో పని చేస్తున్న దాదాపు 25 కోట్ల మంది ఉద్యోగులు.. తమ విధులకు దూరం కానున్నారు. ఇక పలు ప్రభుత్వ సేవలు, పాఠశాలలతో పాటు ప్రైవేట్ రంగ సంస్థలు తెరిచి ఉండనున్నాయి. కార్మికులు, రైతులకు అనుబంధంగా పని చేస్తున్న వివిధ కేంద్ర ట్రేడ్ యూనియన్ సంస్థలు ఈ భారత్ బంద్‌కు పిలుపు నిచ్చాయి.దేశవ్యాప్తంగా జరగనున్న ఈ ఆందోళనలో రైతులతోపాటు గ్రామీణ కార్మికులు పాల్గొనున్నారని ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ నేత అరమ్‌జిత్ కౌర్ వెల్లడించారు. కార్మికులకు వ్యతిరేకంగా తీసుకు వచ్చిన విధానాల నేపథ్యంలో వారు ఈ ఆందోళనలో పాల్గొనున్నారని వివరించారు.

# భర్తను గొడ్డలితో నరికి చంపిన ఇద్దరు భార్యలు




**జనగామ** తెలంగాణలోని జనగామ జిల్లాలో దారుణం జరిగింది. ఇద్దరు అక్కా చెల్లెళ్లను పెళ్లి చేసుకున్న ఓ వ్యక్తి.. ఆ ఇద్దరు అక్కా చెల్లెళ్ల చేతిలోనే హతమయ్యాడు.. అక్కాచెల్లెళ్లు ఇద్దరూ భర్తను అతి దారుణంగా గొడ్డలితో నరికి చంపారు.. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ జరుపుతున్నారు. ఈ షాకింగ్ ఘటన జనగామ జిల్లా లింగాలఘనపూర్ మండలంలోని పిట్టలోనిగూడెంలో జరిగింది.. కనకయ్య అనే వ్యక్తి ఇద్దరు భార్యల చేతిలో దారుణ హత్యకు గురయ్యాడు.. కట్టుకున్న ఇద్దరు భార్యలు శిరీష, గౌరమ్మ.. కనకయ్యను గొడ్డలితో నరికి చంపడం కలకలం రేపింది. ఈ హత్యకు పాత కక్షలే కారణమని స్థానికులు చెబుతున్నారు..సోమవారం అర్ధరాత్రి ఇద్దరు భార్యలు శిరీష, గౌరమ్మ.. కనకయ్యకు తీవ్ర వాగ్వివాదం జరిగింది. గొడవ కాస్తా తీవ్ర స్థాయికి చేరుకుని.. ఘర్షణకు దారితీసింది. ఈ క్రమంలో కోపంతో రగిలిపోయిన ఇద్దరు భార్యలు.. కనకయ్య పట్టుకుని.. ఒకరు రాయితో బలంగా మోదగా, మరొకరు గొడ్డలితో దాడి చేశారు. ఈ దాడిలో కనకయ్య అక్కడికక్కడే మృతి చెందాడు.అయితే.. ప్రాథమిక సమాచారం ప్రకారం కనకయ్యకు ఇదే గ్రామానికి చెందిన శిరీష, గౌరమ్మ అనే అక్కా చెల్లెళ్లతో వివాహం జరిగింది.. కొద్దిరోజుల క్రితం వీరి తల్లి హత్యకు గురయ్యింది.. ఈ నేరంతో కొన్నిరోజుల పాటు కనకయ్య జైలు పాలయ్యాడు.. అనంతరం అక్కా చెల్లెళ్లు తన తల్లి గారింటికి వెళ్ళి పోయారు..జైలు నుండి బయటకు వచ్చిన కనకయ్య తన భార్యల వద్దకు వెళ్ళాడు.. ఈ క్రమంలో తన ఇద్దరు భార్యలతో ఘర్షణ చెలరేగింది. సహనం కోల్పోయిన ఇద్దరు భార్యలు అతనిపై దాడికి పాల్పడ్డారు.. గొడ్డలితో నరికి చంపారు.సంఘటనా స్థలానికి చేరుకున్న లింగాల ఘనపూర్ పోలీసులు వివరాలు సేకరించి విచారణ చేపట్టారు. మృతదేహాన్ని జనగామ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. అయితే కనకయ్య గతంలోనే పలు వివాదాల్లో కేసుల పాలైనట్లు పోలీసులుచెబుతున్నారు. ఈ ఘటన సంచలనంగా మారింది.

## పది నిమిషాలు దాటితే కుటుంబమంతా బతికేవారేమో



**కుత్బుల్లాపూర్, జూలై 8 :** పది నిమిషాలు దాటితే వాళ్లు బుక్ చేసుకున్న హొటల్ చేరుకొని ప్రాణాలు కాపాడుకునే వాళ్లేమో.. అంతలోనే ఆ కుటుంబం రోడ్డు ప్రమాదంతో అగ్నికి ఆహుతులయ్యారు. ఇద్దరు సాఫ్ట్‌వేర్ దంపతులతోపాటు తమ పిల్లలు పూర్తిగా బూడిదయ్యారు. ఈ ఘోర ప్రమాదం బాధిత కుటుంబానికి కేవలం వారి దంతాలు, ఎముకలు మాత్రమే మిగిల్చి ఆ కుటుంబాల్లో తీవ్ర విషాదాన్ని నింపింది.ఈ నెల 6న రాత్రి అమెరికాలో జరిగిన రోడ్డు ప్రమాదంతో నగరంలోని కొంపల్లి, అల్వాల్ ప్రాంతాల్లో ఉన్న బాధిత కుటుంబాలు కన్నీరు మున్నీరవుతున్నారు. కొంపల్లిలోని ఎన్సీఎల్ నార్త్ కాలనీకి చెందిన రవి- అనిత దంపతులకు కుమార్తె తేజస్విని, కుమారుడు ఆకాష్ ఉన్నాడు. ఆకాష్ కూడా అమెరికాలోనే ఉంటాడు. అల్వాల్‌లో జూపిటర్ కాలనీకి చెందిన పశుపతినాథ్ గిరిజ దంపతులకు కుమారుడు శ్రీ వెంకట్ , కుమార్తె దీపిక ఉన్నారు. శ్రీ వెంకట్‌కు కొంపెల్లిలోని నార్త్ ఎన్సీఎల్ రవి-అనిత దంపతుల కుమార్తె తేజస్వినితో 2012లో పెళ్లయింది. వీరి కొడుకు సిద్ధార్థ (9) నాలుగో క్లాస్ చదువుతుండగా.. కూతురు మృద (7) రెండో క్లాస్ చదువుతుంది.శ్రీ వెంకట్- తేజస్విని అమెరికా డల్లాస్‌లో ఏడాది క్రితం ఇల్లు కొనుక్కొని అక్కడనివాసం ఉంటున్నారు. వెంకట్ అక్క దీపిక అట్లాంటాలో ఉంటుంది. తేజస్విని చిన్నాన్న నాగరాజు కూడా అట్లాంటలోనే ఉంటాడు. ఇరువురికి కుటుంబాల ఇల్లు పక్కపక్కనే ఉంటాయి. వారం రోజులపాటు సెలవులను ఆనందంగా గడపటం కోసం వెళ్లారు. గతంలో రెండు మూడుసార్లు కారులోనే వచ్చిపోయారు. ఇదే క్రమంలో తిరుగు ప్రయాణంలో ఈ నెల 6న రాత్రి శ్రీ వెంకట్ తన భార్య ఇద్దరు పిల్లలతో కలిసి కారులో తాము ఉండే డల్లాస్‌కు బయలుదేరారు.మార్గమధ్యలోని గ్రీన్ కౌంటీ వద్ద శనివారం అర్ధరాత్రి ఓ మినీ ట్రక్కు ఢీకొట్టింది. వెంటనే మంటలు చెలరేగడంతో వీరంతా కారులో సజీవ దహనమయ్యారు. కాగా కారును ఢీ కొట్టిన ట్రక్కు రాంగ్ రూటులో రావడంతోపాటు అప్పటికే రాంగ్ రూట్‌లో వస్తున్న ట్రక్కుపై అక్కడి పోలీసులకు స్థానికులను 10 ఫిర్యాదులు వెళ్లినట్లు సమాచారం. కారు పూర్తిగా కాలిపోవడంతో మృతుల ఎముకలను, దంతాలను ఫోరెన్సిక్ పరీక్షకు పంపించి, డీఎన్ఏ శాంపిల్స్ సేకరించారు.

# ప్రైవేట్ వీడియోతో బ్లాక్‌మెయిల్ 3 కోట్లు కోల్పోయిన సీఏ



**ముంబై:** ముంబైలోని సొంటాక్రజ్‌లో ఉన్న 32 ఏళ్ల వ్యక్తిని అతని స్నేహితులు బ్లాక్ మెయిల్ చేశారు. ఓ ప్రైవేటు వీడియోతో అతన్ని బెదిరించి .. అతని ఖాతాలో ఉన్న సొమ్మును డ్రా చేసుకున్నారు. ఈ ఘటనతో మానసిక ఆందోళనకు లోనైన రాజ్ లీలా మోరే ఆత్మహత్య చేసుకున్నాడు. అతను చార్టెడ్ అకౌంటెంట్ ఉద్యోగం చేస్తున్నాడు. సీఏ రాజ్ లీలా మృతి పట్ల వకోలా పోలీసు స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. రాజ్ వద్ద నుంచి మూడు పేజీల సూసైడ్ నోట్ రికవరీ చేశారు.తన ఆత్మహత్యకు రాహుల్ పర్వాని, సాబా ఖురేషి కారణమని రాజ్ నోట్‌లో పేర్కొన్నాడు. కంపెనీ అకౌంట్ నుంచి డబ్బులు చోరీ చేసేలా వత్తిడి చేసినట్లు చెప్పాడు. తన స్వంత సేవింగ్స్‌ను కూడా బ్రేక్ చేసేలా ఆ ఇద్దరూ ప్రవర్తించారని సూసైడ్ నోట్‌లో పేర్కొన్నాడు. బెదిరింపులు, ఆత్మహత్యకు ప్రేరేపణ వంటి అభియోగాలు ఆ ఇద్దరిపై బుక్ చేసినట్లు పోలీసులు వెల్లడించారు. స్టాక్ మార్కెట్‌లో రాజ్ భారీగా ఇన్వెస్ట్ చేసిన విషయాన్ని ఆ ఇద్దరికీ తెలుసు. అతనికి మంచి ఉద్యోగం ఉంది. భారీగా జీతం కూడా వస్తోంది. ప్రైవేటు వీడియోను సర్క్యులేట్ చేస్తానని బెదిరిస్తూ ఆ ఇద్దరూ రాజ్ మోరేను బ్లాక్‌మెయిల్ చేశారు. కంపెనీకి చెందిన అకౌంట్లలో ఉన్న డబ్బును.. తమ పర్సనల్ అకౌంట్లకు ట్రాన్స్‌ఫర్ చేయించారు. రాజ్ వద్ద నుంచి అతని లగ్జరీ కారును కూడా బలవంతంగా తీసుకెళ్లారు.సూసైడ్ నోట్‌లో తన తల్లికి సారీ చెప్పాడతను. మంచి కొడుకగా ఉండలేకపోయినట్లు తెలిపాడు. వచ్చే జన్మలో నా లాంటి కొడుకును నీకు ఇవ్వొద్దు అని ఆ దేవుడిని ప్రార్థిస్తున్నట్లు చెప్పాడు. పూనం ఆంటీ మా అమ్మను మంచి చూసుకో, వేర్వేరు అకౌంట్లలో పాలసీలు ఉన్నాయని, ఆ డబ్బును అమ్మకు ఇవ్వమని తన నోట్‌లో అతను పేర్కొన్నాడు. తన ఆత్మహత్యకు రాహుల్ పర్వాని, సాబా ఖురేషి కారణమన్నాడు. నిందితులు ఇద్దరు సుమారు మూడు కోట్ల వరకు బాధితుడి నుంచి అక్రమ రీతిలో కాజేసినట్లు పోలీసులు తెలిపారు.

# ఎన్నికలు సమీపిస్తున్న వేళ బీహార్ సీఎం కీలక ప్రకటన




**బీహార్** లో ఎన్నికల వేడి మొదలైంది. ఈ ఏడాది చివరికల్లా రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించనున్నారు. దీంతో అన్ని ప్రధాన పార్టీలు ఎన్నికలకు సన్నద్ధమవుతున్నాయి. ఇక ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలో నితీశ్ కుమార్ వచ్చే ఎన్నికల్లో మరోసారి అధికారం నిలుపుకోవాలని చూస్తున్నారు. ఇందులో భాగంగా ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు కొత్త వ్యూహాలకు పదును పెడుతున్నారు. ఈ క్రమంలో తాజాగా కీలక ప్రకటన చేశారు.అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ కీలక ప్రకటన చేశారు. రాష్ట్రంలోని మహిళలకు ప్రభుత్వ ఉద్యోగాల్లో 35 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని ప్రకటించారు. ఈ మేరకు మంగళవారం ఉదయం కీలక ప్రకటన చేశారు. రాష్ట్రంలోని అన్ని రకాల ప్రభుత్వ ఉద్యోగాల్లో స్థానిక మహిళలకు 35 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ప్రకటించారు.ఇక ఇప్పటికే రాష్ట్రంలోని మహిళలకు సామాజిక పెన్షన్‌ను నితీశ్ ప్రభుత్వం పెంచిన విషయం తెలిసిందే. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆ రాష్ట్రంలోని ఎన్డీఏ కూటమి సర్కారు పెన్షన్ల పెంపు నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం రూ.400గా ఉన్న పెన్షన్‌ను ఇప్పుడు రూ.1100 లకు పెంచారు. పెరిగిన పెన్షన్ జూలై నెల నుంచే అమలులోకి వచ్చింది. అర్హులందరి బ్యాంకు ఖాతాల్లో జూలై 10న పెన్షన్ డబ్బులు పడుతాయని తాను హామీ ఇస్తున్నానని గత నెల సీఎం ప్రకటించిన విషయం తెలిసిందే. రాష్ట్రంలో మహిళలకు పెద్ద పీటవేస్తూ..ఇప్పుడుప్రభుత్వఉద్యోగాల్లో రిజర్వేషన్లు ప్రకటించారు.

# మహారాష్ట్రలో భాషా వివాదం



**ముంబై:** మహారాష్ట్రలో మళ్లీ భాషా వివాదం రాజుకున్నది. థానేలో జరిగిన ఘటనకు నిరసనగా ఇవాళ రాజ్‌థాక్రేకు చెందిన ఎంఎన్ఎస్‌పార్టీ ఆందోళన నిర్వహించింది. షాపు ఓనర్లు ఇచ్చిన నిరసన పిలుపుకు వ్యతిరేకంగా ఎంఎన్ఎస్ నేతలు ర్యాలీ నిర్వహించారు. ఆ ర్యాలీకి పర్మిషన్ లేకపోవడంతో.. స్థానిక నేత అవినాశ్ జాదవ్‌ను అరెస్టు చేశారు. మహారాష్ట్ర ఏకీకరణ సమితి ఇచ్చిన ర్యాలీ పిలుపును పోలీసులు అడ్డుకున్నారు. మీరా బయాందేర్ ఏరియాలో జరగనున్న ర్యాలీ నేపథ్యంలో నేతల్ని అరెస్టు చేశారు. థానేతో పాటు పాల్ఘర్ ప్రాంతాల్లో ఎంఎన్ఎస్ నేతలను అదుపులోకి తీసుకుంటున్నారు. ఇవాళ తెల్లవారుజామున 3.30 నిమిషాలకు అవినాశ్ జాదవ్‌ను అరెస్టు చేశారు. అతని అరెస్టుకు చెందిన వీడియోను ఎంఎన్ఎస్ తన సోషల్ మీడియాలో పోస్టు చేసింది.మీరా భయాందర్‌లో ర్యాలీ నిర్వహించేందుకు ఎంఎన్ఎస్ మోర్చాకు అనుమతి ఇచ్చినట్లు మహారాష్ట్ర సీఎం ఫడ్నవీస్ తెలిపారు. కానీ ర్యాలీ రూటును మార్చాలని ఆ పార్టీ పట్టుపట్టిందని ఆరోపించారు. బీజేపీ ఎంపీ నిశికాంత్ దూబే వ్యాఖ్యల వల్ల కూడా మహారాష్ట్ర భాషా వివాదం మరింత ఆందోళనకరంగా మారిందన్నారు.జూలై ఒకటో తేదీన భయాందర్ ఏరియాలో ఓ ఫుడ్‌స్టార్ ఓనర్‌పై ఎంఎన్ఎస్ కార్యకర్తలు చేయి చేసుకున్నారు. మరాఠీ మాట్లానందుకు అతన్ని కొట్టారు. ఆ దాడికి చెందిన వీడియో వైరల్ అయ్యింది. దాడి చేసిన వారిలో ఎంఎన్ఎస్ కార్యకర్తలు ఉన్నట్లు గుర్తించారు. మీరా రోడ్డులో ఉన్న జోధ్‌పూర్ స్వీట్ షాపులో ఓ ఉద్యోగి హిందీ మాట్లాడడంతో వివాదం చెలరేగింది.

# ప్రమాదంలో శ్రీశైలం జలాశయం



**శ్రీశైలం** కృష్ణానదిపై కీలక ప్రాజెక్టు శ్రీశైలం ప్రమాదకర పరిస్థితిలో ఉందని, కేంద్రం తక్షణమే స్పందించి డ్యాం దిగువన ఏర్పడిన ప్లంజ్‌పూల్ మరమ్మతులపై చర్యలు తీసుకోవాలని కేంద్ర జలశక్తి శాఖను తెలంగాణ ప్రభుత్వం లేఖ రాసింది. నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి సోమవారం రాత్రి శాఖ ముఖ్యకార్యదర్శి రాహుల్ బొజ్జా, ఇతర అధికారులతో శ్రీశైలం ప్రాజెక్టుపై సమావేశం నిర్వహించారు. మంత్రి సూచన మేరకు డ్యాం నిర్వహణ పరిస్థితులపై రాహుల్ బొజ్జా కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శికి లేఖ రాశారు.ఏటా కృష్ణా నదికి వస్తున్న భారీ వరదల కారణంగా శ్రీశైలం డ్యాం దిగువన లోతైన గుంత ఏర్పడిందని, ఎన్డీఎస్ఏతో పాటు పలు కమిటీలు దీనిపై అధ్యయనం చేసి డ్యాంకు ముప్పు పొంచి ఉందని ఆయా కమిటీ సభ్యులు హెచ్చరించారని లేఖలో తెలిపారు. మరమ్మతులకు సంబంధించి పలు సిఫార్సులు కూడా చేశాయని, తెలంగాణ ప్రభుత్వం కూడా కృష్ణా బోర్డుకు, ఎన్డీఎస్ఏ(నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ)కు పలుమార్లు లేఖలు రాసిందని వివరించారు.ఏపీ ప్రభుత్వం పూనుకునేలా చర్యలు చేపట్టండి : ఆనకట్ట గ్యాలరీ, స్లూయిస్‌లు కూడా సరిగా లేవు. రాష్ట్ర డ్యాం సేఫ్టీ ఆర్గనైజేషన్ కూడా ఎన్డీఎస్ఏకు లేఖ రాసిందని, ప్రాజెక్టుల గేట్ల నిపుణుడు కన్నయ్య నాయుడు శ్రీశైలం గేట్ల నిర్వహణపై తాజాగా ఆందోళన వ్యక్తం చేశారని పేర్కొన్నారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్వహణను తెలంగాణ చేపడుతుండగా ఇటీవలే నిర్వహణ పనులను పూర్తి చేశామని తెలిపారు. శ్రీశైలం ప్రాజెక్టు నిర్వహణ ఏపీ పరిధిలో ఉందని డ్యాంను ఆ రాష్ట్రం విస్మరిస్తోందని, కేంద్రం వెంటనే స్పందించి ప్రాజెక్టు నిర్వహణ, మరమ్మతులకు ఆంధ్రప్రదేశ్ పూనుకునేలా చొరవ చూపాలని లేఖలో కోరారు.అప్పటికప్పుడు ఖరారైన పర్యటన : ఎగువ రాష్ట్రాల్లో కురుస్తున్న వానల వల్ల కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతోంది. ఫలితంగా శ్రీశైలం జలాశయానికి వరద పోటెత్తుతోంది. ప్రస్తుతం డ్యాంకు 1,71,550 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. జలాశయం గరిష్ఠ నీటిమట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం 880.80 అడుగుల వరకు చేరింది. నీటి సామర్థ్యం 215 టీఎంసీలు కాగా ఇప్పటికే 192 టీఎంసీల నీటితో కళకళలాడుతోంది. మరి కొన్ని గంటల్లో పూర్తిస్థాయి నీటిమట్టానికి చేరుకుంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు.ఈ నేపథ్యంలో మంగళవారం నీటిని దిగువకు విడుదల చేయాలని అధికారులు నిర్ణయించారు. ఆ విషయాన్ని జలవనరులశాఖ ఉన్నతాధికారులు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు నివేదించారు. అందుకు తానే స్వయంగా వచ్చి నీటిని విడుదల చేస్తానని చెప్పడంతో సోమవారం అప్పటికప్పుడు సీఎం శ్రీశైలం పర్యటన ఖరారైంది. మంగళవారం ఉదయం 11.50 గంటలకు కృష్ణమ్మకు ఏపీ సీఎం జలహారతి ఇచ్చి, గేట్లు ఎత్తనున్నారు.సాధారణంగా ఆగస్టు చివరి నాటికి లేదంటే సెప్టెంబరులో గానీ శ్రీశైలం జలాశయం గేట్లు ఎత్తుతారు. ఈ ఏడాది ఎగువన జూన్ నుంచి వర్షాలు సమృద్ధిగా కురవడంతో వరద ప్రవాహం భారీగా ఉంటోంది. జూన్ 1 నుంచి ప్రారంభమైన నీరు, జులై 5 వరకు శ్రీశైలం జలాశయంలోకి 125 టీఎంసీల ప్రవాహం వచ్చింది. గత 15 ఏళ్ల సగటు, ఈ కాలవ్యవధికి 12.26 టీఎంసీలే ఉంది. దాంతో ఎప్పుడూ లేనట్లు జులై తొలి వారంలోనే శ్రీశైలం నీటిని విడుదల చేయనున్నారు. గతేడాది జులై 30న గేట్లు ఎత్తగా, ప్రస్తుతం దానికి మూడు వారాల ముందే గేట్లు ఎత్తుతుండటం విశేషం. మరోపక్క పోతిరెడ్డిపాడు నుంచి 15 వేల క్యూసెక్కులను వెలుగోడు జలాశయానికి వదులుతున్నారు.పెరుగుతున్న నీటిమట్టం : శ్రీశైలం జలాశయానికి వరదు కొనసాగుతోంది. ప్రస్తుతం జూరాల, సుంకేశుల జలశయాల నుంచి శ్రీశైలానికి 1,72,795 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుంది. కాగా ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం 881.6కు చేరింది. నీటిసామర్థ్యం 218.8 టీఎంసీలు కాగా 196.5గా ఉంది

# 67 మంది ప్రాణాలు కాపాడిన కుక్క



**హిమాచల్ ప్రదేశ్** ను భారీ వరదలు ముంచెత్తుతున్నాయి. ఇప్పటికే ఎంతో మంది ప్రాణాలు కోల్పోగా.. పలువురు గల్లంతయ్యారు. భారీగా ఆస్తి నష్టం సంభవించగా.. వేలాది మంది నిరాశ్రయులు అయ్యారు. మరోవైపు కొండచరియలు విరిగిపడుతుండడంతో ప్రజలు బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. ఇప్పటివరకు 16 ప్రాంతాల్లో కొండచరియలు విరగిపడ్డాయి. ఈ ప్రమాదాల్లో 50మంది మరణించారు. ప్రభుత్వ సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో ఓ కుక్క 67 మంది ప్రాణాలు కాపాడింది. కుక్క విశ్వాసానికి మారుపేరు అంటారు. తన ప్రాణాలను లెక్క చేయకుండా తమ యజమానులను కంటికి రేప్పలా కాపాడుతాయి. ఇప్పటికే ఎన్నో సంఘటనలు దీనికి నిదర్శనంగా నిలిచాయి. మండి జిల్లాలోని సియాతి గ్రామంలో అర్ధరాత్రి ఒంటిగంటకు భారీ కొండచరియ విరిగిపడింది. ఈ అపాయం నుంచి కుక్క 67మందిని కాపాడింది.జూన్ 30న అర్ధరాత్రి సియాతి గ్రామంపై కొండచరియ విరిగిపడింది. ఇది జరిగే కొద్ది నిమిషాల ముందు.. గ్రామంలోని నరేంద్ర అనే వ్యక్తి పెంచుకుంటున్న కుక్క అరవడం మొదలుపెట్టింది. ఏం జరిగిందా..? అని నరేంద్ర కుక్క దగ్గరికి వెళ్లాడు. బయట జోరుగా వర్షం కురుస్తుండగా.. తన ఇంటి గోడలకు పగుళ్లు ఏర్పడి వర్షం నీరు లీక్ అవుతున్నట్లు గుర్తించాడు. వెంటనే తన ఇంట్లోని వారందరినీ తీసుకుని బయటకు వెళ్లాడు. చుట్టపక్కల వారిని సైతం అలర్ట్ చేసి ఇళ్లకు దూరంగా తీసుకుని వెళ్లాడు. అలా వారు వెళ్లిన కాసేపటికే గ్రామంపై కొండచరియ విరిగిపడింది. దీంతో కుక్కే తమ ప్రాణాలను కాపాడిందని గ్రామస్థులు చెబుతున్నారు.కుక్క అరుపులతో ప్రాణాలతో బయటపడిన వారు..మా ఇంటి రెండో అంతస్తులో నిద్రపోతున్న ఓ కుక్క ఉన్నట్టుండి గట్టిగట్టిగా అరవడం మొదలుపెట్టింది. ఆ అరుపులకు నాకు మెలుకువ వచ్చి బయటకు వచ్చా. అక్కడ గోడకు పగుళ్లు వచ్చి నీరంతా లోపలికి ప్రవేశిస్తోంది. నేను వెంటనే కుక్కను తీసుకుని కిందికు వెళ్లా. ఇంట్లో వాళ్లని, గ్రామస్థులను నిద్రలేపి సురక్షిత ప్రాంతాలకు వెళ్లిపోమని చెప్పా. ఇంతలో గ్రామంపైకి కొండచరిలు విరిగిపడ్డాయి. ఇళ్లన్నీ వాటి కింద శిథిలమయ్యాయి' అని నరేంద్ర తమకు ఎదురైన భయానక అనుభవాన్ని మీడియాకు తెలిపారు ప్రస్తుతం త్రియంబల గ్రామంలో నిర్మించిన నైనా దేవి ఆలయంలో ఆశ్రయం పొందుతున్నారు. ప్రభుత్వం వారికి రూ.10 వేల ఆర్థిక సాయం అందించగా.. ఇతర గ్రామాల ప్రజలు సైతం ముందుకొచ్చి వారికి అండగా నిలిచారు. అయితే చాలా మంది గ్రామస్థులు రక్తపోటుతో బాధపడుతున్నారు. కాగా భారీ వర్షాలతో హిమాచల్ భారీగా నష్టపోయింది. కేంద్రం ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి చేస్తోంది. రాష్ట్రానికి ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలంటూ బీజేపీ ఎంపీ కంగనా రనౌత్ మోడీకి లేఖ రాస్తున్నట్లు తెలిపారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily


# ఎన్‌డిఎ పక్షాల డమ్మీ పాత్ర!



పేరుకే ఎన్‌డిఎ పాలన అయినా..కేవలం మోడీ పాలనే సాగుతోంది. వరుసగా మూడో దఫా మోడీ ప్రధాని కావడానికి ఎన్‌డిఎ పక్షాల మద్దతు అవసరం అయినా...పాలనా పగ్గాలు మోడీ చేతుల్లోనే ఉన్నాయి. మోడీ కనుసన్నల్లోనే పాలన సాగుతోంది. ఎన్‌డిఎ భాగస్వామ్య పక్షాలతో ఏ విసయంలోనూ చర్చలు సాగడం లేదు. గతంలో వాజ్‌పేయ్ హయాంలో తరచూ ప్రధాన అంశాలపై చర్చించేవారు. కానీ ఇప్పుడు పదేళ్లలో ఎలా ఉండే ఇప్పుడూ అలానే ఉంది. ఎన్‌డిఎ పక్షాలు కూడా ఇదేమిటని అడిగే ధైర్యం చేయడం లేదు. ప్రధాన సమస్యలపైన చర్చకు పట్టపబట్టడం లేదు. చంద్రబాబు లౌక్యంగా ఎపి వరకే పరిమితం అయ్యారు. నితీశ్ కుమార్ బీహార్‌కు పరిమితం అయ్యారు. ఎపిలో మిర్చి, మామిడి, ధాన్యం ధరల సమస్యలు వస్తున్నా జాతీయ విధానం గురించి చర్చించే ఆలోచన చేయడం లేదు. కొత్తగా ఏర్పడ్డ ఎన్‌డి కూటమినేతలు ఈ విషయంలో ఆలోచన చేయాలి. మోడీ నిర్ణయాలకు తలూపకుండా క్షేత్రస్థాయిలో సమస్యలు తెలుసుకుని, అందుకు పరిష్కార మార్గాలను కనుగొనాలి. ఇలా విద్య,వైద్యం, మౌళిక వసతులు, రోడ్లు తదితర అంశాల పై జాతీయస్థాయిలో చర్చించి ప్రజలకు అనువైన నిర్ణయాలు తీసుకోవాలి. కానీ ఎన్‌డిఎ భాగస్వామ్య పక్షాలు కేవలం డమ్మీ పాత్ర పోషిస్తున్నాయి. విద్యారంగంలో మార్పులు రావాల్సి ఉంది. ఇప్పుడున్న విద్యావిధానం ఉద్యోగాలను, ఉపాధిని చూపడం లేదు. విదేశాలకు వెళ్లి చదువుకుందామనుకుంటే ఖరీదైనదిగా ఆమరింది. దేశంలో విద్య ఖరీదైనదిగా మారింది. విదేశీ విద్య కూడా ఖరీదీయినదిగా మారింది. ఈ క్రమంలో విద్యారంగ సంస్కరణలు రావాలి. విదేశాలకు వెళ్లి చదువుకునే వారికి ఇతోధికంగా రుణాలు ఇవ్వాలి. పెరిగిన డాలర్ విలువ, రూపాయి పతనంతో వదేశీ మారకం కోసం విద్యార్థులు, టూరిస్టులు అధికంగా రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తోంది. బేటీపడావో బేటీ బచావో అంటున్న ప్రధాని మోడీ కనీసం ఆడపిల్లల చదువుల ఖర్చుల గురించి ఆలోచించడం లేదు. ఆడపిల్లలను చదివించడం కూడా భారంగా మారుతోంది. దేశీయంగా కూడా చదువులు భారంగా మారాయి. విదేశాలకు వెళుతున్న ఆడపిల్లలకు కనీసం వడ్డీ మాఫీ పథకం వర్తింప చేయాలన్న డిమాండ్ పట్టించుకోవడం లేదు. ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల్లో వడ్డీలేని రుణాలను లేదా నామమాత్రం వడ్డీతో దేశీయంగా, విదేశాల్లో ..ఉన్నత చదువులకు ఆర్థిక సాయం అందించే లా పథకాలు రూపొందాల్సి ఉంది. కార్పోరేట్ కంపెనీలకు వేలకోట్లు పందేరం చేస్తున్న ప్రభుత్వం విద్యారంగంలో మాత్రం వెసలుబాటు చూపడం లేదు. ఇక్కడ ఉన్నత చదువులకు, విదేశాల్లో ఉన్నత చదువులకు ఖర్చు తడిసి మోపెడు అవుతోంది. దీనిపై కేంద్రం ఎక్కడా చర్చించడం లేదు. బ్యాంకులు ఉదారంగా, తక్కువ వడ్డీ రుణాలు అందించడం లేదు. విదేశీ విద్యకోసం రుణాలకు వెళ్లే వారికి నేరుగా రుణాలు లభ్యం కావడం లేదు. సవాలక్ష కొర్రీలు పెట్టి బ్యాంకులు తిరస్కరిస్తున్నాయి. మరోవైపు భారత ఆర్థికవ్యవస్థ కుదేలు కావడంతో పాటు,ద్రవ్యోల్బణం పెరగడంతో నిత్యావసర వస్తువుల ధరలు అమాంతంగా పెరుగుతు న్నాయి. బంగారం ధరలు అందకుండా పోగుతున్నాయి. బంగారం అడ్డూఅదుపు లేకుండా పెరిగి పోతున్నా కారణాలు పట్టించుకుని చర్చించడం లేదు. వైద్య సేవల ధరలు భరించలేనంత విపరీతంగా పెరిగాయి. కార్పోరేట్ ఆస్పత్రుల దోపిడీతో సామాన్యులు కుదేలవుతున్నారు. వారిని ఎవ్వరూ పట్టించు కోవడం లేదు. మందుల ధరలు విపరీతంగా పెంచేస్తున్నా పట్టించుకోవడం లేదు. అలాగే పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు కూడా ఎప్పటికప్పుడు పెంచడంతో సామాన్యుల బతుకు భారంగా మారుతోంది. దీంతో సామాన్యులకు ఊరడింపు దక్కడం లేదు. పన్నుల భారం మోయలేక ప్రజల నడ్డి విరుగుతున్నది. కేంద్రం లోని నరేంద్రమోదీ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఆర్థికరంగాన్ని నిలబెట్టేలా లేవు. ఎడాపెడా పన్నులు విధించడంలో ఆర్థిక వ్యవస్థ ఇప్పుడు ఊపిరాడని స్థితికి చేరింది. ఇదంతా ఒక ఎత్తయితే విదేశీ విద్య చదువుకోవాలనే విద్యార్థులకు డాలర్ మారకం తీరని భారంగా మారింది. ఉన్నత చదువులకు వెళ్లాల నుకునే వారికి డాలర్ మారకం 86 రూపాయలకు పైనే కావడంతో తట్టుకోలేక పోతున్నారు. ఫీజులను డాలర్లలో చెల్లించాల్సి ఉంటుంది. దీంతో ఫీజులు భారం తడిసి మోపెడు అవుతోంది. ఏటా వేలాది మంది మనదేశం నుంచి అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, కెనడా వంటి దేశాలకు వెళు తుంటారు. వీరికి డాలర్ ఒక్కటే శరణ్యం. డాలర్ రేటు పెరగడం వల్ల ప్రతి ఒక్క విద్యార్థిపై అదనపు భారం పడుతోంది. చదువుకుని తమకాళ్లమీద తాము నిలబడాలన్న లక్షలాది మంది విద్యార్థులకు ప్రభుత్వాల విధానాలు గుదిబండగా మారాయి. ఉన్నత చదువులు భారంగా మారుతున్నాయి. విదేశాలకు వెళ్లాలనుకున్న వారికి సవాల్‌గా మారింది. డబ్బున్నవాళ్లే చదువుకునేలా ప్రభుత్వ విధానాలు ఉన్నాయి. పేదలు, మధ్య తరగతి వాళ్లు ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా విదేశాలకు వెళ్లి చదువుకునే పరిస్థితితులు కానరావడం లేదు. ఇవన్నీ కూడా ఎన్‌డిఎ పక్షాలు చర్చించాలి. మోడీతో చర్చించి తగు నిర్ణయాలు తీసుకోవాలి. ఇక్కడ ఇంజనీరింగ్, మెడిసిన్ పూర్తి చేసి లేదా ఇతర డిగ్రీలతో విదేశాలకు వెళ్లాలనుకున్న వారికి ప్రధానంగా రెండు సమస్యలు ఎదురవుతున్నాయి. ఒకటి రుణాల కోసం బ్యాంకుల చుట్టూ తిరగాల్సి వస్తోంది. బ్యాంకులు సజావుగా స్పందించడం లేదు. నానా కొర్రీలు పెట్టడంతో యాతన పడాల్సి వస్తోంది. డబ్బున్న వారికి రుణాలు అందుతున్నాయి. కానీ పేదలు, మధ్య తరగతి వారికి రుణాలు ఇవ్వడం లేదు. ఇకపోతే రుణం పొందినా.. దాని వడ్డీ తడిసి మోపెడు అవుతోంది. విదేశాలకు వెళ్లి, చదువు పూర్తి చేసుకుని, ఉద్యోగం సంపాదించి వచ్చే సరికి రుణభారం మోయలేనంతగా పెరుగుతోంది. దీంతో సంపాదన అంతా చదువుకోసం తీసుకున్న రుణాన్ని వడ్డీతో సహా చెల్లించడానికే సరిపోతుంది. దీనికి తోడు విదేశీయానం కూడా భారంగా మారింది. ఇంధన ధరల వల్ల విమానరంగం టిక్కెట్లను అమాంతంగా పెంచేసింది. దీంతో అమెరికా తదితర దేశాలకు వెళ్లాలనుకున్న వారికి టిక్కెట్లు భారంగా మారాయి. విదేశీ విద్య కావచ్చు, దేశీయంగా చదువుకునే విద్య కావచ్చు..సామాన్యులకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి. విద్యార్థులు స్వశక్తిమీద బతికేలా చేయాలి. విదేశాలకు వెళ్లే విద్యార్థులకు రుణాలను ఉదరాంగా ఇచ్చేలా చూడాలి. అప్పుడే మన యువత తమకాళ్లమీద తాము నిలబడగలుగుతారు.దేశీయంగా ఉన్నత చదువులు చదివే వారికి, విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించేందుకు వెళ్లేవారి కోసం ప్రత్యేక నిర్ణయాలు తీసుకోవాలి. బ్యాంకులు నామమాత్రపు గ్యారెంటీతో,నామమాత్రపు వడ్డీతో రుణాలు ఇచ్చేలా విధానాలు సరళీకరించాలి. అందుకు కేద్రం వడ్డీ భరించే పథకాన్ని ప్రవేశ పెడితే మరీ మంచిది. ఈ అంశాలను చర్చించే ధైర్యం ఎన్‌డిఎ పక్షాలు చేయకపోవడం దారుణం కాక

# నైపుణ్యాలు ఉంటున్నా..ఆవిష్కరణలు ఏవీ

**● మూస చదువులతో రాణించలేకపోతున్న విద్యార్థులు ● బ్రిటన్ విద్యావిధానం దూరం పెడితేనే మెరుగు**



**న్యూఢిల్లీ,జూలై8:** దేశీయ విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకురావాల్సిన అసరముందని గతంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుత విద్యావిధానానికి అద్దం పడుతున్నాయి. ఒకప్పుడు భారతీయ విద్యా ప్రపంచానికి వెలుగుదివ్వెగా ఉండేది. విద్యార్థులను సర్వతోముఖాభివృద్ధి చేసేలా శిక్షణ ఉండేది. కేవలం చదువలే గాకుండా అన్నిరంగాల్లో ఆరితేరేలా చేసేది. గురుకుల విద్యా విధానంలో అలాంటి అద్భుతాలు ఉండేవి. ఆనాడే అందరికీ ఒకే తరహా విద్యావిధానం అమల్లో ఉండేది. నేటి విద్యావిధానంలో మన నైపుణ్యాలు కానరావడం లేదు. సాంకేతికంగా బలంగా ఉంటున్నా ఎందుకనో అద్భుతాలు సాధించడం లేదు. ఐఐటిలు,ఐఐఎంల నుంచి వస్తున్న విద్యార్థుల్లో నైపుణ్యాలు ఉంటున్నా, ఆవిష్కరణలు రావడం లేదు. ప్రతిదానీకి మనం విదేశీ నైపుణ్యాలపై ఆధారపడుతున్నాం. బ్రిటిషర్ల పాలన మొదలయ్యాక మన గురుకులాలను పాతరేశారు. మెకాలే తరహా విద్యావిధానం పట్టుకుని మనం ఇంకా పాకులాడడం వల్ల విద్యార్థుల్లో నైపుణ్యం పెరగడం లేదు. దీనికితోడు విద్యార్థులను మానసిక ఆందోళనకు గురి చేస్తోంది. ఒత్తి పరీక్షల్లో పడి విద్యార్థులు అసువులు బాస్తున్నారు.ఇదే విషయాన్ని ప్రధాని సహా మేధావులు కూడా అంగీకరిస్తున్నారు. అయితే దీనిని మార్చే ప్రక్రియను చేపట్టడం ద్వారా భారతీయ విద్యను అంతర్జాతీ స్థాయిలో పోటీపడేలా చేయాలి. బ్రిటీష్ వాళ్లు తమ అవసరాలను తీర్చుకోవడానికి అనుగుణంగా బానిస వర్గాన్ని సృష్టించే విద్యా విధానాన్ని దేశంలో అమలు చేశారు. జాతీయ విద్యా విధానం అమలుకు సంబంధించి జరుగుతున్న ప్రయత్నాలను వేగవంతం చేయాలి. కేవలం డిగ్రీ పట్టాలను అందిచడమే కాకుండా దేశాన్ని ముందుకు నడిపే మానవ వనరులను అదించేలా విద్యా వ్యవస్థ ఉండాల్సి అవసరం గుర్తించాలి. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత విద్యా వ్యవస్థలో కొన్ని మార్పులు జరిగాయి. అయితే ఇంకా చాలా మార్పులు చేయాల్సిన అవసరముంది. ఇప్పుడు పిల్లలంతా ఇతరులపై పోటీ పడేందుకు గూగుల్‌ను ఆశ్రయిస్తున్నారు. ప్రతిదీ గూగుల్‌లో సర్చ్ చేయడం అలవాటు చేసుకున్నారు. శారీరక శ్రమతో పాటు మానసిక ధృఢత్వాన్ని ప్రస్తుత విద్యావిధానంలో అమలు కావడం లేదు. మన విద్యా ప్రాంగణాలలో అలాంటి పిల్లలకు అవసరమైన వాతావరణం కల్పించాల్సి ఉంది. ఎన్ఇపి ద్వారా భారతీయ భాషల్లో విద్యనభ్యసించేందుకు తలుపులు తెరుచుకోవాలి. ప్రపంచ విద్యాభ్యాస గమ్యస్థానంగా భారత్ ఎదిగేలా చేయాలి. ఎంతసేపూ మనం విదేశాలకు వెళ్లకుండా మనవద్దకే వచ్చేలా చేయగలగాలి. అప్పట్లో వలస పాలకుల సొంత అవసరాలు తీర్చుకోవడమే ఆ విద్యా వ్యవస్థ లక్ష్యంగా మారింది. ఇప్పటికీ చాలా వరకు మార్పు లేకుండానే అది కొనసాగుతోంది. విద్యావ్యవస్థ అంటే కేవలం డిగ్రీ హోల్డర్లను ఉత్పత్తి చేయడమే కాదు. దేశాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు అవసరమైన మానవ వనరులను అందించాలన్న లక్ష్యం కావాలి.డిగ్రీల కోసం కాకుండా, భవిష్యత్ వర్క్‌ఫోర్స్‌గా తమను తాము రూపొందించుకునేందుకు యువత సిద్ధం కావాల్సి ఉంది. విద్యా వ్యవస్థను సంకుచిత ఆలోచనల నుంచి బయటికి తీసుకురావాలి. అప్పుడే మన లక్ష్యం నెరవేరగలదు. అందుకు మానవవనరులను అభివృద్ధి చేసే విద్యావిధానం రావాల్సి ఉంది. చదువు ఏదయినా స్వశక్తితో నిలబడగలిగేలా పౌరులను తీర్చిదిద్దగలగాలి.

# స్థితప్రజ్ఞతతోనే మానసిక ప్రశాంతత ! (ఆధ్యాత్మిక చింతన)



**తిరుమల,జూలై8:** కష్టసుఖాలను సమానంగా స్వీకరిస్తూ స్థితప్రజ్ఞత అలవాటు చేసుకుంటే మానసిక ప్రశాంతత చేకూరుతుంది. జీవితమంటేనే నిత్య సంఘర్షణ. కష్టాలు, సుఖాలు, దఃఖాలు ఉండనే ఉంటాయి. అవి నిరంతరం మనలను వెన్నంటి ఉంటాయి. ఎవరి జీవితం కూడా పూలపాన్పులా ఉండదు. డబ్బు ఉన్నవారుకూడా మరింత డబ్బు సంపాదించేక్రమంలో సుఖాన్ని పొందడం లేదు. పదవులు ఉన్నవారు ఉన్నత పదవుల కోసమో, పదవులను రక్షించుకోవడం కోసమో ప్రశాతం జీవనం సాగించడం లేదు. జీవితం ఉలా ఉన్నా...స్థిమితంగా ఉండడం అన్నది అలవాటు వల్ల వచ్చే విద్య. దీనికి మనం సిద్దంగా ఉంటే చాలు. మనస్సును అదుపులో పెట్టుకోగలిగితే ఏదైనా సాధించవచ్చు. సంతోషంగా ఉండేవాడిలో కక్షలు, కార్పణ్యాలు కనిపించవు. ఇతర ఏ పట్టింపులూ ఉండవు. డబ్బుతో అధికారంతో ప్రమేయం ఉండదు. నిజానికి వారికి శత్రువులే ఉండరు. కొందరు ఎన్ని కష్టాలనైనా అవలీలగా భరిస్తారు. అనారోగ్యం సంసార బాధ్యతలు ఒంటరితనం లాంటి ఎన్నో సమస్యలను ఎదుర్కొంటూనే ఉల్లాసంగా కనిపిస్తారు. మంచి అలవాట్లు జీవనశైలి సైతం సంతోషాన్నిస్తాయి. భూటాన్ రాజ్యం ధనిక దేశం కాదు. కానీ, అక్కడి ప్రజలు ఎప్పుడూ ఆనందంగా ఉంటారట. చాలావరకు వారంతా వజ్రయాన బౌద్ధులు. తొలి శతాబ్దంలో భారతదేశం నుంచి భూటాన్ వెళ్ళిన బౌద్ధ సన్యాసి పద్మసంభవుడు వారికి గురువు. ఆనందంగా జీవించడంలో దైవత్వం ఇమిడి ఉందని ఆయన చెప్పిన సూత్రాన్ని అక్కడి ప్రజలు ఇప్పటికీ నమ్ముతారు. అలాంటి జీవన విధానాలనే పాటిస్తారు. ఆనంద స్థితిని అందుకోవడం కష్టతరం కాదని బుద్ధుడి తొలి శిష్యుల్లో ఒకడైన ఆనందుడు రాసిన దమ్మమార్గం చెబుతోంది. ఆనందం అంతరాంతరాళాల్లోంచి ఉబికి వచ్చేది. అనుభవానికి మరే ఇతర లౌకిక ఊరటకు

# డాలర్ దెబ్బకు రూపాయి విలవిల

**- రూపాయిని నిలబెట్టే మార్గమేదీ**

**ముంబయి,జూలై8:** అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి విలువ రోజురోజుకు పతనం అవుతోంది. అమెరికా బెదరింపులతో ఇప్పుడు అన్ని రంగాల్లో దెబ్బతినేలా ఉంది. ట్రంప్ సుంకాల వల్ల రానున్న రోజుల్లో డాలర్ మారకం మరింత పెరిగే ప్రమాదం లేకపోలేదు. ఇది మరింతగా అగాథంలోకి పడిపోతోంది. దేశ చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా డాలర్ విలువ రూ.85.67కు చేరువయ్యింది. రికార్డు స్థాయికి చేరిన మన విదేశీ మారక నిల్వలు ఇప్పుడు హారతి కర్పూరంలా కరిగిపోతున్నాయి. రూపాయి అదుపునకు ఆర్బీఐ యధేచ్చగా డాలర్లను వెదజల్లడం, విదేశీ ఇన్వెస్టర్లు డాలర్లను తరలించుకుపోవడంతో ఇప్పుడు మన వద్ద ఫారెక్స్ నిల్వలు కరిగిపోతున్నాయన్న ఆందోళన కూడా ఉంది. విదేశీ దిగుమతులు కూడా డాలర్‌ను బలోపేతం చేస్తున్నాయి. ఇలా ఒకదాని వల్ల మరొకటి పెరిగిపోవడం, తద్వారా రూపాయి మరింత క్షీణించడం, ధరలు ఆకాశాన్నంటడం చకచకా జరిగిపోతాయని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. ఇది ఆల్‌టైం రికార్డ్ గా చూడాలి. డాలర్ మారకంలో రూపాయి విలువ రికార్డు కనిష్టస్థాయికి పడిపోయి రూ.85.67 వద్ద డాలర్ మారకం కొనసాగుతున్నది. కరెన్సీ పతనంతో పెట్రోల్, డీజిల్, వంటనూనెలు, పప్పులు తదితరాల ధరలన్నీ ఆకాశాన్ని తాకాయి. రూపాయి పతనాన్ని నిలువరించేందుకు రిజర్వ్ బ్యాంక్ ప్రయత్నాలు చేసినా ఉపయోగం లేకుండాపోయింది. 2014కు ముందు బిజెపి అధికారంలోకి రాకముందు.. డాలర్‌తో రూపాయి విలువ 68కి పడిపోతే నరేంద్ర మోడీ అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. రూపాయి ఐసియులో పడిపోయిందని.. తాము అధికారంలోకి వస్తే దేశీయ కరెన్సీని



ప్రపంచ మార్కెట్‌లో నిలదొక్కుకునేలా చేస్తామని అనేక గొప్పలు చెప్పారు. ప్రస్తుతం అంతకంటే దారుణమైన స్థితిలోకి రూపాయి పడిపోతున్నప్పటికీ.. కట్టడి చర్యలు కానరావడం లేదని నిపుణులు విమర్శిస్తున్నారు. దేశీయ గణంకాలు బలహీనంగా చోటు చేసుకో వడానికి తోడు అంతర్జాతీయం గా డాలర్ విలువ పెరగడం రూపాయిని ఒత్తిడికి గురి చేసిందని ఆర్థిక నిపుణులు పేర్కొన్నారు. ప్రస్తుత ఏడాది జూన్‌లో భారత ఎగుమతుల కంటే దిగుమతులు అధికంగా చోటు చేసుకోవడం.. రికార్డ్ స్థాయిలో వాణిజ్య లోటు పడటంతో రూపాయిపై మరింత ఒత్తిడి చోటు చేసుకుంది. డాలర్‌తో రూపాయి విలువ ఇంతటితోనే ఆగుద్దని అనుకోవడానికి లేదని ఆర్థికనిపుణులు పేర్కొంటున్నారు. భారత్‌లోనూ మందగమన భయాలు, అధిక చమురు ధరలు, అంతర్జాతీయ ప్రతికూల అంశాలు, ఎఫ్ఐఐలు వరుసగా తరలిపోవడం, ఆర్‌బిఐ వద్ద మారకం నిల్వలు తగ్గిపోవడం తదితర అంశాలు రూపాయిని కుదేలు చేస్తున్నాయి. రూపాయి పరిస్థితి ఇలాగే కొనసాగితే దేశంలో దిగుమతి ఆధారిత అనేక ఉత్పత్తుల ధరలు భారీగా పెరగనున్నాయి. చమురు ధరలు ఎగిసిపడనున్నాయి. అధిక ధరలతో ఇప్పటికే ప్రజలు తీవ్ర బెంబేలెత్తుతున్నారు. విదేశీ అప్పులు తీవ్ర భారం కానున్నాయి. కేంద్ర ప్రభుత్వం ప్రజలపై మరింత పన్నుల భారాన్ని మోపనుంది. ద్రవ్యోల్బణం ఎగిసిపడనుంది. వృద్ధి రేటుపై ప్రతికూల ప్రభావం పడనుంది. ఈ చర్యలను కట్టి చేసేందుకు ఆర్థిక ప్రణాళికలు అవసరం. విదేశాల నుంచి దిగుమతలుపై కఠిన ఆంక్షలు విధించాల్సిందే. అలాగే మన పంట విధానాలను సమీక్షించి ఎగుమతులను ప్రోత్సహించాలి. కరెంట్ ఖాతా లోటు, వాణిజ్య లోటు వాటి లోతెంతో చూపిస్తున్నాయి. విదేశీ రుణం పెరిగి పోయింది. రూపాయి నిలువునా పతనమయ్యింది. వీటికి తోడు చమురు, పెట్రో కంపెనీలపై రూ.లక్ష కోట్ల ఆదాయాన్ని తెచ్చేందుకు పన్నులు వడ్డించారు.

# రాష్ట్రానికి చెందిన ఇద్దరికి కేంద్ర చేనేత, జౌళి శాఖ అవార్డులు



**హైదరాబాద్, జూలై 8 :** కేంద్ర చేనేత, జౌళి మంత్రిత్వ శాఖ ప్రకటించిన జాతీయ చేనేత పురస్కారం -2024 కి తెలంగాణ రాష్ట్రం నుంచి ఇద్దరు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర చేనేత కార్మికులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అభినందనలు తెలిపారు. దేశవ్యాప్తంగా 19 మంది చేనేత కార్మికులు ఎంపిక కాగా, అందులో తెలంగాణ నుంచి ఇద్దరికి పురస్కారాలు దక్కడం గర్వకారణమని మంత్రి అన్నారు. యాదాద్రి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం, పుట్టపాక గ్రామానికి చెందిన గజం నర్మదకు చేనేత వస్త్రాల మార్కెటింగ్ విభాగంలో 8 కోట్ల టర్నోవర్ చేసినందుకు.. సహజ సిద్ధ రంగులను ఉపయోగించి జీఐ ట్యాగ్ పొందిన తేలియా రుమాల్ డిజైన్‌తో పట్టుచీరను నేసిన గూడ పవన్‌కు జాతీయ చేనేత అవార్డుకు ఎంపికై చేనేత రంగంలో ఆదర్శంగా నిలిచారని మంత్రి తెలిపారు. చేనేత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాలుగా చేయూతనివ్వడం జరుగుతుందన్నారు. చేనేత కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని.. అందులోభాగంగానే ఇటీవల చేనేత కార్మికుల కోసం రుణమాఫీ ప్రకటించి, 33 కోట్లు మంజూరు చేశామన్నారు. తెలంగాణ చేనేత ఉత్పత్తులకు దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లలో డిమాండ్ పెరగడం కోసం ప్రత్యేక లేబుల్‌ను ఏర్పాటు చేశామన్నారు. చేనేత కార్మికుల సంక్షేమం కోసం తెలంగాణ నేతన్నకు భరోసా పథకాన్ని అమలు చేయడం జరుగుతున్నదని ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు

# సిటీ సివిల్ కోర్టుకు బాంబు బెదిరింపు



**హైదరాబాద్ :** హైదరాబాద్ నగరంలోని సిటీ సివిల్ కోర్టుకు బాంబు బెదిరింపు ఫోన్ కాల్ వచ్చింది. సిటీ సివిల్ కోర్టులో బాంబు పెట్టినట్లు గుర్తు తెలియని దుండగుడు ఫోన్ చేసి బెదిరించాడు. దీంతో అప్రమత్తమైన పోలీసులు కోర్టు కార్యకలాపాలను నిలిపివేశారు. కోర్టు సిబ్బందిని బయటకు పంపించేశారు. బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌తో పోలీసులు తనిఖీలు నిర్వహిస్తున్నారు. చీఫ్ మెజిస్ట్రేట్ కార్యాల యాన్ని మూసివేశారు. న్యాయవా దులు, సిబ్బంది తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.

# రైతుల అవసరాలు తీర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

**జైనూర్, జూలై 08 :** రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఎరువుల కోసం రైతులకు పడిగాపులు తప్పట్లేదు. కొన్ని చోట్ల రైతులు క్యూలైన్‌లో నిలబడి గంటల తరబడి ఎదురుచూస్తున్నా



యూరియా అందడం లేదు. యూరియా మా రైతులకు ఇవ్వరా అంటూ మంగళవారం జైనూరు మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై రైతులు, మహిళలు రాస్తారోకో నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అండగా ఉంటానని కల్లబొల్లి మాటలు చెప్పి రైతుల అవసరాలను తీర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని రైతులు, మహిళలు నినాదాలు చేశారు. గత వారం రోజులుగా యూరియా వాహనాలు వచ్చినా మాకు మాత్రం యూరియా అందడం లేదని వెంటనే గిరిజన రైతులకు యూరియా అందేలా చర్యలు తీసుకోవాలని రైతులు అగ్రహం వ్యక్తం చేశారు. జైనూర్ మండలంలో యూరియా సరఫరా సక్రమంగా నిర్వహించడం లేదని.. యూరియా సక్రమంగా సరఫరా చేసి రైతులకు అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల రైతులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా తయారీలో బీఎల్‌ఓల పాత్ర కీలకం : ఆర్డీవో రమాదేవి



**పాపన్నపేట, జూలై 8 :** ఓటర్ జాబితా తయారీలో బూత్ లెవెల్ అధికారుల పాత్ర ఎంతో కీలకమని మెదక్ ఆర్డీఓ రమాదేవి అన్నారు. మంగళవారం రోజు ఆమె మండల కేంద్రమైన పాపన్నపేటలోని ఉన్నత పాఠశాలలో బీఎల్‌ఓలకు శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పాపన్నపేట తహసిల్దార్ సతీష్‌తో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఓటరు జాబితా తయారీలో బూత్ లెవెల్ అధికారుల పాత్ర కీలకం అని అన్నారు. కేటాయించిన పోలింగ్ స్టేషన్ పరిధిలోని అన్ని ఇళ్లను సర్వే చేసి ,కొత్త ఓటరులను నమోదు చేయాలని , ఓటరు జాబితాలో ఏమైనా తప్పులు ఉంటే సరి చేయాలని అన్నారు. అన్ని రకాల విషయాలను యాప్‌లో నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ సతీష్ కుమార్ ,డిప్యూటీ తహశీల్దార్ చరణ్, ఆర్ఐ నాగరాజు , మాస్టర్ ట్రైనర్స్ సత్యనారాయణ రెడ్డి , వర ప్రసాద్ , అంజాగౌడ్ , నర్సింహులు , దేవి సింగ్ , పంచాయతీ ఈవో నయీమ్, సూపర్ వైజర్లు, కరణం కవిత, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

# దశలవారిగా సమస్యల పరిష్కారానికి కృషి : ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**చర్లపల్లి, జూలై 8 :** నియోజకవర్గ పరిధిలోని కాలనీల సమగ్రాభివృద్ధికి నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేపడుతున్నామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం చర్లపల్లి డివిజన్, చక్రీపురం కాలనీ నూతన సంక్షేమ సంఘం కమిటీ సభ్యులు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని కలిసి సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఉప్పల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. చక్రీపురం కాలనీలో నెలకొన్న సమస్యలను దశలవారిగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని, ముఖ్యంగా డ్రైనేజీ సమస్యలను పరిష్కరించిన వెంటనే రహదారుల నిర్మాణం పనులు చేపడుతామని ఆయన పేర్కొన్నారు. కాలనీలో సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు. కాలనీ సంక్షేమ సంఘం నూతన కమిటీ సభ్యులు కాలనీవాసుల భాగస్వామ్యంతో కాలనీ అభివృద్ధికి కృషి చేయాలని ఆయన సూచించారు. అనంతరం కాలనీ సంక్షేమ సంఘం నూతన కమిటీ సభ్యులు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సన్మానించారు. ఈ కార్యక్రమంలో చక్రీపురం సంక్షేమ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు గడ్డల పాండు ముదిరాజ్, సోమసాని ఆశోక్, గౌరవ అధ్యక్షుడు రాఘవరెడ్డి, ఉపాధ్యాక్షులు కొండారెడ్డి, లాల్‌సింగ్, సంయుక్త కార్యదర్శులు భాస్కర్‌రెడ్డి, ఎర్రయ్య, కోశాధికారి జగన్‌మోహన్‌రెడ్డి, ఉప కోశాధికారి యాకయ్య, కార్యనిర్వహక కార్యదర్శులు చంద్రారెడ్డి, బ్రహ్మాచారిలతో పాటు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ మీ జాగీరా కేటీఆర్‌పై అద్దంకి దయాకర్ సెటైర్లు



**హైదరాబాద్:** మాజీమంత్రి కేటీఆర్‌వి చిల్లర ప్రయత్నాలు అని కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకం విమర్శించారు. ఇవాళ(మంగళవారం) ఏబీఎన్‌తో అద్దంకి దయాకర్ మాట్లాడారు. కేటీఆర్‌ని చూస్తే జాలి వేస్తోందని ఎద్దేవా చేశారు. కేటీఆర్ చర్చించడానికి అసెంబ్లీ ఉందని గుర్తుచేశారు. కేసీఆర్ కంటే రేవంత్‌రెడ్డిది పెద్ద స్థాయి అని ఉద్ఘాటించారు. కేటీఆర్‌కి దమ్ముంటే కేసీఆర్‌ని అసెంబ్లీకి తీసుకురావాలని సవాల్ విసిరారు. తమకి అనుకూలంగా రాస్తే అందరి మీడియా, వ్యతిరేకంగా రాస్తే ఆంధ్రా మీడియానా అని ప్రశ్నించారు. ఆంధ్రజ్యోతి తెలంగాణ ఉద్యమానికి ఏం చేసిందో కేసీఆర్‌ని అడిగితే తెలుస్తోందని అద్దంకి దయాకర్ పేర్కొన్నారు. తెలంగాణ మీ జాగీరా..'తెలంగాణ మీ జాగీరా?. సాగరహారం జరుగుతుంటే ఎక్కడ ఉన్నారు. సాగరహారం జరిగిన రోజుల్లో మీ మొహాలు ఎక్కడున్నాయి. తెలంగాణ ఉద్యమంలో కొట్లాడిన వాళ్లం మేము. సారా అమ్ముతారు జై తెలంగాణ అంటారు. ఫోన్ ట్యాపింగ్ చేస్తారు.. జై తెలంగాణ అంటారు. బీఆర్ఎస్ పేరు పెట్టుకున్నాక తెలంగాణతో మీకు సంబంధం ఏంటి?. నీ చెల్లి కవిత ఫోన్‌ని ట్యాపింగ్ చేసి అణగదొక్కావ్. మీ చెల్లి వేసిన ప్రశ్నలకు సమాధానం చెప్పే ధైర్యం ఉందా?. తెలంగాణ ప్రజలను మోసం చేసిన దొంగలు మీరు. రేవంత్‌రెడ్డితో పోలిక పెట్టుకోవడానికి అర్హతే లేదు మీకు. నమ్మించి మోసం చేయడమే మీ అయ్య సంస్కృతి. ఆంధ్రా తెలంగాణ అంటూ సెంటిమెంట్ రెచ్చగొడుతున్నారు. వాళ్లకి అనుకూలంగా ఉంటే మంచి మీడియానా? లేకపోతే చెడ్డ మీడియానా?. బీఆర్ఎస్ పార్టీని మీ నలుగురు తప్ప.. ఎవరూ సపోర్ట్ చేయడం లేదు. కేసీఆర్‌కి రావడం చేతకాక బచ్చగాడిని పంపుతారా. మాకు సానుభూతి ఉంది కాబట్టే హాస్పిటల్‌కి వెళ్లి కేసీఆర్‌ని పరామర్శిస్తున్నాం. బావ, బామ్మర్దులతో పాటు చెల్లి ఇప్పుడు పోటీలోకి వచ్చింది. అందరూ కలిసినా రేవంత్‌ని ఏం చేయలేకపోయారు. పిచ్చిమాటలు మాట్లాడితే మా తడాఖా చూపిస్తాం. మొన్నటి ఎన్నికల్లో కేటీఆర్ ఫోన్ ట్యాపింగ్ చేయకపోతే కాంగ్రెస్ పార్టీకి 100 సీట్లు వచ్చేవి' అని అద్దంకి దయాకర్ ధీమా వ్యక్తం చేశారు.

# ఆదివాసీ బిడ్డ జోలికి వస్తే నాశనమైపోతావ్! కెటిఆర్ కు సీతక్క శాపనార్థాలు

- ములుగులో నడిచేది ప్రజాస్వామ్య ప్రజాపాలన
- సొంత చెల్లిని చూసి ఓర్వలేని స్థాయిలో కేటీఆర్ అహంకారం
- పోలీసు రాజ్యమంటూ ఇబ్బందులకు గురి చేయడం సరికాదు
- గత ప్రభుత్వ హయాంలో మా కార్యకర్తలను వేధించడం నిజం కాదా?



**ములుగు జిల్లా :** తనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్‌చేసిన ఆరోపణలు అవాస్తమని రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ ( సీతక్క) అన్నారు. ములుగు లో మంగళవారం నాడు మీడియాతో ఆమె మాట్లాడారు. వాస్తవ విషయాలు తీసుకుని బహిరంగ చర్చకు రావాలని కేటీఆర్‌కు పిలుపునిచ్చారు. ములుగు జిల్లాలో ప్రజాపాలన సాఫీగా జరుగుతుంటే ఓర్వలేని బీఆర్ఎస్ నాయకులు నిరసన పేరుతో ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో సీతక్కకు ఉన్న ప్రతిష్టతను దెబ్బతియ్యాలన్న దురుద్దేశంతో కేటీఆర్ తన దండును పంపి జిల్లాలో డ్రామాలు చేస్తున్నారని ఆరోపించారు. ములుగులో పోలీసు రాజ్యం అనేది అసత్య ప్రచారంములుగు జిల్లాలో పోలీసు రాజ్యం నడుస్తుందంటూ అసత్య ప్రచారం చేస్తున్నారని సీతక్క అన్నారు. అబద్దాల పునాదుల మీద పుట్టి పెరిగిన కేటీఆర్ కు సవాల్ చేస్తున్నానని, బీఆర్ఎస్ పాలనలో ఎన్ని డబుల్ బెడ్ రూములు ఇచ్చారో తేల్చి చెప్పాలన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొదటి విడతలోని ములుగు నియోజకవర్గంలో ఐదువేల ఇండ్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. 2023 డిసెంబర్ నుంచి 2025 జూలై వరకు బీఆర్ఎస్ నాయకుల పై ఎన్ని కేసులు పెట్టి ఎఫ్ఐఆర్ లు నమోదు చేశామో వాస్తవాలతో చర్చకు రావాలని కేటీఆర్ కు సవాల్ విసిరారు. గత పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో కాంగ్రెస్ కార్యకర్తలపై ఎస్సీ, ఎస్టీ కేసులు పెట్టి ఇబ్బందులు పెట్టిన ఆధారాలు తమ వద్ద ఉన్నాయని చర్చకు వస్తే తేల్చుకుందామని అన్నారు. బీఆర్ఎస్ నాయకులు ఏం సాధించారు? ప్రైవేట్ కంపెనీలతో మోసపోయిన 950 మంది రైతులకు దాదాపుగా రూ. 4 కోట్ల నష్ట పరిహారాన్ని ఇవ్వడానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వస్తున్న క్రమంలో మంత్రుల కాన్వాయిని అడ్డుకొని బీఆర్ఎస్ నాయకులు ఏం సాధించారని మంత్రి సీతక్క ప్రశ్నించారు. గత ఎన్నికల్లో తనను ఓడించడానికి కల్వకుంట్ల కుటుంబం ఎన్ని కుట్రలు చేసినా, ప్రజలు తనకే పట్టం కట్టారని అన్నారు. గత పదేళ్ల తెలంగాణలో కల్వకుంట్ల కుటుంబం పరిపా లించిందని 1200 మంది విద్యార్థుల త్యాగాల పునాదుల పైన గద్దెనెక్కి దొరల పాలనను కొనసాగించారని అన్నారు. మల్లంపల్లి ప్రత్యేక మండలం కోసం ప్రజలు నిరసన తెలిపితే ముందస్తు అరెస్టుల పేరుతో వారిని ఇబ్బంద ులకు గురి చేసింది కేటీఆర్ కాదా అని ప్రశ్నించారు. ఆదివాసీ బిడ్డనైన తనపై చేస్తున్న ఆరోపణ లను నిరూపించాలిఆదివాసి బిడ్డనైన తనపై చేస్తున్న ఆరోపణలను నిరూపించాలని సీతక్క సవాల్ విసిరారు. కేటీఆర్ మీ ప్రభుత్వ హయంలో సిరిసిల్ల గజ్వేలు , కరీంనగర్, నర్సంపేట, కొత్తగూడెంలో అమాయక ప్రజల ఆత్మహత్యలు, న్యాయవాదులను సైతం హత్య చేయించిన చరిత్ర ప్రజలందరికీ తెలుసనని అన్నారు. ఆదివాసీ బిడ్డనైన తనతో పెట్టుకుంటే కేటీఆర్ నాశమై పోతారని అన్నారు. ఇకనైనా చిల్లర రాజకీయాలు మానుకోవాలని, వాస్తవాలను ప్రజలకు తెలియపరచాలని అన్నారు. సొంత చెల్లిని చూసి ఓర్వలేని కేటీఆర్ అని అన్నారు. ములుగు జిల్లాను అభివృద్ధి చేస్తుంటే చూసి ఓర్వలేని బీఆర్ఎస్ నాయకులు కళ్ళల్లో నిప్పులు పోసుకుంటున్నారని మండిపడ్డారు. ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ప్రతి నిరుపేదకు విడతల వారీగా ఇండ్లను అందజేస్తామని అన్నారు.

# బీసీ బిల్లు ఆమోదించకపోతే రైలు చక్రాలను ముందుకు కదలనిచ్చేదే లేదు : ఎమ్మెల్సీ కవిత



**న్యూఢిల్లీ:** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లును కేంద్ర ప్రభుత్వం ఆమోదించకపోతే ఒక్క రైలు చక్రాన్ని కూడా ముందుకు కదలనివ్వబోమని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత హెచ్చరించారు. బీసీ రిజర్వేషన్ల బిల్లుపై మంగళవారం ఢిల్లీలోని కాన్స్టిట్యూషన్ క్లబ్‌లో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీ కవిత మాట్లాడారు. తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించకుండా కాంగ్రెస్, బీజేపీ పార్టీలు చేస్తున్న మోసానికి నిరసనగా, బీసీ బిల్లులను రాష్ట్రపతి ఆమోదించేలా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవడానికి ఈ నెల 17వ తేదీన రైల్ రోకో నిర్వహిస్తున్నట్లు ప్రకటించిన ఎమ్మెల్సీ కవిత%ా% "ఒక్క రైలు చక్రాన్ని కూడా కదలనివ్వబోము. డెక్కన్ నుంచి ఢిల్లీకి రైళ్లను రానిచ్చేదే లేదు. ఆ స్థాయిలో రైల్ రోకో చేపడుతాము. బిల్లును ఆమోదించకపోతే రెండున్నర కోట్ల తెలంగాణ బీసీ బిడ్డలు బీజేపీకి గుణపాఠం చెబుతారు" అని వ్యాఖ్యానించారు. రైల్ రోకో కేవలం ట్రైలర్ మాత్రమేనని, బిల్లును ఆమోదించకపోతే భవిష్యత్తులో నిరవధికంగా రైల్ రోకోను నిర్వహిస్తామని హెచ్చరించారు. బీజేపీ డీఎన్ఏలోనే బీసీ వ్యతిరేకత ఉందని మండిపడ్డారు. రైల్ రోకోకు మద్దతు, బీసీ రిజర్వేషన్ల అమలు విషయంలో అన్ని పార్టీలకు లేఖలు రాస్తానని తెలిపారు. స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చి రెండేళ్లు కావస్తున్నా వాటిని అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. తాము చేసిన పోరాటాలు, ఉద్యమాలతో దిగొచ్చిన ప్రభుత్వం రాష్ట్ర అసెంబ్లీలో బీసీ బిల్లులను ఆమోదించి రాష్ట్రపతి ఆమోదానికి పంపించి చేతులు దులుపుకుందని మండిపడ్డారు. 2014లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం కోల్పోయిన తర్వాత రాహుల్ గాంధీకి అకస్మాత్తు బీసీల పట్ల ప్రేమను ఒలకపోయడం మొదలుపెట్టారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న కర్నాటక, హిమాచల్ ప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో ఇంకా కులగణన నిర్వహించలేదని ఎండగట్టారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 243 (డీ) ప్రకారం రాష్ట్ర ప్రభుత్వమే జీవో జారీ చేసి పెంచిన రిజర్వేషన్లను అమలు చేయవచ్చని, కాబట్టి రాజ్యాంగాన్ని పట్టుకొని దేశమంతా తిరిగే రాహుల్ గాంధీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఒక ఫోన్ కాల్ చేసి జీవో ఇవ్వమని ఎందుకు సూచించడం లేదు ? 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయించేలా రేవంత్ రెడ్డి ప్రభుత్వంతో జీవో ఇప్పించాలని రాహుల్ గాంధీకి డిమాండ్ చేశారు. తాము ఓబీసీనని చెప్పుకునే ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి ఆ వర్గాలకు న్యాయం చేసే అవకాశం లభించిందని, తెలంగాణ అసెంబ్లీ పాస్ చేసిన బిల్లులను రాష్ట్రపతి ఆమోదించేలా చొరువ తీసుకోవాలని ప్రధాని మోదీకి విజ్ఞప్తి చేశారు. తమిళనాడులో అమలవుతున్న 69 శాతం రిజర్వేషన్ల తరహాలో తెలంగాణ బీసీ బిల్లును రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్ లో చేర్చాలని ప్రతిపాదించారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు కలిసి బీసీలను మోసం చేస్తున్నారని విరుచుకుపడ్డారు. గత ఎన్నికల్లో బీసీ ముఖ్యమంత్రిని చేస్తామని బీజేపీ హామీ ఇచ్చిందని, కానీ ముఖ్యమంత్రి అంత దూరం ఆలోచించకుండా ముందు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి బీజేపీ కృషి చేయాలని, అప్పుడే ఆ పార్టీని ప్రజలు విశ్వసిస్తారని స్పష్టం చేశారు. తెలంగాణ నుంచి 8 మంది బీజేపీ ఎంపీలను గెలిపించినా బీసీ బిల్లు గురించి మాట్లాడకపోవడం దారుణమని మండిపడ్డారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు అమల్లోకి వచ్చిన తర్వాత సుప్రీం కోర్టు విధించిన 50 శాతం రిజర్వేషన్ల పరిమితిదాటిపోయిందని, 16 రాష్ట్రాల్లో 50 శాతానికి పైగా రిజర్వేషన్లు అమలవుతున్నాయని, కాబట్టి రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయడానికి న్యాయపరమైన చిక్కులు ఉండవని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగణనలో అనేక లోపాలు ఉన్నాయని, 2014 లో కేసీఆర్ నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వేలో 52 శాతం బీసీలు ఉన్నట్లు తేలిందని, ఇప్పుడు కాంగ్రెస్ చేపట్టిన సర్వేలో బీసీలు 46 శాతం మాత్రమే ఉన్నట్లు తేల్చారని వివరించారు.

# అంబేద్కర్ వర్సిటీలో కొత్త ప్రోగ్రాం చదువుతో పాటే నెలనెలా జీతం



**హైదరాబాద్** అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం విద్యార్థులకు అద్భుతమైన అవకాశాన్ని కల్పించింది. చదువుకుంటూనే ఉద్యోగం చేస్తూ ప్రతి నెలా జీతం (స్టైపెండ్) పొందేందుకు వీలు కల్పించే ఒక వినూత్న కార్యక్రమాన్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ ప్రత్యేక ప్రోగ్రాం ద్వారా విద్యార్థులు ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించడమే కాకుండా.. ఆచరణాత్మక నైపుణ్యాలను కూడా పెంపొందించుకోవచ్చు. హైదరాబాద్ లోని విశ్వవిద్యాలయ క్యాంపస్‌లో సోమవారం రిటైలర్స్ అసోసియేషన్ స్కిల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా అంబేద్కర్ విశ్వవిద్యాలయం మధ్య ఒక అవగాహన ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందంపై విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డా. ఎల్వీకే రెడ్డి, రాసి ఎగ్జిక్యూటివ్ హెడ్ జేమ్స్ రాఫెల్ సంతకాలు చేశారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి మాట్లాడుతూ.. రాసితో ఎంఓయూ కుదుర్చుకున్న మొట్టమొదటి సార్వత్రిక విశ్వవిద్యాలయం తమదేనని తెలిపారు. చదువుతో పాటు విద్యార్థులలో నైపుణ్యం పెంపొందించడానికి ఈ అవగాహన ఒప్పందం ఎంతగానో దోహదపడుతుందని ఆయన వివరించారు. స్టైపెండ్ ఆధారిత అప్రెంటిస్‌షిప్ ప్రోగ్రాం ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రొఫెసర్ చక్రపాణి కోరారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రతి విద్యార్థికి చదువుతో పాటు ఉద్యోగ అవకాశాన్ని కల్పించడం, ఉత్సాహవంతులను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దడమే తమ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ ప్రోగ్రాంలో చేరడం ద్వారా విద్యార్థులు నెలకు కనీసంగా రూ. 7,000 నుండి గరిష్ఠంగా రూ. 24,000 లకు సంపాదించుకునే అవకాశాలు ఉంటాయని పేర్కొన్నారు.

# గోడ తీస్తే 3.. మూస్తే 8 కి.మీ.. అడ్డుగోడపై 'హైడ్రా' కొరడా, 25 వేల మందికి ఊరట

**గ్రేటర్ హైదరాబాద్** పరిధిలోని ఆక్రమణలపై హైడ్రా ఉక్కుపాదం మోపుతోంది. ఇప్పటికే వందల ఇండ్లు, నిర్మాణాలను నేలమట్టం చేసింది. ప్రజలకు మెరుగైన రవాణా సదుపాయాలు కల్పించేందుకు హైడ్రా కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. నగరంలోని పలు గేటెడ్ కమ్యూనిటీలు, ప్రైవేట్ వెంచర్లు నిబంధనలకు విరుద్ధంగా రోడ్లకు అడ్డంగా గోడలు నిర్మించడం వల్ల ప్రజలు దీర్ఘకాలంగా ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో పలు కాలనీల్లో అడ్డగోడలను కూల్చివేసి, దారులు లేని ప్రాంతాలకు రోడ్లు నిర్మిస్తోంది. తాజాగా మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా దుండిగల్ మండలంలోని మల్లంపేట- బాచుపల్లి మధ్య నెలకొన్ని ఓ దారి వివాదానికి పరిష్కారం చూపింది. ఔటర్ రింగ్ రోడ్డు ఎగ్జిట్ 4 నుంచి మల్లంపేట, బాచుపల్లి క్రాస్‌రోడ్స్ మీదుగా ప్రగతినగర్‌కు చేరుకోవడానికి ఉన్న సులభమైన మార్గానికి ప్రణీత్ ఆంటిల్యా అనే కాలనీ నివాసులు అడ్డుగా గోడ కట్టడంతో వేలాది మంది ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వాస్తవానికి ఎగ్జిట్ నుంచి ప్రగతినగర్‌కు కేవలం 3 కిలోమీటర్ల దూరం మాత్రమే ఉంటుంది. అయితే ప్రణీత్ ఆంటిల్యా కట్టిన అడ్డుగోడ కారణంగా సుమారు 25,000 మందికి పైగా ప్రజలు 8 కిలోమీటర్ల దూరం ప్రయాణించాల్సి వస్తోంది. మల్లంపేట గ్రామ ప్రజలతో పాటు, ప్రణీత్ లీఫ్ కాలనీ, ఆకాష్ వెంచర్, డ్రీం వ్యాలీ కాలనీ, గ్రీన్‌పార్కు కాలనీ, సాయినగర్ కాలనీ, బృందావన్ కాలనీ, ఏపీ ఆర్ కాలనీ, ఇందిరమ్మ కాలనీ, లక్ష్మి శ్రీనివాస్ కాలనీ, తో పాటు మరిన్ని కాలనీల వాసులు ఈ అడ్డుగోడ తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు. బాట ఉండేదని స్థానికులు గుర్తు చేస్తున్నారు.

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# రాజకీయ ప్రేరేపిత సమ్మె కు బి ఎం ఎస్ ఆర్ ఏ దూరం

**రాష్ట్ర అధ్యక్షులు పప్పుల సురేష్**



భారతీయ మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్స్ అసోసియేషన్ బుధవారం రోజున జరిగే సమ్మె కు దూరంగా ఉంటుందని రాష్ట్ర అధ్యక్షులు పప్పుల సురేష్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం రోజున ఐఎంఏ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎనమల్ల నరేష్ ని బి ఎం ఎస్ ఆర్ ఏ నాయకులు కలిసి మెడికల్ రిప్రజెంటేటివ్స్ కి రేపు యధావిధిగా డాక్టర్ కాల్స్ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ లను ప్రవేశపెట్టగా బి ఎం ఎస్ కార్మికుల సంక్షేమం కోసం రెండు కోడ్ లను స్వీకరించి, కార్మికులకు ఉపయోగం లేని రెండుఇంటిని వ్యతిరేకిస్తుందన్నారు. కానీ కొన్ని సంఘాలు గుడ్డిగా అన్ని కోడ్ లను వ్యతిరేకిస్తూ ఉన్నారు. కార్మికుల అభివృద్ధి కోసం బి ఎం ఎస్ ఎంత వరకు ఐన పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మాదాసు విక్రమ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సుపరిపాలనకు తొలి అడుగు - ప్రజల్లోకి ఎమ్మెల్సీ బీటీనాయుడు



**కర్నూలు జిల్లా :** కర్నూలు నగరంలోని బి.క్యాంప్‌లో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమం ఘనంగా నిర్వహించ బడింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్సీ బీటీ. నాయుడు గారు పలు కాలనీలనుసందర్శించి,ప్రజల ఇళ్లకు ప్రత్యక్షంగా వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు ,అమలవుతున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమం ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత దగ్గరచేసే విధంగా,ప్రజాసమస్యలు వేగవంతంగా పరిష్కరించే దిశగా ముఖ్యపాత్ర పోషించిందని స్థానిక నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకేపోగు ప్రభాకర్ గారు,నాగరాజు యాదవ్ గారు,సురేంద్ర యాదవ్ గారు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు

# డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలు



**ఏలూరు జిల్లా**
: ఏలూరు జిల్లా చింతలపూడి నియోజకవర్గం చింతల పూడి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకను ex.ఎమ్మెల్యే .కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఉన్న మట్ల ఎలిజా ఘనంగా నిర్వహించారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని ఆయన అసెంబ్లీ సమావేశం నడిపించడం తీరే వేరని ఇప్పుడు ఉన్న రాజకీయాలు కక్షపూరితంగా జరుగుతున్నాయని తెలిపారు మన రాష్ట్రం అభివృద్ధిని కోల్పోతుందని కాంగ్రెస్ పార్టీ తోనే ప్రాజెక్టులు రాష్ట్రం రైతు అభివృద్ధితో ముందుకు వెళ్లాలంటే కాంగ్రెస్ పార్టీ రావాలని కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ వస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు ఇసంపల్లి సుందర రావు, చింతలపూడి పార్టీ అధ్యక్షులు జగ్గవరపు కోటిరెడ్డి, జిల్లా మహిళ అధ్యక్షురాలు సాదర బోయిన వరలక్ష్మి, బుర్ర సుబ్బారావు, డి రాజు, పింగళి సుబ్బారావు, డాకూరి మోహన్రావు, తదితరులు పాల్గొన్నారు

## మార్కాపురం మెట్టగూడెంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో పండ్ల మొక్కలు నాటిన ఎమ్మెల్యే రోషన్ కుమార్.



**చింతలపూడి ప్రతినిధి8:** చింతలపూడి మండలం ఫాతిమాపురం మెట్టగూడెం లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కార్యక్ర మంలో భాగంగా పండ్ల మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొని ఫారం పండ్ల మొక్కలు నాటిన చింతలపూడి శాసన సభ్యులు శ్రీ సొంగా రోషన్ కుమార్ గారు ఆయనతోపాటు కూటమి నాయకులు ఇసుక శ్రీను రాజారెడ్డి తాళ్లూరు చంద్రశేఖర్ రెడ్డి.కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

# లింగపాలెం లో డెంగ్యూ మరియు టీబీ వ్యాధులపై ప్రజలకు అవగాహన ర్యాలీ



**ఏలూరు జిల్లా :**ఏలూరు జిల్లా లింగపాలెం మండలం లింగపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ రాజశేఖర్ ఆధ్వర్యంలో డెంగ్యూ మరియు టిబి వ్యాధులపై ప్రజలకు అవగాహన ర్యాలీ నిర్వహించారు పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని ప్రజలకు సూచించారు అంతేకాకుండా మూడు వారాలకు మించి దగ్గు తగ్గకపోతే దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్లను సంప్రదించాలని ప్రజలకు వివరించారు ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజశేఖర్. ఏఎన్ఎంలు. నర్సులు ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు

# మరుపురాని మహానేత స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారికి ఘన నివాళులు

**ఎమ్మిగనూరు :** దివగంత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి 76 వ జయంతిని,మాజీ పార్లమెంటు సభ్యురాలు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి బుట్టా రేణుక గారి ఆధ్వర్యంలో పట్టణంలో స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి విగ్రహానికి పాలాభిషేకం,పూలమాల వేసి అనంతరం కేక్ కట్ చేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి జయంతి సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు ప్రభుత్వ వైద్యశాలలో 100 మంది రోగులకు పాలు,బ్రెడ్ ,పండ్లు,పంపిణీ కార్యక్రమం,వైయస్సార్ సర్కిల్లో దివ్యాంగులు మానసిక పాఠశాలలో మరియు శివన్న నగర్ శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో దాదాపు 200 మంది పేద విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ కార్యక్రమం, బీసీ హాస్టల్ పేద విద్యార్థులకు 200 మందికి బెడ్ సీట్స్ పంపిణీ చేశారు. మాజీ పార్లమెంటు సభ్యురాలు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి బుట్టా రేణుక గారు, పార్టీ నాయకుల బుట్టా శివనీలకంఠ గారు, జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రకోట జన్మమోహన్ రెడ్డి గారు మాట్లాడుతూ తెలుగు నేలపై సంక్షేమ పునాదులు నిర్మించి ప్రజల గుండెల్లో చెదరని జ్ఞాపకంగా నిలిచిపోయినాడు డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి అని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, నియోజవర్గ, మండలాల, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు,తదితరులు పాల్గొన్నారు



# రాజమంగిలో వైయస్సార్ జయంతి



**అల్లూరి :** మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి మంగళవారం రాజ వొమ్మంగి గాంధీ బొమ్మ సెంటర్లో నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి వైఎస్సార్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. అనంతరం స్థానిక నాయకులతో కలిసి పూలమాలలు వేసి అర్పించారు. రాజవొమ్మంగి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు రొట్టెలు పంపిణీ చేశారు.

## చింతలపూడిలో నిషేధిత ప్రాంతాలలో సిగరెట్లు పాల్ పరాగ్ గుట్కా జరగా వంటి అమ్మకాలు నిషేధిత ప్రాంతాలలో అమ్మకాలు చదివితే వారిపై కఠిన చర్యలు తప్పవు



**ఏలూరు జిల్లా**
నిషేధిత సిగరెట్లు పాన్ పరాగ్ గుట్కా జర్ద మామ వంటి వాటి అమ్మకాలు కొనసాగించడం చట్టరీత్యా నేరమని చింతలపూడి సీఐ క్రాంతికుమార్, ఎస్సై సతీష్ కుమార్ అన్నారు. నిషేధిత ప్రాంతాలలో సిగరెట్ల అమ్మకాలు జరిపితే కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చింతలపూడి లో పాత బస్టాండ్, ఫైర్ స్టేషన్ సమీపం లోని పలు సిగరెట్ల దుకాణాలపై పోలీసులు స్పెషల్ డ్రైవ్ మంగళవారం నిర్వహించారు.

# లింగపాలెం లో డాక్టర్ వైయస్సార్ 76వ జయంతి వేడుకలు



**జిల్లాలింగపాలెం:** ఏలూరు జిల్లాలింగపాలెం మండలం లింగపాలెం గ్రామంలో వైయస్సార్ విగ్రహం దగ్గర లింగపాలెం మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అన్నపనేని శాంతారావు ఆధ్వర్యం లో వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడు కలు ఘనంగా నిర్వహించారుఈ కార్యక్రమంలో వైఎస్ఆర్పిపి నాయకులు సూరారెడ్డి. మండలపు సాయిబాబా. ఎంపీపీముసునూరి వెంకటలక్ష్మివెంకటేశ్వరరావు దయ్యాల నవీన్ బాబు. అసలేటి జయరాజు. నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు

# అల్లూరి:9000 మంది విద్యార్థులకు కాస్మెటిక్ కిట్స్



**అల్లూరు :** రంపచోడవ రం, చింతూరు డివిజన్లో21 గురుకుల పాఠశాలలకు కళాశాలల కు, ఏకలవ్య కాస్మెటిక్ కిడ్స్ ను ప్రభుత్వ మంజూరు చేసిందని ఐ టి డి ఏ పిఓ సింహాచలం ప్రకటనలో తెలిపారు. దాదాపు 9,000 మంది బాలబాలికలకు వీటిని అందజేశా మన్నారు. డిటర్జెంట్ సోప్స్, పౌడర్, బాత్ సోప్స్, షాంపూ ప్యాకెట్స్, కోకోనట్ ఆయిల్,

## వ్యాజిలిన్, టూత్ పేస్ట్, బ్రష్, తదితర వస్తువులు ఉంటాయని తెలిపారు.

**ఓపెన్ స్కూల్ అడ్మిషన్లు కు వేగవంతం చేయాలి**



**అల్లూరు :** . అసిస్టెంట్ కమిషనర్ ఎగ్జామినేషన్స్ శశికుమార్ రంపచోడవరం డివి జన్ లోని 11 మండలాలకు సంబంధించిన ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్లతో సమావేశం నిర్వ హించడం జరిగినది. అడ్మిషన్లు గత సంవత్సరం కన్నా అధికంగా చేయాలని తెలియజేశారు. చదువు మధ్యలో ఆపేసిన వారికి ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం, ద్వారా దూర విద్యా విధానం ద్వారా మళ్ళీ చదువు కునే అవకాశం లభిస్తుందని తెలియ జేశారు, ఓపెన్ స్కూల్ అడ్మిషన్లపై ప్రసారం నిర్వహించి,అడ్మిషన్లు పెంచాలని ప్రభుత్వ కార్యాలయా ల్లోనూ, గ్రామ వార్డు సచివాలయంలోనూ, అంగన్వాడి మొదలగు ప్రభుత్వ కార్యాలయాల్లో విస్తృతంగా ప్రసారం చేయాలని తెలియజేశారు. జిల్లా విద్యాశాఖ అధికారి మల్లేశ్వర రావు గారు మాట్లాడుతూ అయితే 16 సంవత్సరాలు నిండిన బడి బయట పిల్లలందరినీ మరియు చదువు మధ్యలో ఆపేసిన విద్యార్థులకు మంచి అవకాశం అని కావున ఓపెన్ స్కూల్లో అడ్మిషన్లు పెంచి సార్వత్రిక విద్యను బలిపీఠం చేయాలని, తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో రంపచోడవరం, చింతూరు డివిజనులకు సంబంధించిన కోఆర్డినేటర్లు హాజరైనారు.

# రాజీవ్ థామస్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా కోటపాడు గ్రామంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ

**ఏలూరు జిల్లా :** ఏలూరు జిల్లా - నూజివీడు నియోజకవర్గం చాట్రాయి మండలంలోని కోటపాడు గ్రామంలో డా. బాబాసాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహాన్ని 'రాజీవ్ థామస్ చారిటబుల్ ట్రస్ట్' తరఫున దళిత నాయకులు డా.మారుమూడి థామస్ బహుకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దళిత ప్రజా సమితి జాతీయ అధ్యక్షులు కాపుదాసి రవి, దళిత నాయకులు బోడ అనీష్ కుమార్, రిటైర్డ్ డివైఈవో జయబాబు,డిగ్రీ కాలేజ్ లెక్చరర్ ముంగ జయరాజు లు కలిసి డా.మారుమూడి థామస్ తో కలిసి విగ్రహావిష్కరణ చేశారుఈ సందర్భంగా కోటపాడు గ్రామస్థులు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా ప్రపంచ మేధావి, భారతరత్న, రాజ్యాంగ నిర్మాత అయినటువంటి డా.బాబాసాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహాన్ని డొనేట్ చేయాలని కొంతమందిని అడగడం జరిగిందని, విగ్రహానికి ఖర్చు సుమారుగా లక్ష రూ.అవుతుంది కాబట్టి ఇవ్వడానికి ఎవరూ ముందుకు రాకపోవడంతో చాలా నిరుత్సాహానికి గురయ్యే వారమని ,దళిత నాయకులు అయిన డా.మారుమూడి థామస్ గారు ఎంతో దాతృత్వంతోలి ముందుకు వచ్చి మా కోటపాడు గ్రామానికి అంబేద్కర్ గారి విగ్రహాన్ని బహూకరించడం మా గ్రామస్తులందరికీ చాలా సంతోషంగా ఉందని ఆనందంతో కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం కోటపాడు యూత్ సభ్యులు ముఖ్య అతిథులుగా విచ్చేసిన వారికి



చిరు సత్కారం చేసి ' జై భీమ్ ' లు తెలియజేశారుఏలూరు జిల్లా - నూజివీడు నియోజకవర్గంచాట్రాయి మండలంలోని కోటపాడు గ్రామంలో డా. బాబాసాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహాన్ని 'రాజీవ్ థామస్ చారిటబుల్ ట్రస్ట్' తరఫున దళిత నాయకులు డా.మారుమూడి థామస్ బహుకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దళిత ప్రజా సమితి జాతీయ అధ్యక్షులు కాపుదాసి రవి, దళిత నాయకులు బోడ అనీష్ కుమార్, రిటైర్డ్ డివైఈవో జయబాబు,డిగ్రీ కాలేజ్ లెక్చరర్ ముంగ జయరాజు లు కలిసి డా.మారుమూడి థామస్ తో కలిసి విగ్రహావిష్కరణ చేశారుఈ సందర్భంగా కోటపాడు గ్రామస్థులు మాట్లాడుతూలి ఎన్నో సంవత్సరాలుగా ప్రపంచ మేధావి, భారతరత్న, రాజ్యాంగ నిర్మాత అయినటువంటి డా.బాబాసాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహాన్ని డొనేట్ చేయాలని కొంతమందిని అడగడం జరిగిందని, విగ్రహానికి ఖర్చు సుమారుగా లక్ష రూ.అవుతుంది కాబట్టి ఇవ్వడానికి ఎవరూ ముందుకు రాకపోవడంతో చాలా నిరుత్సాహానికి గురయ్యే వారమని ,దళిత నాయకులు అయిన డా.మారుమూడి థామస్ గారు ఎంతో దాతృత్వంతోముందుకు వచ్చి మా కోటపాడు గ్రామానికి అంబేద్కర్ గారి విగ్రహాన్ని బహూకరించడం మా గ్రామస్తులందరికీ చాలా సంతోషంగా ఉందని ఆనందంతో కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం కోటపాడు యూత్ సభ్యులు ముఖ్య అతిథులుగా విచ్చేసిన వారికి చిరు సత్కారం చేసి ' జై భీమ్ ' లు తెలియజేశారుఈ కార్యక్రమం లో దళిత నాయకులు నక్క రాము, విజయబాబు, కేశవరం గ్రామ దళిత నాయకులు కందికొండ రాజు, గుర్తుపాడు గ్రామ దళిత నాయకులు వెలగపల్లి సర్వేశ్వరరావు ,బోడ సాగర్, బొల్లవరపు మధు , స్థానిక గ్రామ స్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు నక్క రాము, విజయబాబు, కేశవరం గ్రామ దళిత నాయకులు కందికొండ రాజు, గుర్తుపాడు గ్రామ దళిత నాయకులు వెలగపల్లి సర్వేశ్వరరావు ,బోడ సాగర్, బొల్లవరపు మధు , స్థానిక గ్రామ స్తులు పాల్గొన్నారు.

# చేతి వృత్తిదారులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి సూరి శ్రీరాములు డిమాండ్

**అనంతపురం :**తాడిపత్రి పట్టణంలోని చేతి వృత్తిదారుల సమైక్య నియోజవర్గ అధ్యక్ష కార్యదర్శులు, సూరి, శ్రీరాములు ఆధ్వర్యంలో ఎన్నిక సందర్భంగా చేతివృత్తిదారులకు ఇచ్చిన హామీల అమలు చేయాలని తాసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగినది. ఈ ప్రోగ్రాం కి పట్టణ కార్యదర్శి చిరంజీవి యాదవ్ పాల్గొని మాట్లాడుతూరాష్ట్రం ముఖ్యమంత్రి బాబు ఎన్నికల సందర్భంగా చేతి వృత్తిదారులకు ఇచ్చిన హామీల అమలు చేయాలి డిమాండ్ చేస్తూ ఎపి చేతివృత్తుల దారుల సమైక్య రాష్ట్ర పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కార్యాలయాల వద్ద, తాసిల్దార్ కార్యాలయం వద్ద, ధర్నాకు పిలుపునివ్వడం జరిగినది. అందులో భాగంగా తాడిపత్రి పట్టణం లోని తాసిల్దార్ కార్యాలయం వద్ద అప్లై చేసుకున్న చేతివృత్తిదారులందరికీ వయసుతో నిమిత్తం లేకుండా సొంత పూసి కత్తితో ఎస్సీ బీసీ మైనార్టీల కార్పొరేషన్ల ద్వారా రెండు లక్షల రూపాయలు తగ్గకుండా సబ్సిడీలో రుణాలు ఇవ్వాలి అలాగే రాష్ట్ర ప్రభుత్వం పట్టణాలలో రెండు సెంట్లు, గ్రామాలలో మూడు సెంట్లు ఇంటి స్థలం ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు మంజూరు చేసి వాగ్దానాలతో పాటు సూపర్ శిక్ష వాగ్దానాలు చేతి వృత్తిదారులకు వర్తింప చేయాలి. అలాగే 50




సంవత్సరాలు నిండిన వృత్తిదారులకు పెన్షన్ మంజూరు చేయాలి, అలాగే సామాజిక అణిచివేతతో కులం పేరుతో చేస్తున్న దారుల నుండి కాపాడడానికి సామాజిక భద్రత చట్టాన్ని తీసు కొచ్చి అమలు అమలు చేసి చేతివృత్తి దారులకు రక్షణ కల్పించా లని చెప్పి తాసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్నాం. కావున పైన చెప్పిన డిమాండ్లు వెంటనే అమలు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అనుబంధ సంఘమైన చేతి వృత్తి దారుల సమైక్య ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. ఈకార్యక్రమంలో పట్టణ సహాయ కార్యదర్శి నాగేంద్ర, అబ్రహం, శ్రీనివాసులు, రత్నమయ్య, నాగార్జున బాబయ్య తదితరులు.

## వాసంతి ఆచూకి కనుగోనేది ప్పుడు:చంద్రాచెర్ల హరి డిమాండ్అంబేద్కర్ విగ్రహం ఎదురుగా నిరసన





**అనంతపురం :** నంద్యాల జిల్లా పగిద్యాల మండలం ముచ్చుమరిలో గత సంవత్సరం హత్యాచారానికి గురైన వాసంతి ప్రథమ వర్ధంతి సందర్భంగా బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ లపై జరుగుచున్న అత్యాచారాలపై దాడులపై కఠిన చర్యలు తీసుకొని నిరోధించాలని డిమాండ్ చేస్తూ.. జిల్లా పరిషత్ ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్రహం దగ్గర బహుజన యువసేన మరియు వివిధ సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించి రాష్ట్రంలో జరుగుతున్నటువంటి మహిళలపై పసి పిల్లలపై అత్యాచారాలు నిరోధించాలని లేని పక్షంలో బహుజన సంఘాలన్నీ ఐక్యమై మరిన్ని పోరాటాలకు సిద్ధమవుతామని హెచ్చరిస్తున్నాం ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ గిరిజమ్మ రామన్న ,ఓపిడిఆర్ సురేష్ సాకే హరి రైతు సంఘం కృష్ణ కొండపల్లి అక్కులప్ప,కొడవండ్ల నరేష్ సుగమంచి శ్రీనివాసులు,భానుకోట శివ కేశవ, సిండికేట్ నగర్ శ్రీకాంత్ నాగరాజ్, రమణ, తదితరులు పాల్గొన్నారు.

## రాత్రి వేళ గస్తీ పటిష్టం... లాడ్జిలలో ఆకస్మిక తనిఖీలు



**కర్నూలు :**రాత్రి గస్తీని పటిష్టం చేసి నేరాల నియంత్రణకు కృషి చేయాలని కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ పోలీసు అధికారు లను ఆదేశించారు. జిల్లా ఎస్పీ గారి ఆదేశాల మేరకు కర్నూలు పోలీసులు రాత్రి వేళల్లో గస్తీ ని పటిష్టం చేశారు. సోమవారం అర్ధరాత్రి లాడ్జిలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. లాడ్జిల లో ఎవరైనా అనుమానస్పదంగా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.అనుమానం వ్యక్త పరిచిన వారి వివరాలను ఆరా తీశారు.లాడ్జిలలో రాత్రి బస చేసే వ్యక్తుల గుర్తింపు కార్డులు తీసుకొని వివరాలు నమోదు చేయాలన్నారు.పరిసరాలు స్పష్టంగా కన్పించేలా తప్పనిసరిగా సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని లాడ్జీల యజమానులు పోలీసులకు సహకరించాలని సూచించారు.మొబైల్ సెక్యూరిటీ చెక్ డివైస్ తో రాత్రి వేళల్లో ఎటువంటి నేరాలు జరగకుండా రాత్రి గస్తీని పటిష్ట చేశారు.అనుమానాస్పదంగా కనిపించే వ్యక్తుల వేలి ముద్రలను సేకరించారు

## బ్రాహ్మణ పల్లెలో ఉపాధి హామీ పనులు ప్రారంభించిన జెసి అస్మిత్ రెడ్డి రెడ్డి





**అనంతపురం :**మహాత్మా గాంధీ గ్రామీణ జాతీయ ఉపాధి హామీ పథకం కింద పర్యావరనం-పచ్చదనం లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా దాదాపుగా 25000 ఎకరాల లో పండ్ల తోటల మొక్కలు నాటే కార్యక్రమం ను కూటమి ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా ప్రారంభించింది. అందులో భాగంగా ఈరోజు అనంతపురం జిల్లలో దాదాపు 2200ఎకరాలకు గాను ఒక్క తాడిపత్రి నియోజకవర్గం లో సుమారుగా 200ఎకరాల లో పండ్ల తోటలలో మొక్కలు నాటే కార్యక్రమం ఈరోజు తాడిపత్రి ఎమ్మెల్యే జెసి అష్మిత్ రెడ్డి తాడిపత్రి మండలం బ్రహ్మణ పల్లి గ్రామంలో ప్రారంభించడం జరిగినది. ఈ కార్యక్రమం లో అధికారులు, స్థానిక గ్రామ నాయకులు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

## నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి ని తీవ్రంగా హెచ్చరించిన వడ్డే సిమెంట్ పోలన్న



**అనంతపురం :**ప్రశాంతి రెడ్డి మీద చేసిన విమర్శలు దౌర్జన్యపూ రితమైనవే నని నల్లప్ప రెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డిని తీవ్రంగా హెచ్చరించారు వడ్డే సిమెంట్ పోలన్న ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.ఉమ్మడి నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గానికి చెందిన మాజీ ఎమ్మెల్యే నల్లప్ప రెడ్డి, ప్రసన్న కుమార్ రెడ్డి, ఇటీవల ప్రస్తుత ఎమ్మెల్యే శ్రీమతి ప్రశాంతి రెడ్డి ని టార్గెట్ చేసుకుని చేసిన వ్యాఖ్యలు దౌర్జన్యపూరితమైనవి, అసభ్యమైనవని తీవ్ర స్థాయిలో ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఇది మహిళా ప్రతినిధుల గౌరవంపై దెబ్బ తీసే విధంగా ప్రవర్తించడం సరికాదన్నారు.ప్రశాంతి రెడ్డి ఒక ప్రజా ప్రతినిధిగా, ప్రజల మనోభావాలకు ప్రతినిధిగా పనిచేస్తున్న సందర్భంలో వ్యక్తిగత విమర్శలు చేయడం హేయమైన చర్య అన్నారు.ఒక మహిళను లక్ష్యంగా చేసుకుని అవమానకరమైన వ్యాఖ్యలు చేయడం, సరి కాదన్నారు.దీనిపై నల్లప్ప రెడ్డి ,ప్రసన్న కుమార్ రెడ్డి తక్షణం బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మరొకసారిఇలాంటివి పునరావృతమైతే పార్టీ ప్రజా ప్రతినిధులుగా మేము న్యాయపరంగా రాజకీయంగా ప్రజాస్వామ్యబద్ధంగా దీని వ్యతిరేకంగా పోరాటం చేస్తామన్నారు.

## కొత్తపల్లి నరసన్న పాలెం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం



**ఏలూరు జిల్లా :**లింగపాలెం మండలంలోని కొత్తపల్లి మరియు నరసన్నపాలెం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం వ్యవసాయ అధికారి వి ప్రదీప్ కుమార్ ఆధ్వర్యంలో జరిగింది ఈ కార్యక్రమంలో పి ఎం ఎఫ్ బి వై స్కీములో వరి పంట వేసిన ప్రతి రైతు కూడా ఎకరానికి 840 రూపాయలు కట్టి బీమా చేయించుకోవాలని తెలిపారు అలాగే పచ్చిరొట్ట పైర్లు వల్ల ఉపయోగం కౌలు రైతులకు కౌలు కార్డుల ఉపయోగం గురించి మరియు ప్రస్తుత వ్యవసాయ పరిస్థితులపై వ్యవసాయంపై అవగాహన కలిగించి రైతులకు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో కొత్తపల్లి నరసన్న పాలెం నాయకులు శాఖమూడి శ్రీనివాసరావు గరిమళ్ల చలపతిరావు. గుర్రాల సత్యనారాయణరైతులు వ్యవసాయ శాఖ వి ఏ ఏ వీ హెచ్ ఏ పాల్గొన్నారు

## సంక్షేమ పథకాలు అందుకోని గడపలేదుఒక ఏడాదిలోనే అభివృద్ధితో పాటు అన్ని పథకాలు అమలు చేస్తున్నాం ఎమ్మెల్యే పరిటాల సునీత

**అనంతపురం :**రామగిరి మండలం చెర్లోపల్లి గ్రామంలో ఇంటింటికి వెళ్లిన ఎమ్మెల్యే సునీతమారుమూల గ్రామాలు కూడా అభివృద్ధి చెందాలన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యం రాష్ట్రంలో ప్రతి గడపకు సంక్షేమ పథకాలను అందిస్తున్న ప్రభుత్వం ఇది అని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రామగిరి మండలం చెర్లోపల్లి గ్రామంలో ఆమె సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆమె ఇంటింటికి వెళ్తూ ఏడాదికాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. పథకాల పేర్లు చదువుతూ మీ ఇంట్లో ఎన్ని పథకాలు వచ్చాయి అని ఆరా తీశారు. కొన్నిచోట్ల ఒకటి రెండు పథకాలు అందలేదని చెప్పగా వాటికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. సాంకేతిక సమస్యలు ఏమైనా ఉంటే పరిష్కరించి పథకాలు అందేలా చూడాలని అధికారులకు సూచించారు. పింఛన్లు, తల్లికి వందనం పథకాలపై ప్రతి ఇంటి





వద్ద మంచి స్పందన కనిపించింది. ఒకటవ తేదీ తమకు ఇంటి వద్దకే వచ్చి పింఛన్ ఇస్తున్నారని అన్నారు. పాఠశాలకు వెళ్లేరోజే తమకు తల్లికి వందనం కింద డబ్బు అందిందని కొందరు మహిళలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ ఏడాది కాలంలోనే గ్రామీణ ప్రాంతాల్లో కూడా అభివృద్ధి చేసి చూపించామన్నారు. మారుమూల గ్రామాలకు కూడా అభివృద్ధి ఫలాలు అందాలన్నది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యమన్నారు. మరో రెండు నెలల్లో అన్నదాత సుఖీభవ, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం పథకాలు కూడా అందిస్తామన్నారు. ఇంటింటికి వెళ్లి ఏడాది పాలన గురించి వివరించడమే కాకుండా ప్రజల సమస్యలు కూడా పరిష్కరిస్తున్నామని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు

# మేధస్సుకు పదును చదరంగం...

**.. కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్**
**..ఆల్ ఇండియా జూనియర్ చెస్ పోటీల పోస్టర్ ను ఆవిష్కరించిన బండి...**

విద్యార్థుల మేధస్సుకు చదరంగం క్రీడ పదును పెడుతుందని, చదరంగంలో రాణించిన విద్యార్థులు అన్ని రంగాల్లో రాణిస్తారని కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు.కరీంనగర్ వేదికగా జీనియస్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో జూలై 12, 13 తేదీల్లో జరుగనున్న 3వ ఆల్ ఇండియా జూనియర్ చెస్ పోటీలకు సంబంధించిన పోస్టర్ ను ఆయన కరీంనగర్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరీంనగర్ లో జరగనున్న ఆల్ ఇండియా పోటీల ను అట్టహాసంగా నిర్వహించాలని నిర్వాహకులకు సూచించారు. 3వ సారి ఆల్ ఇండియా చెస్ పోటీలను నిర్వహిస్తున్నట్లు జీనియస్ చెస్ అకాడమీ కోచ్, డైరెక్టర్ కంకటి అనూప్ కుమార్





బండి సంజయ్ కుమార్ కు వివరించారు. పోటీలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని పోటీలను స్విస్ లీగ్ పద్ధతిలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జీనియస్ చెస్ అకాడమీ



బాధ్యులు కంకటి సృజన్, మల్లేశం, లింగంపల్లి రవిచంద్ర తోట సాగర్ దేవరకొండ సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## మెగా పేరంట్ టీచర్స్ మీటింగ్ 2.0 కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలి తల్లిదండ్రులకు ఆహ్వానం అందించాలి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

**అనంతపురం :**మెగా పేరంట్ టీచర్స్ మీటింగ్ 2.0 కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. మంగళవారం అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి మెగా పేరంట్ టీచర్స్ మీటింగ్ 2.0 (మెగా పీటీఎం2.0) కార్యక్రమం నిర్వహణపై డీఈవో ప్రసాద్ బాబు, డివిఈఓ వెంకటరమణ నాయక్, సమగ్ర శిక్ష ఏపీసీ శైలజ, డిటిడబ్ల్యుఓ రామాంజనేయులు, బిసి వెల్ఫేర్ డిడ్ ఖుష్బూ కొఠారి, జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి ప్రతాప్ రెడ్డి, డిఎండబ్ల్యుఈ, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్, జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల యాజమాన్యం, తదితరులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 10వ తేదీన మెగా పేరంట్ టీచర్స్ మీటింగ్ 2.0 కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందని ప్రభుత్వ పాఠశాలలు,



కళాశాలలతో పాటు ప్రైవేట్ పాఠశాలలు కళాశాల ల్లో కూడా ఈ కార్యక్రమాన్ని పక్కాగా నిర్వహించా లన్నారు.ఈ కార్యక్రమంలో తప్పకుండా పాల్గొనాలని తల్లిదండ్రులకు ఆహ్వానం అందజేయాలని ఆహ్వానాల అందజేతను వెంటనే పూర్తి చేయాలన్నారు.ఇందుకు సంబంధించి ఎంఈఓలు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు ఎంపీడీవోలు యాదృచ్ఛికంగా తల్లిదండ్రుల కు ఫోన్ చేసి ఆహ్వానాలు అందాయా లేదా అనేది తెలుసు కోవాలని అందకపోతే ఆ విషయం ప్రైవేట్ పాఠశాలలు కళాశాల ల యాజమాన్యాలకు తెలియజేయాలని వారు అందరికీ ఆహ్వానా లు అందించేలా మానిటర్ చేయాలన్నారు.అన్ని ప్రైవేట్ పాఠశాల లు, కళాశాలలకు మొక్కలు వెళ్లాయా లేదా అనేది తనిఖీ చేయాల న్నారు. అన్ని ప్రైవేట్ సంస్థల్లో కూడా మొక్కలు నాటే కార్యక్ర మాన్ని ఖచ్చితంగా చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం నిర్వహించేందుకోసం అవసరమైన బడ్జెట్ను ఆయా పాఠశాలల కు అందించాలన్నారు. అధికారులంతా ఆచరణాత్మకంగా పనిచేసి మెగా పీటీఎం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాల న్నారు.ఈనెల 10వ తేదీన నిర్వహించే మెగా పేరంట్ టీచర్స్ మీటింగ్ 2.0 కార్యక్రమాన్ని ఎలాంటి లోటుపాట్లు లేకుండా జయప్రదం చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

## ఆంధ్రప్రదేశ్ చేతి వృత్తిదారుల సమాఖ్య ఆధ్వర్యంలో అనంతపురం కలెక్టర్ కార్యాలయం దగ్గర ధర్నా

**అనంతపురం :**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం చేతి వృత్తిదారులకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని అనంతపురం జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముందర ధర్నా నిరసన తెలియజేయడం జరిగిందిఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి ఆంధ్రప్రదేశ్ చేత వృత్తి దారుల సమాఖ్య రాష్ట్ర కార్యనిర్వాక అధ్యక్షులు సి లింగమయ్య గొర్ల మేకలు పెంపకదారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి పోతులయ్య జిల్లా కార్యదర్శి సివిహరికృష్ణ స్వర్ణకారుల సంఘం అధ్యక్షులు బంగారు భాష మాట్లాడుతూ అణగారిన వర్గాలకు 50 ఏళ్లు నిండిన అందరికీ తక్షణమే పెన్షన్ ఇవ్వాలని చేతి వృత్తిదారులను ఆదుకోవాలని బిసి ఎస్సి ఎస్టి మైనార్టీ కార్పొరేషన్లకు నిధులు ఇచ్చి 2 లక్షలు తక్కువ కాకుండా ఇవ్వాలని రజక నాయి బ్రాహ్మణ కుమ్మరి కమ్మరి వడ్రంగి వడ్డివాళ్ళు గొర్ల పెంపకదారులు చేనేత కార్మికులు గీత కార్మికులు స్వర్ణకారులు మేదర్లు అనేక చేతి వృత్తిదారుల ఉన్నవారిని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని కలెక్టర్ కార్యాలయం ముందర ధర్నా చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి రజక వృత్తిదారుల సమాఖ్య జిల్లా అధ్యక్షులు సి నాగప్ప గీత పని వాళ్ళ సంఘం జిల్లా కార్యదర్శి రఘు వడ్డెర సంఘం జిల్లా నాయకులు లాయర్ శ్రీనివాసులు చేతి వృత్తిదారు ల సమాఖ్య జిల్లా నాయకులు మల్లికార్జున నగర అధ్యక్షులు కార్యదర్శి టి సి భూషణ వీరాంజి సిపిఐ ఐలమ్మ కాలనీ కార్యదర్శి నాగరాజు మహిళా సమాఖ్య కార్యదర్శి జానకి కుమ్మర్ల శాలివాహన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గాజులింగం




రాము

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నన్ను నియమించిన పార్టీ తరపున నన్ను నియమించండి



**చంద్రగిరి :**వై.యస్ కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా విద్యార్థి విభాగ కార్యదర్శిగా నన్ను నియమించిన పార్టీ అధినేత శ్రీ జగన్మోహన్ రెడ్డి నా నియామకానికి కృషి చేసిన చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి మా యువ నాయకులు చంద్రగిరి ఇన్చార్జ్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి చిత్తూరు జిల్లా విద్యార్థి విభాగ అధ్యక్షులు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి అలాగే నా నియమానికి సహకరించిన నాయకులం దరికి నా హృదయ పూర్వక ధన్యవాదాలు.నా పై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన మీ అందరి నమ్మకాన్ని వమ్ము కానీయకుండా పార్టీ అభివృద్ధి కి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలియచేస్తూన్నను నా నియామకానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా కృతజ్ఞతలు తెలియ చేస్తున్నాను.

## ఘనంగా 76వ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు



**హలగుంద** హెళ గుంద మండల కేంద్రం లో డాక్టర్ వైయస్ రాజశేఖ రరెడ్డి 76వ జయంతి సంద ర్భంగా డాక్టర్ వైయస్ రాజశేఖ రరెడ్డి విగ్రహానికి జిల్లా ఉపాధ్యక్షుడు యస్ కె గిరి మండల కన్వీనర్ షాపిఉల్లా పూలమాల వేసి నివాళి అర్పించరు జిల్లా ఉపాధ్యాక్షుడు యస్ కె గిరి మాట్లాడుతూ దేశం లో అన్ని రాష్ట్రాలకు అభివృద్ధి సంక్షేమ పథకాలు చూపించిన మహా నేత ఆరోగ్యశ్రీ సున్నా వడ్డీ పీజు 104 108 అనేక ఫథకాలు పెట్టి ప్రజలు గుండెల్లో చిరు స్థాయి నిలిచిపోయినా ప్రజలు మనిషి గా గుర్తింపు తెచ్చుకున్నారు నాన్న అడుగుజాడల్లో తనయుడు జగనన్న వంద అడుగులు ముందుకు వేసి ఈరోజు ప్రజలు మన్నలు పొందారు జగనన్న ఈ కార్యక్రమం లో శేషప్ప హనుప్ప రామ కృష్ణ మర్రిస్వామి శేషిగిరి సత్యనారాయణ రెడ్డి సవరప్పా కృష్ణయ్య నాయకులు ఫల్గొన్నారు

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ఏపీ ఎమ్మార్పీఎస్ అనుబంధ మహిళ నూతన కమిటీని ఏర్పాటు చేసిన పీఎం రామాంజనేయులు

**అనంతపురం :**అనంతపురం జిల్లా ఏపీ ఎమ్మార్పీఎస్ ప్రాంతీయ కార్యాలయం తాడిపత్రిలో. ఏపీ ఎమ్మార్పీస్ అనుబంధ మహిళా సంఘం నూతన కమిటీలను ఏపీ ఎమ్మార్పీస్ రాష్ట్ర అధ్యక్షులు పీఎం రామాంజనేయులు ఆదేశాల మేరకు ఏపీ ఎమ్మార్పీస్ రాష్ట్ర యువజన అధ్యక్షులు మహానంది మల్లికార్జున రాష్ట్ర కార్యదర్శి ఈ రవిబాబు ఆధ్వర్యం లో. ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర మహిళా కార్యదర్శిగా విజయమ్మ ఏపీ ఎమ్మార్పీఎస్ టౌన్ మహిళా ప్రధాన కార్యదర్శిగా గంగావతి కార్యదర్శిగా. కవిత తదితరులు ఎన్నుకోవడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో ఏపీ ఎమ్మార్పీస్ రాయలసీమ జిల్లాల కార్యదర్శి టి సూర్యనారాయణ సింగనమల్ల అధ్యక్షులు. రంగనాథ. ఎల్లనూరు మండల్ నాయకులు. పూజారి నరసింహమూర్తి. తదితరులు పాల్గొన్నారు అనంతరం ఏపీ ఎమ్మార్పీస్ రాష్ట్ర అధ్యక్షులు పీఎం రామాంజనేయులు జర్నీ కలిసి నూతన సభ్యులు కృతజ్ఞతలు తెలుపుతూ అనంతరం ప్రెస్ మీట్ లో పాల్గొనడం జరిగింది




ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలైన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సబ్సిడీ రుణాలు ప్రతి ఒక్క కుటుంబానికి అందలని ప్రతి ఒక్క కుటుంబం అభివృద్ధి వైపు నడవాలని. బ్యాంక్ మేనేజర్ సహకరించాలని. కోరుతూ అలాగే మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు ఖండిస్తూ ఏపీ ఎమ్మార్పీస్ కమిటీలోకి యువకులు మహిళలు ఉద్యమం లోకి వచ్చి మన హక్కులు సాధించే వరకు ప్రతి ఒక్కరూ ఎమ్మార్పీస్ ఉద్యమంలో పాల్గొనాలని పిలుపు ఇవ్వడం జరిగింది

# ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం నందు ఆశా కార్యకర్తల సమావేశం

**యాడికి జూలై 8 :**యాడికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని యాడికి నందు ఆశా కార్యకర్తల సమావేశము నందు జిల్లా మలేరియా అధికారి డి ఓబులు ఆదేశాను ప్రకారము ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పరమేశ్వర్ ఆధ్వర్యంలో తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు ఆశా కారకార్తన సమావేశం నందు జులై 1 నుంచి 30 తేదీ వరకు జాతీయ డెంగు నివారణ దినోత్సవం సందర్భంగా రామమునందు ప్రతి ఇంటిని సందర్శించి ఫీవర్ సర్వే నిర్వహించవలెనని చేయడం జరిగినది అలాగే గ్రామం నందు ఫ్రైడే డ్రై డే కార్యక్రమం తప్పక నిర్వహించాలని తెలియజేయడం జరిగినది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం "దోమ కుట్టకూడదు దోమ పుట్టకూడదు" అనే నినాదంతో ముందుకు పోవడం ద్వారా ప్రజలకు పరిసరాలు పరిశుభ్రత వ్యక్తిగత పరిశుభ్రత గురించి గ్రామమునందు ప్రజలకు వివరించాలని తెలియజేయడం జరిగినది వచ్చేది వర్షం కాలం కావున గ్రామమున ప్రజలకు జ్వరాలు వచ్చినచో తప్పక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లకు యాడికి వచ్చి రక్త పరీక్షలు నిర్వహించుకోవాలని తెలియజేయడం జరిగినది అలాగే యాడికి జిల్లా పరిషత్ హై




స్కూల్ నందు మీటింగ్ నిర్వహించి ఆ మీటింగ్ నందు పిల్లలకు వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత గురించి వివరించడం జరిగినది తాడిపత్రి రిటైర్డ్ ఎంప్లాయిస్ అందరూ కలిసి జిల్లా పరిషత్ హై స్కూల్ నందు ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఒకటి రెండు మూడు బహుమతులు ఇవ్వడం జరిగినది డాక్టర్ సాయి సుమంత్ రెడ్డి గారు పాల్గొని పిల్లలకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ సిహెచ్ జుబేదాఫిమేల్ సూపర్వైజర్ శోభారాణి మేల్ సూపర్వైజర్ రాంప్రసాద్ గౌడ్ మేల్ హెల్త్ అసిస్టెంట్లు ఏఎన్ఎంలు ఎం.ఎల్.హెచ్.పి లు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

# ఆశా వర్కర్ల కనీస వేతనం26 వేలు పెంపు చేయాలని డిమాండ్

**ఆదోని** ఆశా వర్కర్లు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ నేడు జరుగు సమ్మెలో ఆశాలు మెడికల్ ఆఫీసర్లకు సమ్మె నోటీసులు ఇచ్చిన సిఐటియు నాయకులు మరియు ఆశ వర్కర్లు దేశవ్యాప్తంగా కార్మిక ఉద్యోగ సంఘాలు లేబర్ కోడ్లు రద్దు చేయాలని, కనీసం వేతనం 26 ఇవ్వాలని జరుగుతున్న దేశవ్యాప్త సమ్మెలో ఆశా వర్కర్లు పెద్ద ఎత్తున పాల్గొనాలని నాయకులు కోరారు ఈరోజు పెద్ద తుంబలం, పెద్ద హరివాణం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్లకు సమ్మె నోటీసులు ఆశా వర్కర్లతో కలిసి సిఐటియు, ఆశ వర్కర్ల నాయకులు అందజేశారు ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి బి వీరారెడ్డి, ఆశా వర్కర్ల యూనియన్ నాయకులు లతా, లావణ్య, రాజేశ్వరి, సుకన్య లు మాట్లాడుతూ ఆశ వర్కర్లకు



కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలని గత ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలను అమలు చేయాలని ఈఎస్ఐ పిఎస్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ ఆశా వర్కర్లు దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మెలో పాల్గొంటున్నట్లు వారు తెలిపారు బాలింతలు గర్భిణీ స్త్రీల ఆరోగ్యాలు కాపాడుతూ దగ్గర ఉండి చూసుకుంటూ వారి ఆలనా పాలనా ఆరోగ్యాలను కాపాడుతున్న ఆశాలను ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకునే పరిస్థితి లేదని కనీసం ఆరోగ్యం బాగా లేకపోయినా విధులు నిర్వహించాలని ఒత్తిడితో పని చేయవలసి వస్తుందని వారు తెలిపారు ఇటువంటి ఆశాలకు ఉద్యోగ భద్రత కల్పించి కనీస వేతనాలు ఇవ్వాలని రేపు జరిగే సమ్మెలో పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని తెలిపారు కార్యక్రమంలో ఆశాలు విశాలాక్షి, నరసమ్మ లక్ష్మి,, నసీమా, నాగేంద్రమ్మ, పుష్పవతి, మల్లేశ్వరి, శాంతి తదితరులు హాజరయ్యారు

# ఆపరేషన్ క్యాంపస్ సేఫ్ జోన్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం

**కర్నూలు** విద్యాసంస్థల వద్ద 100 గజాల పరిధిలలో పొగాకు ఉత్పత్తుల అమ్మకం నిషేధంసురక్షితమైన వాతావరణాన్ని కల్పించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం.జిల్లా వ్యాప్తంగా ఉన్న పాఠశాలలు, కళాశాలలు, విద్యా సంస్థల వద్ద 100 గజాల దూరంలో సిగరెట్ మరియు పొగాకు సంబంధిత పదార్థాలు అమ్మడం నిషేధించడమైనదని, ఆపరేషన్ క్యాంపస్ సేఫ్ జోన్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించాలని జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు పోలీసు అధికారులకు తెలిపారు.ఈ సంధర్భంగా మంగళవారం పోలీసు అధికారులు తమ పరిధులలోని ఆయా పాఠశాలు, కళాశాల, విద్యా సంస్థలను సందర్శించి 100 గజాలలోపు టీ షాపులు, పాన్ షాపులు, కిరాణం షాపులలో సిగరెట్లు, ఖైనీ, గుట్కా వంటి పొగాకు ఉత్పత్తులు అమ్మడం నిషేధమని షాప్ నిర్వాహకులకు



తెలిపారు. విద్యాసంస్థల వద్ద పొగాకు ఉత్పత్తుల ను విక్రయించే షాపుల యజమానులకు (సిగరెట్లు మరియు ఇతర పొగాకు ఉత్పత్తుల చట్టం), COTPA యాక్టు ప్రకారం జరిమానాలు విధించారు.సురక్షితమైన వాతావరణాన్ని కల్పించడానికి ఉద్దేశించిన కార్యక్రమమని పోలీసు అధికారులు తెలిపారు. యువత భవిష్యత్‌ని కాపాడేందుకు ఈ తరహా నిషేధిత పదార్థాల వినియోగాన్ని నిరోధించాల్సిన అవసరం ఉందని పోలీసు అధికారులు తెలిపారు.నిబంధనలు ఉల్లంఘించి యువతను పాడు చేసే మత్తు పదార్థాలు , అక్రమంగా పొగాకు ఉత్పత్తులు, గుట్కా నిల్వలు కలిగి ఉండి విక్రయాలు జరిపినా COPTA చట్టం ప్రకారం ఆ షాపులను సీజ్ చేసి , షాపు యజమానులపై కేసులు నమోదు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలోని సిఐలు, ఎస్ఐలు, ఈగల్ టీం సిబ్బంది పాల్గొన్నారు

# ఏజెన్సీ చట్టాలు అమల్లో ఎందుకు నిర్లక్ష్యం అక్రమ కట్టడాలను కూలిస్తేనే నాన్ ట్రైబల్ వలసలు ఆగుతాయి

**కోయ అంకంపాలెం :**మంగళవారం నాడు ఆదివాసి సంక్షేమ పరిషత్ (274/16) ఆధ్వర్యంలో బుట్టాయి గూడెం మండలం కోయ అంకంపాలెం గ్రామంలో ఆదివాసు లతో నిర్వహించిన ఆదివాసి చట్టాల అవగాహన సభ సమావేశంలో హాజరైన ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుంజా శ్రీను మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఆదివాసులు కల్పించిన ఏజెన్సీ చట్టాల అమలు విషయంలో ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న అధికారులు నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుందని దీని మూలాన్ని ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసులు అన్ని రకాల నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం పరిచారు. ఏజెన్సీలో (1/70) చట్టం పగడ్బందీగా అమలు నోచుకోని కేవలం అధికారులు తీరు వలన పేపర్ చట్టం గా మిగిలి పోయిందని దీని మూలాన మైదాన ప్రాంతాల నుంచి నాన్ ట్రైబల్ విచ్చలవిడిగా ఏజెన్సీ ప్రాంతాల్లోకి వలసలు వచ్చి ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా స్థిర నివాసాలు వ్యాపార సముదాయాలు ఏర్పాటు చేసుకుని ఆదివాసులకు వ్యాపారాలు ఉపాధి ఉద్యోగ ఫలాలు దక్కకుండా చేస్తున్నారని అని అంతటి కారణం ఇక్కడే పని చేస్తున్నటువంటి అధికారులు నిర్లక్ష్యమే అని విమర్శించారు. స్వాతంత్రం వచ్చిన తర్వాత నుంచి ఇప్పటివరకు రాజ్యాంగ చట్టాలకు విరుద్ధంగా ఏజెన్సీ ప్రాంతంలోకి నాన్ డ్రైవర్ విపరీతంగా వలసలు వచ్చి ఏజెన్సీ మండలాల కేంద్రాలను ఆక్రమించుకొని వ్యాపార సముదాయాలుగా మార్చుకున్నారని ఆ ప్రాంతాల్లో ఆదివాసులకు కొట్టు పెట్టుకోవడానికి కూడా జాగా దొరకడం లేదని ఆవేదన



వ్యక్తపరిచారు (1905) లో అమల్లోకి వచ్చిన పంచాయతీరాజ్ మరియు రోలర్ డెవలప్మెంట్ జీవో. 188. నిబంధనలకు ప్రకారం భూ అక్రమాలు ఎక్కడ జరిగిన తక్షణమే నోటీసులు ఇచ్చి తొలగించాలని ఉన్నప్పటికీ వాటిని అమలు చేయడంలో అధికారులు విఫలమవుతున్నారని. అంతేకాక ఐదవ షెడ్యూల్ భూభాగం ఆదివాసులు ప్రత్యక్ష రక్షణ భూభాగం అని ఇక్కడ చట్టాలు అందరికీ సమానం కాదని ఇది కేవలం ఆదివాసుల రక్షణ భూభాగమని మైదానం ప్రాంతాల నుంచి వచ్చిన నాన్ ట్రైబల్స్ వలసలు నిషేధమని తెలియజేశారు. అంతేకాక ఏజెన్సీ ప్రాంతంలో. 1/70 చట్టం ప్రకారం నాన్ డ్రైవర్లు ఏ రకమైన స్థిర. చరాస్తుల బదలాయింపులు క్రయ విక్రయాలలో జరపడం కూడా నిషేధమని కానీ ఏజెన్సీలో ప్రాంతాల్లో ఉన్న పంచాయతీరాజ్ డెవలప్మెంట్ ఏజెన్సీ ఐటిడి ఏ అధికారులు నిర్లక్ష్య ధరణి వలన ఏజెన్సీ చట్టాలు కూడా మీరు గారు పోతున్నాయని దీంతో దీంతో ఆదివాసి సంస్కృతి అనుచరించిపోవడమే కాక నాన్ డ్రైవర్ జనాభా పెరుగుతుంది ఆదివాసులు జనాభా తగ్గుతుందని ఇది ఆదివాసుల కి మహా ప్రధానమని ఆవేదన వ్యక్తపరిచారు. ఆదివాసులు తమ ఉనికి కోసం రాజ్యంగా హక్కులు సాధన కోసం తరాల భవిష్యత్తు కోసం రాజకీయ పార్టీలు కాకతీయ ఆదాయవైశ్యుల సంక్షేమ పరిషత్ చేస్తున్న దశల వారి ఉద్యమానికి కలిసి రావాలని ఈ సందర్భంగా ఆదివాసులు పిలుపునిచ్చారు. ఏజెన్సీ ప్రాంతాల్లో మొత్తం నాన్ డ్రైవర్ అక్రమాలలో తొలగించే వరకు ఆదివాసి సంక్షేమ పరిషత్ ఉద్యమం ఆయన ప్రభుత్వానికి రచించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్తు ఏలూరు జిల్లా ప్రధాన నాయకులు కోసం శ్రీను. తెల్లం శ్రీనివాసరావు.కురుస ముక్కమ్మ. తెల్ల మంగమ్మ. మోడియం రాములు. కట్టం బొజ్జమ్మ. కోటం దేవి. తెల్లం సూరిబాబు. మోసం కన్నప్ప రాజు. తెల్ల నాగర్జున. మరియు ఆదివాసులు తదితరులు పాల్గొన్నారు. కుంజ శ్రీను ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆంధ్ర ప్రదేశ్.

# జాతీయ రహదారి అభివృద్ధి పనులను పరిశీలించిన మంత్రి బి సి జనార్దన్ రెడ్డి

**శ్రీశైలం** శ్రీశైలం సమీపం లో డోర్నాల – తోకపల్లి (కుంట) మధ్య జరుగుతున్న NH 765 రహదారి అభివృద్ధి పనులను ప్రత్యక్షంగా పర్యవేక్షించాను. ఈ సందర్భంగా హైవే రహదారి అభివృద్ధి పనులకు సంబంధించి నాణ్యతా ప్రమాణాలను పరిశీలించాను. భూసేకరణలో జాప్యం కారణంగా రహదారి అభివృద్ధి పనుల్లో జాప్యం



జరుగుతున్న నేపథ్యంలో త్వరితగతిన భూసేకరణ పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసాను.త్వరలోనే సమీక్షా సమావేశం నిర్వహించి NH 765 రహదారి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషి చేస్తాను

# భౌతిక శాస్త్రంలో డాక్టర్ సి.కళ్యాణికి పీహెచ్ డీ



**పటాన్ చెరు :**హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, భౌతిక శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని సి.కళ్యాణి డాక్టరేట్ కు అర్హత సాధించారు. అల్యూమినియం, మాంగనీస్ డోప్డ్ జింక్ ఆక్సైడ్ నానోపార్టికల్స్ యొక్క నిర్మాణ, విద్యుద్వాహక, విద్యుత్, ఆప్టికల్ లక్షణాలపై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ భౌతిక శాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్లు డాక్టర్ ఐ.వీ.సుబ్బారెడ్డి, డాక్టర్ మిస్సక్ స్వరూప్ రాజ్ మంగళవారం ఈ విషయాన్ని వెల్లడించారు. కో-ప్రెసిపిటేషన్ టెక్నిక్ ఉపయోగించి స్వచ్ఛమైన, డోప్డ్ జింక్ ఆక్సైడ్ నానోపార్టికల్స్ ను సంశ్లేషణ చేయడంపై ఆమె అధ్యయనం దృష్టి సారించిందన్నారు. అల్యూమినియం, మాంగనీసుతో డోప్డ్ జింక్ ఆక్సైడ్ డోపింగ్ ద్వారా నిర్మాణ, విద్యుత్, డైఎలెక్ట్రిక్, ఆప్టికల్ లక్షణాలను గణనీయంగా ప్రభావితం చేసిందని పరిశోధన వెల్లడించినట్టు తెలిపారు. ఈ పరిశోధనలు ఆప్టోఎలక్ట్రానిక్స్, డైఎలెక్ట్రిక్ పరికరాలు, సెన్సార్లు, స్పింట్రోనిక్స్, ఉత్ప్రేరకం, బయోమెడికల్ టెక్నాలజీలలో సంభావ్య అనువర్తనాలను తెరుస్తాయని వివరించారు. డాక్టర్ కళ్యాణి సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, భౌతిక శాస్త్ర విభాగాధిపతి ప్రొఫెసర్ టి.విశ్వం, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు పేర్కొన్నారు.

# సిగాచి పరిశ్రమను సందర్శించిన ఎన్డీఎంఏ బృందం

**- సిగాచి పరిశ్రమ ప్రమాద స్థలాన్ని నిశితంగా అధ్యయనం చేసిన ఎన్.డి.ఎం.ఏ కేంద్ర బృందం**





**పటాన్ చెరు :**ఇటీవల భారీ ప్రమాదం జరిగిన పాశమైలారం పారిశ్రామిక వాడలోని సిగాచి ఫార్మా కంపెనీని మంగళవారం జాతీయ విపత్తు నివారణ సంస్థ బృందం సభ్యులు సందర్శించారు. ఈ సందర్భంగా ఎన్డిఎంఏ కేంద్ర బృందం కమిటీ సభ్యులు, సిగాచి పరిశ్రమలో ప్రమాదం జరగడానికి గల కారణాలపై నిశితంగా అధ్యయనం చేశారు. పరిశ్రమలో జరిగిన భారీ ప్రమాదానికి గలకారణాలుఅధ్యయనం చేయడంతో పాటు ఇలాంటి సంఘటనలు పరిశ్రమలలో పునరావృతం కాకుండా చేపట్టాల్సిన చర్యలపై కేంద్ర ప్రభుత్వం నిర్వహణ సంస్థ కమిటీ సభ్యులు సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సంఘటన జరిగిన తీరును బృందం సభ్యులకు వివరించారు. ప్రమాదం జరిగిన తర్వాత చేపట్టిన సహాయక చర్యలను కమిటీ సభ్యులకు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, పరిశ్రమల శాఖ, అగ్నిమాపక శాఖ,కార్మిక శాఖ, పోలీసు, రెవెన్యూశాఖల అధికారులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేసినజైభీమ్ రావ్ భారత్ పార్టీ సమన్వయకర్త రామప్ప నాయక్

**అనంతపురం**
కూడేరు మండలం ముద్దలాపురం గ్రామ పంచాయతీ నందు ఎంపీ యుపిఎస్ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు జైభీమ్ రావ్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త మంగళ వారం నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. జైభీమ్ రావ్ భారత్ పార్టీ వ్యవస్థాపకులు జడ శ్రవణ్ కుమార్ ఆదేశాల మేరకు నోటు పుస్తకాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జైభీమ్ రావ్ భారత్ పార్టీ రాప్తాడు నారాయణ మరియు ముద్దులపురం గవర్నమెంట్ స్కూల్ టీచర్ తదితరులు పాల్గొన్నారు



# అందుకే 400 వద్దనుకున్నా.. సౌతాఫ్రికా కెప్టెన్ సంచలన వ్యాఖ్యలు

టెస్టుల్లో ఆడాలనేది చాలా మంది క్రికెటర్ల కల. ఒకవేళ అరంగేట్ర అవకాశం వస్తే అదరగొట్టాలని చూస్తారు. బ్యాటర్లైతే సెంచరీలతో చెలరేగాలని చూస్తారు. డబుల్ సెంచరీ కొడితే వారి ఆనందానికి హద్దులుండవు. ట్రిపుల్ సెంచరీ మార్క్‌ను అందుకుంటే కెరీర్ కంప్లీట్ అయినట్లు భావిస్తారు. ఇక క్వాట్రపుల్ సెంచరీ (400) చేస్తే ఎప్పటికీ చరిత్రలో నిలిచిపోతారు. అయితే సుదీర్ఘ ఫార్మాట్‌లో కేవలం వెస్టిండీస్ దిగ్గజం బ్రియాన్ లారా మాత్రమే ఈ ఫీట్ సాధించాడు. ఎంతో మంది స్టార్ బ్యాటర్లు దీన్ని తిరగరాయాలని అనుకున్నా దరిదాపుల్లోకి కూడా రాలేకపోయారు. అయితే సౌతాఫ్రికా సారథి వియాన్ ముల్డర్ మాత్రం 400 కొట్టే అవకాశం ఉన్నా వద్దనుకున్నాడు. అతడు ఎందుకిలా చేశాడో ఇప్పుడు చూద్దాం..అందుకే డిక్లరేషన్..'ఇది చాలా స్పెషల్ ఇన్నింగ్స్. నిజం చెప్పాలంటే నేను డబుల్ సెంచరీ కొడతానని కూడా ఎప్పుడూ అనుకోలేదు. నాకు అలాంటి డ్రీమ్స్ కూడా లేవు. అలాంటిది ఏకంగా ట్రిపుల్ సెంచరీ బాదడం చాలా సంతోషంగా ఉంది. ఈ నాక్ ద్వారా నా జట్టుకు చాలా ప్రయోజనం చేకూరింది. మ్యాచ్‌ను గెలిచే స్థితికి చేరుకున్నాం. సౌతాఫ్రికా ఆడటం మొదలు పెట్టిన కొత్తలో ఈ స్థాయిలో రాణిస్తానని అనుకోలేదు. అయితే సీనియర్ల నుంచి చాలా విషయాలు నేర్చుకొని నన్ను నేను ఎంతో మలచుకున్నా. దిగ్గజం బ్రియాన్ లారా కోసమే నేను 400 వద్దనుకున్నా. ఆయన రికార్డు చాలా ప్రత్యేకం. అది ఎప్పటికీ అలాగే ఉండిపోవాలి. అందుకే నేను ఇన్నింగ్స్ డిక్లేర్ చేసేశా' అని ముల్డర్ రివీల్ చేశాడు.కోచ్‌తో మాట్లాడి..కోచ్ షుక్రీ కోన్రాడ్‌తో మాట్లాడానని.. ఆ తర్వాతే 400 వద్దనుకున్నానని ముల్డర్ బయటపెట్టాడు. లారా పేరు మీదే ఆ రికార్డు ఉండాలని, అదే సరైనదని తాను భావించానని తెలిపాడు. కాగా, జింబాబ్వేతో మ్యాచ్‌లో 367 పరుగుల వద్ద



ఉన్నప్పుడు ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేశాడు ముల్డర్. 400 కొట్టే చాన్స్ ఉన్నా లారా రికార్డును టచ్ చేయొద్దనే ఉద్దేశంతో వెనక్కి తగ్గాడు. దీంతో అతడిపై క్రికెట్ ప్రపంచం ప్రశంసల వర్షం కురిపిస్తోంది. దిగ్గజాలకు గౌరవం ఇచ్చే ఇలాంటి క్రికెటర్లు చాలా అరుదని.. నువ్వు మా మనసులు గెలిచావ్ అంటూ సౌతాఫ్రికా సారథిని మెచ్చుకుంటున్నా రు. కాగా, ఈ మ్యాచ్‌లో తొలి ఇన్నింగ్స్‌లో 625 పరుగుల వద్ద ఇన్నింగ్స్ డిక్లేర్ చేసింది ప్రొటీస్. ఆ తర్వాత బ్యాటింగ్‌కు దిగిన జింబాబ్వే 170 పరుగులకు ఆలౌట్ అయింది. అనంతరం ఫాలో ఆన్‌కు దిగిన ఆ జట్టు రెండో రోజు ఆట ముగిసేసరికి వికెట్ నష్టానికి 51 పరుగులతో ఉంది.

# వింబుల్డన్‌లో ఒత్తిడి.. ఇండో‌పాక్ మ్యాచ్ లాంటిది : విరాట్ కోహ్లీ





లండన్: క్రికెట్‌తో పోలిస్తే వింబుల్డన్ సెంటర్ కోర్టులోనే ఒత్తిడి ఎక్కువగా ఉంటుందని టీమిండియా క్రికెటర్ విరాట్ కోహ్లీ అన్నారు. వింబుల్డన్ టెన్నిస్ టోర్నీలో భాగంగా జరిగిన జకోవిచ్ వర్సెస్ అలెక్స్ డి మినార్ మ్యాచ్‌ను కోహ్లీ తిలకించాడు. అయితే ఆ సమయంలో మాజీ టెన్నిస్ ప్లేయర్, కామెంటేటర్ విజయ్ అమృత్‌రాజ్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో కోహ్లీ మాట్లాడారు. కిక్కిరిసిన స్టేడియంలో క్రికెట్ ఆడడం కన్నా.. వింబుల్డన్‌లోని సెంటర్ కోర్టులో టెన్నిస్ మ్యాచ్ ఆడడమే తీవ్ర వత్తిడిని కలిగిస్తుందని కోహ్లీ అభిప్రాయపడ్డాడు. కేవలం ఇండియా, పాకిస్తాన్ క్రికెట్ మ్యాచ్‌లో ఉండే వత్తిడి మాత్రమే వింబుల్డన్ మ్యాచ్‌లతో పోల్చవచ్చు అన్నారు.ప్రేక్షకులతో నిండిపోయిన స్టేడియంలో ఆడడం వత్తిడితో కూడుకున్నదే అని, కానీ వింబుల్డన్ సెంటర్ కోర్టులో ఆడితే ఆ వత్తిడి మరోలా ఉంటుందని కోహ్లీ చెప్పాడు. ఎందుకంటే టెన్నిస్ కోర్టులో ప్రేక్షకులు మరీ దగ్గరగా కూర్చుంటారని చెప్పారు. క్రికెట్‌లో మేం బ్యాటింగ్ చేస్తున్నప్పుడు ప్రేక్షకులు చాలా దూరంగా ఉంటారని, వాళ్ల కామెంట్లు మనకు వినబడవు. కేవలం బౌండరీ వద్ద ఫీల్డింగ్ చేస్తున్నప్పుడు మాత్రమే ప్రేక్షకుల అరుపులు వినిపిస్తాయన్నారు. అక్కడ వ్యక్తిగత స్కిల్‌తో పెద్ద ఆటపై ప్రభావం ఏమీ ఉండదన్నారు.కానీ టెన్నిస్‌లో మాత్రం టెన్షన్ అంతా లైన్ మీదే ఆధారపడి ఉంటుందని కోహ్లీ అన్నాడు. బేస్ లైన్‌కు కాస్త అటు ఇటు పడినా ఫలితం మరోలా ఉంటుందన్నారు. టెన్నిస్‌లో ఆటగాళ్లకు వత్తిడి ఎక్కువగా ఉంటుందన్నాడు. ఇక సెంటర్ కోర్టులో ఆడే మ్యాచ్‌లకు ఆ ప్రెజర్ మరీ అధికంగా ఉంటుందన్నారు. ఆ అంశంలో టెన్నిస్ ఆటగాళ్ల పట్ల అమితమైన గౌరవం ఉందన్నాడు. వరల్డ్‌కప్‌లోని ఇండోపాక్ మ్యాచ్‌లు, లేదా సెమీస్, ఫైనల్ మ్యాచుల్లో మాత్రమే తీవ్ర వత్తిడి ఉంటుందని, కానీ టెన్నిస్‌లో క్వార్టర్స్ నుంచే ఆ ఫీల్ ఉంటుందన్నారు.

# మొబైల్ చార్జీలకు రెక్కలు?



న్యూఢిల్లీ, మొబైల్ ఫోన్ వినియోగదారులకు మరోసారి చార్జీల మోత మోగనున్నది. ఎకనామిక్ టైమ్స్ (ఈటీ) టెలికం నివేదిక ప్రకారం.. దేశీయ టెలికం కంపెనీలైన భారతీ ఎయిర్‌టెల్, రిలయన్స్ జియో, వొడాఫోన్ ఐడియాలు ఈ ఏడాది ఆఖరుకల్లా ప్లాన్ ధరల్ని 10 నుంచి 12 శాతం పెంచాలని యోచిస్తున్నట్లు తెలుస్తున్నది. ఇదే జరిగితే కస్టమర్లపై చార్జీల భారం ఆయా ప్లాన్లు, వాటి కాలపరిమితి, రోజువారీ డాటానుబట్టి గరిష్ఠంగా రూ.500 వరకు పడటం ఖాయం.నాడు 23% వరకు..ఏడాది క్రితం జూలైలోనే భారతీయ టెలికం సంస్థలు తమ మొబైల్ ఫోన్ ప్లాన్ల ధరల్ని 11 నుంచి 23 శాతం వరకు పెంచాయి. దీంతో ప్లాన్ వ్యవధి, దాని డాటా, ఇతరత్రా ఆఫర్లనుబట్టి గరిష్ఠంగా రూ.900 వరకు ధరలు పెరగడం గమనార్హం. నిజానికి పాపులర్ ప్లాన్ల ధరలు ఇప్పటికే రూ.200కుపైగా పెరగడంతో మొబైల్ ఫోన్ యూజర్లు ఇబ్బందులు పడుతున్న పరిస్థితి. ఈ క్రమంలో మళ్లీ భారీ ఎత్తున చార్జీల పెంపునకు వీలుందన్న వార్తలు.. కస్టమర్లకు గుబులు పుట్టిస్తున్నాయి. సహజంగా మార్కెట్‌లో 3 నెలల ప్లాన్లు ఎక్కువగా అమ్ముడుపోతాయి. అటు, ఇతరత్రా ఆఫర్లనుబట్టిచూస్తే డిసెంబర్‌కల్లా వాటి ధరలు ఇంకో రూ.70-85 మేర పెరిగే వీలున్నది.పెరిగిన యాక్టివ్ సబ్‌స్క్రైబర్లుఈ ఏడాది మే నెలలో టెలికం సంస్థల యాక్టివ్ సబ్‌స్క్రైబర్లు భారీగా పెరిగారు. ఈ నేపథ్యంలోనే రిచార్జ్ ధరల్ని టెల్కోలు పెంచాలని భావిస్తున్నట్టు మార్కెట్ నిపుణులు విశ్లేషిస్తున్నారు. అయితే ధరలు పెంచితే మరో టెలికం నెట్‌వర్క్‌లోకి తమ వినియోగదారులు వెళ్లకుండా టెలికం సంస్థలు ఓ నిర్దిష్ట విధానంపైనా దృష్టి పెడుతున్నాయి. ఈ క్రమంలోనే ఆయా ప్లాన్లపై ఆకర్షణీయ ఆఫర్లు వచ్చే వీలుందని ఇండస్ట్రీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. నిజానికి కస్టమర్లు ఒక సంస్థ నుంచి మరో సంస్థకు వెళ్లిపోతుంటే కంపెనీలు చార్జీల పెంపునకు వెనుకాడుతాయి. అలాకాకుండా ఒకే సంస్థలో కొనసాగుతు న్నట్టైతే ధరల మోతకు సాహసిస్తాయి. ఇప్పుడదే వాతావరణం పరిశ్రమలో కనిపిస్తున్నదన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కాగా, ప్రస్తుతం దేశంలో 100 కోట్లకుపైగానే టెలికం వినియోగదారులున్నట్టు చెప్తున్నాయి

# బీహార్ టు బర్మింగ్‌హామ్



పేస్‌తో ప్రపంచ మేటి బ్యాటర్లగా వెలుగొందుతున్న రూట్‌తో పాటు పలువురు ఇంగ్లండ్ బ్యాటర్ల వికెట్లు తీసి ఔరా అనిపించుకున్నాడు.ఆకాశ్ కెరీర్‌ను ఓసారి పరిశీలిస్తే.. బర్మింగ్‌హామ్‌కు ముందు బర్మింగ్‌హామ్ తర్వాత అన్నట్లు ఉంటుంది. 58 ఏండ్ల తర్వాత బర్మింగ్‌హామ్‌లో టీమ్‌ఇండియా బోణీ కొట్టడంలో ఈ బీహారీ బాబుదే కీలక భూమిక. ఇంగ్లండ్ గడ్డపై చేతన్‌శర్మ తర్వాత టెస్టుల్లో 10 వికెట్లు తీసిన రెండో భారత బౌలర్‌గా నిలిచిన ఆకాశ్ క్రికెట్ ప్రస్థానం ఒడిదొడుకుల పయనం. అసలు క్రికెట్ అంటేనే పెద్దగా పరిచయం లేని బీహార్‌లోని దెహ్రిలో డిసెంబర్ 15, 1996లో ఆకాశ్ జన్మించాడు. రెక్కాడితే డొక్కాడని కుటుంబం నుంచి వచ్చిన ఆకాశ్‌కు క్రికెట్ అంటే ఎనలేని ఇష్టం. 2011వన్డే ప్రపంచకప్‌లో మహేంద్రసింగ్ ధోనీ విన్నింగ్ సిక్స్ చూసి క్రికెట్‌పై మరింత మక్కువ పెంచుకున్న ఈ యువ క్రికెటర్‌కు తగిన ప్రోత్సాహం దొరకలేదు.ఏదైనా పనిచేస్తే గానీ రోజు గడవని స్థితిలో తండ్రి నుంచి ఎలాంటి మద్దతు లభించలేదు. కానీ అతడు ఆటపై మక్కువతో బీహార్ నుంచి పనికోసం బెంగాల్‌కు రావడం అతని క్రికెట్ కెరీర్‌కు నాందిపడింది. 2010లో దుర్గాపూర్‌కు వచ్చిన ఆకాశ్.. తన అంకుల్ సహాయంతో స్థానిక క్రికెట్ క్లబ్‌లో చేరాడు. అక్కడి నుంచి అంచలంచెలుగా ఎదుగుతున్న క్రమంలో రెండు నెలల వ్యవధిలో తండ్రితో పాటు సోదరున్ని కోల్పోవాల్సి వచ్చింది. సరైన వైద్య సౌకర్యాలు లేని కారణంగా ఆప్తులను కోల్పోయిన ఆకాశ్ మూడేండ్ల పాటు క్రికెట్‌కు పూర్తిగా దూరమయ్యాడు.ఆ తర్వాత కోల్‌కతాలో యునైటెడ్ క్లబ్ ద్వారా సీఏబీ సెకండ్ డివిజన్ లీగ్‌లో అరంగేట్రం చేశాడు. అక్కడి నుంచి బెంగాల్ అండర్-23 జట్టులోకి బుమ్రా గైర్హాజరీలో ఇంగ్లండ్‌తో వచ్చాడు. అనతికాలంలోనే బెంగాల్ మూడు ఫార్మాట్లలో కీలక బౌలర్‌గా ఎదిగాడు. 2019లో రంజీ రన్నరప్‌గా నిలిచిన బెంగాల్ జట్టులో ఆకాశ్ 35 వికెట్లతో సత్తాచాటాడు. ఇలా ఫార్మాట్ ఏదైనా బెంగాల్ తరఫున అదరగొడుతూ 2021 ఐపీఎల్ వేలంలో ఆర్‌సీబీతో చేరాడు. దేశవాళీలో ఆకాశ్ అద్భుత ప్రదర్శ నపరిగణనలోకి తీసుకున్న సెలెక్టర్లు జాతీయ జట్టులో అవకాశం కల్పించారు. 2024 ఫిబ్రవరిలో రాంచీ వేదికగా ఇంగ్లండ్‌తో మ్యాచ్ ద్వారా అత డు టెస్టుల్లో అరంగేట్రం చేశాడు. ఇప్పటి వరకు 8మ్యాచ్‌లాడిన ఈ 28 ఏండ్ల క్రికెటర్ 28.60 సగటుతో 25 వికెట్లు పడగొట్టాడు.

కృషి ఉంటే మనిషి రుషులవుతారు.. మహా పురుషులవుతారు' అని మహాకవి చెప్పిన మాటలు నిజం! ప్రతిభకు కులం, మతం, ప్రాంతం గీటురాయి కాదని మరోమారు నిరూపితమైంది. అభివృద్ధికి ఆమడదూరంలో ఉండే బీహార్ నుంచి ఓ క్రికెట్ సంచలనం ప్రపంచ దృష్టిని ఆకర్షించింది. బాహ్య ప్రపంచానికి దూరంగా ఉండే ఆ రాష్ట్రంలో మారుమూల గ్రామం నుంచి వచ్చిన ఓ తురుపుముక్క. బ్రిటిష్ గడ్డపై తళుక్కున మెరిసింది. గెలుపే ఎరుగని బర్మింగ్‌హామ్‌లో ఇంగ్లండ్ బ్యాటర్లను ఆ బీహార్ బుల్లెట్ గడగడలాడించింది. ఎన్నాళ్లుగానో దిగ్గజాలకు సాధ్యం కాని రికార్డును తన అద్భుత బౌలింగ్‌తో సాకారం చేసిన ఆ బౌలరే ఆకాశ్‌దీప్.నమస్తే తెలంగాణ క్రీడా విభాగం : ఆకాశ్‌దీప్ ప్రస్తుత భారత క్రికెట్‌లో ఓ సంచలనం! దిగ్గజ బౌలర్ బుమ్రా గైర్హాజరీలో ఇంగ్లండ్‌తో రెండో టెస్టులో చోటు దక్కించుకున్న ఈ బీహార్ కుర్రాడు వచ్చిన అవకాశాన్ని రెండు చేతులా ఒడిసిపట్టుకున్నాడు. హైదరాబాదీ స్పీడ్‌స్టర్ సిరాజ్ జతగా బర్మింగ్‌హామ్‌లో వికెట్ల వేట కొనసాగించాడు. నిర్జీవమైన పిచ్‌పై బంతిని ఇరువైపులా స్వింగ్ చేస్తూ ఇంగ్లండ్ బ్యాటర్లకు పట్టపగలు చుక్కలు చూపించాడు. వైవిధ్యమైన

# జీఎంఆర్ ఏరో టెక్నిక్‌తో ఆకాశ ఎయిర్ ఒప్పందం




హైదరాబాద్: జీఎంఆర్ ఏరో టెక్నిక్‌తో ఆకాశ ఎయిర్ ఒప్పందం కుదుర్చుకుంది. ఇందులో భాగంగా ఆకాశ ఎయిర్‌కు చెందిన బోయింగ్ 737 మ్యాక్స్ విమానాలకు బేస్ మెయింటెనెన్స్ సేవలను అందించనున్నట్టు మెయింటెనెన్స్, రిపేర్, ఓవర్‌హాలింగ్ (ఎంఆర్‌ఓ) సేవల సంస్థ జీఎంఆర్ ఏరో టెక్నిక్ వెల్లడించింది. మూడేళ్ల పాటు ఈ సేవలందించేందుకు గాను ఆకాశ ఎయిర్‌తో ఒప్పంద పత్రాలపై సంతకాలు చేసినట్లు జీఎంఆర్ ఏరో టెక్నిక్ తెలిపింది. హైదరాబాద్‌లోని జీఎంఆర్ ఏరోస్పేస్ అండ్ ఇండస్ట్రియల్ పార్క్‌లో ఉన్న తమ అత్యాధునిక ఎంఆర్‌ఓ కేంద్రంలో ఈ సేవలను అందించను న్నట్టు జీఎంఆర్ తెలిపింది. దేశంలోని ప్రముఖ విమానయాన సంస్థలకు విశ్వసనీయ భాగస్వామిగా పెరుగుతున్న తమ స్థానానికి ఇది దర్పణమని జీఎంఆర్ ఏరోటెక్నిక్ ప్రెసిడెంట్ అశోక్ గోపీనాథ్ అన్నారు. తమ సాంకేతిక పరిజ్ఞానం, నిర్వహణా సామర్థ్యం, కస్టమర్ ప్రధాన వైఖరికి ఇది ఒక పరీక్ష అని పేర్కొన్నారు. విమానాల భద్రత, విశ్వసనీయతకు అత్యున్నత ప్రాధాన్యం ఇస్తామని, జీఎంఆర్ ఏరోటెక్నిక్‌తో తమ భాగస్వామ్యం దీన్ని మరింత సుస్థిరం చేస్తుందని ఆకాశ ఎయిర్ సహ వ్యవస్థాపకుడు, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీస్ బెల్సన్ కొటినో అన్నారు. 2022లో ప్రారంభమైన ఆకాశ ఎయిర్ ప్రస్తుతం 23 దేశీయ, 5 అంతర్జాతీయ గమ్యాలకు సర్వీసులు నడుపుతోంది. లీప్-1బీ ఇంజన్లతో కూడిన 226 బోయింగ్ 737 మ్యాక్స్ విమానాలకు ఆర్డర్లు జారీ చేసింది.


# స్వల్ప లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు.. 270 పాయింట్లు పెరిగిన సెన్సెక్స్..

ఎ దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం లాభాల్లో ముగిశాయి. యూఎస్ సుంకాల ఉద్రిక్తతలు సెంటిమెంట్‌పై ప్రభావం చూపడంతో మార్కెట్లు నిదానంగా కదలాడాయి. భారత్-యూఎస్ వాణిజ్య చర్చలు నిలిచిన నేపథ్యంలో పెట్టుబడిదారులు అప్రమత్తంగా వ్యవహరించారు. మార్కెట్లు ఉదయం నష్టాల్లో మొదలైనా.. చివరి సెషన్‌లో కోలుకోవడంతో లాభాల్లో ముగిశాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 83,387.03 పాయింట్ల వద్ద నష్టాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 83,320.95 పాయింట్ల కనిష్టానికి చేరిన సెన్సెక్స్.. గరిష్ఠంగా 83,812.31 పాయింట్లకు పెరిగింది.చివరకు 270.01 పాయింట్ల లాభంతో 83,712.51 వద్ద స్థిరపడింది. మరో వైపు నిఫ్టీ సైతం



61.20 పెరిగి 25,522.50 వద్ద ముగిసింది. ట్రేడింగ్‌లో దాదాపు 1,889 షేర్లు లాభాల్లో కొనసాగగా.. 1,990 షేర్లు నష్టాల్లో ముగిశాయి. విస్తృత మార్కెట్లు స్వల్పంగా నష్టపోయాయి. ప్రైవేట్ బ్యాంకింగ్ స్టాక్‌ల లాభాలతో బ్యాంక్ నిఫ్టీ ఇండెక్స్ దాదాపు 60 బేసిస్ పాయింట్లు లాభపడింది. ఐటీ, రియాలిటీ, మీడియా సూచీలు లాభాలను నమోదు చేశాయి. మరోవైపు, ఫార్మా, పబ్లిక్ బ్యాంకింగ్, ఎఫ్ఎంసీజీ స్టాక్‌లు పడిపోయాయి.

# ఈ రెండు రోజులు భారీ డిస్కౌంట్లు




డి-మార్ట్.. కిరాణా సామాగ్రి నుండి బట్టల వరకు ప్రతిదీ ఒకే పైకప్పు కింద అందిస్తుంది. ఇక్కడ అన్ని వస్తువులు %వీశా% కంటే తక్కువ ధరలకు లభిస్తాయి. అత్యధిక మంది గృహిణులు డి-మార్ట్ నుండి కొనడానికి ఇదే కారణం. అయితే, %ఆమీఖ్% లో వస్తువుల ధరలు ప్రతిరోజూ ఒకేలా ఉంటాయని చాలా మంది అనుకుంటారు. కానీ ఇది నిజం కాదు. డిస్కౌంట్లు ఉత్పత్తిని బట్టి రోజురోజుకూ మారుతూ ఉంటాయి. కొనుగోలు చేసే ముందు ఏ వస్తువు ఏ రోజున అత్యల్ప ధరకు లభిస్తుందో తెలుసుకోవడం ముఖ్యం.ఈ డి-మార్ట్‌లో కిరాణా సామాగ్రి, సుగంధ ద్రవ్యాలు, బట్టలు, గృహోపకరణాలు సహా ప్రతిదీ ఒకే చోట అందుబాటులో లభిస్తాయి. ఈ వస్తువులలో చాలా వరకు కంటే తక్కువ ధరలకు అమ్ముడవుతాయి. కొన్నిసార్లు, ఇక్కడ కొన్ని రకాల ఉత్పత్తులను చాలా తక్కువ ధరలకు అందిస్తారు. వస్తువులను వాటి అసలు సగం ధరకే ఇక్కడ కొనుగోలు చేయవచ్చు. తరచుగా ఒకటి కొనండి-ఒకటి ఉచితంగా పొందండి (బైవన్ గెట్ వన్) ఆఫర్‌లను అందిస్తుంది. ఇలాంటి ఆఫర్ల ద్వారా కస్టమర్‌లు ఒకదాని ధరకు రెండు వస్తువులను పొందవచ్చు.డి-మార్ట్‌లో షాపింగ్ చేయడానికి చాలా మంది ఇష్టపడతారు. బడ్జెట్‌కు అనుకూలమైన ధరలకు ఇక్కడ అధిక-నాణ్యత వస్తువులు అందుబాటులో ఉండటం దీనికి కారణం. అయితే, ఇక్కడ ఏ రోజుల్లో ఉత్తమ డీల్స్ లభిస్తాయో అందరికీ తెలియదు. తన కస్టమర్ల కోసం ఎంపిక చేసిన రోజులలో ప్రత్యేక అమ్మకాలను నిర్వహిస్తుంది. వారాంతపు అమ్మకాలు (శుక్రవారం నుండి ఆదివారం వరకు) అంటే వారాంతంలో కిరాణా సామాగ్రి, దుస్తులు, చర్మ సంరక్షణ వస్తువులపై గొప్ప తగ్గింపులు అందుబాటులో ఉంటాయి.

న్యూస్-9
సామాజిక అవసరం....సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# రెండేండ్లుగా నాకు 'కూలీ' తప్ప వేరే ఏ ఆలోచన లేదు : లోకేశ్ కనగరాజ్



సూపర్ స్టార్ రజినీకాంత్ కథానాయకుడిగా, లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం కూలీ (%జశీశ్రీఅవ%). పాన్ ఇండియా సినిమాగా తెరకెక్కుతున్న ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్న విషయం తెలిసిందే. యాక్షన్ థ్రిల్లర్‌గా రాబోతున్న ఈ చిత్రం 2025 ఆగస్టు 14న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. అయితే ఈ సినిమా విడుదల తేదీ దగ్గరపడటంతో ప్రమోషన్స్‌లో పాల్గొంటున్నాడు దర్శకుడు లోకేష్. ఇందులో భాగంగా తాను రెండేండ్లుగా 'కూలీ' తప్ప వేరే ఆలోచన పెట్టుకోలేదని తెలిపాడు.గత రెండు సంవత్సరాలుగా 'కూలీ' తప్ప తనకు వేరే ఏ ఆలోచన లేదని తెలిపారు. తన స్నేహితులు, కుటుంబం, వ్యక్తిగత జీవితాన్ని పూర్తిగా పక్కనపెట్టి, కేవలం ఈ సినిమా కోసమే అంకితభావంతో పనిచేశానని చెప్పుకోచ్చాడు. ఈ సినిమాపై ఎటువంటి ప్రభావం పడకూడదన్న ఉద్దేశ్యంతో రెండు పుట్టినరోజులు కూడా జరుపుకోలేదని, సోషల్ మీడియాకు కూడా పూర్తిగా దూరంగా ఉన్నానని లోకేశ్ వెల్లడించారు. గతంలో విజయ్ హీరోగా వచ్చిన 'లియో' సినిమాను వేగంగా పూర్తి చేయాలన్న తొందరలో కొన్ని విషయాలను పట్టించుకోలేదని, అలాంటి తప్పు మళ్లీ 'కూలీ'తో జరగకూడదని తాను చాలా జాగ్రత్త పడ్డానని లోకేశ్ కనగరాజ్ తెలిపారు. ఈ చిత్రంలో రజనీకాంత్ 'కూలీ నంబర్ 1421'గా దేవా అనే పవర్ఫుల్ పాత్రలో కనిపించనున్నారు. శృతి హాసన్, ఉపేంద్ర, సౌబిన్ షాహిర్, సత్యరాజ్, నాగార్జున, ఆమిర్ ఖాన్ వంటి ప్రముఖులు ఇతర ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. పూజా హెగ్డే ఒక ఐటమ్ సాంగ్‌లో ఊరమాస్‌గా అలరించనుంది. అనిరుధ్ రవిచందర్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. సన్ పిక్చర్స్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ సినిమా తమిళ, తెలుగు, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో విడుదల కానుంది. ఈ సినిమాకు మరో ప్రత్యేకత ఏమిటంటే, రజినీకాంత్, ఆమిర్ ఖాన్ కాంబినేషన్ 29 ఏళ్ల తర్వాత మళ్లీ తెరపైకి రానుంది. గతంలో వీరిద్దరూ కలిసి 'ఆతంక్ హీ ఆతంక్' (1995) చిత్రంలో నటించారు. 'కూలీ' 100 కంటే ఎక్కువ దేశాలలో విడుదల చేయడానికి నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారని సమాచారం.

# జిమ్‌కి వెళ్లడం మానేశాను



సాధారణంగా బరువు తగ్గేందుకు చాలా మంది జిమ్‌కి వెళుతుంటారు. అయితే జిమ్‌కి వెళ్లడం మానేసిన దగ్గర నుండి బరువు తగ్గుతూ వచ్చిందట. ఓ ప్రముఖ హీరోయిన్. ఆమె మరెవరో కాదు బాలీవుడ్ అందాల నటి విద్యా బాలన్. ఆమె పద్మశ్రీ, విశ్వవిఖ్యాత నటసార్వభౌమ నందమూరి తారకరామారావు (ఎన్టీఆర్) జీవితం ఆధారంగా తెరకెక్కిన 'ఎన్టీఆర్ కథానాయకుడు' మరియు 'ఎన్టీఆర్ మహానాయకుడు' చిత్రాలో బసవతారకమ్మ పాత్రలో నటించి తెలుగు ప్రేక్షకులని ఎంతగానో అలరించింది. తాజాగా ఒక ఇంటర్వ్యూలో విద్యా బాలన్ తన శరీర ఆకృతి గురించి మాట్లాడింది. కెరీర్ ఆరంభం నుంచి తాను అనేక విమర్శలు ఎదుర్కొందట. లావుగా ఉన్నావు, ఫిట్‌గా లేవు అనే విమర్శలు తీవ్రంగా ఎదుర్కొన్నట్టు చెప్పింది.అయితే వాటిని అధిగమించేందుకు కఠినమైన డైట్లు, జిమ్ సెషన్లు ప్రయత్నించిన, ఫలితం కనిపించలేదని పేర్కొంది.అయితే చివరికి చెన్నైకి చెందిన 'అముర్ న్యూట్రిషన్ గ్రూప్' తో సంప్రదించగా, ఆమెకు బరువు సమస్య ఫాట్ వల్ల కాకుండా శరీరంలో ఏర్పడిన ఇన్ఫ్లమేషన్ వల్ల అని స్పష్టమైందట. వారి సూచనలతో ఏడాది పాటు ఎలాంటి వ్యాయామం లేకుండా కేవలం డైటింగ్ ద్వారా బరువు తగ్గానని విద్యా చెప్పింది. నేనెప్పుడూ లేనంత ఆరోగ్యంగా ఉన్నట్లు భావిస్తున్నాను అంటూ విద్యా బాలన్ చెప్పుకొచ్చింది. అయితే, తను పాటించిన పద్ధతి అందరికీ ఒకే ఫలితాన్ని ఇస్తుందని తాను చెప్పడం లేదని పేర్కొనడం కొసమెరుపు .2003లో బెంగాలీ చిత్రం 'భలో థేకో' ద్వారా సినీరంగ ప్రవేశం చేసిన విద్యా బాలన్, 2005లో 'పరిణీతా' సినిమాతో హిందీ చిత్రరంగంలో అడుగుపెట్టింది. తర్వాతి కాలంలో ఆమె నటించిన 40కు పైగా చిత్రాలు మంచి విజయాలు సాధించాయి. 2024లో విడుదలైన హర్రర్ కామెడీ 'భూల్ భూలయ్యా 3' లో మంజులికా, మల్లికా అనే రెండు విభిన్న పాత్రలతో ప్రేక్షకుల్ని అలరించింది. విద్యా బాలన్ తన నటనతోనే కాదు, స్పష్టమైన అభిప్రాయాలతో, ఆత్మవిశ్వాసంతో కూడిన వ్యక్తిత్వంతోనూ అభిమానుల దృష్టిని ఆకర్షిస్తూ ఉంటుంది. 46 ఏళ్ల విద్యా బాలన్ ఆరోగ్యంపై ఆమె తీసుకున్న చొరవ, బాడీ షేమింగ్‌కు ధీటుగా ఇచ్చిన సమాధానం ఎంతో మందికి స్ఫూర్తిదాయకం.

# 'వార్ 2' షూటింగ్ కంప్లీట్.. హృతిక్ రోషన్ ఎమోషనల్ పోస్ట్



వార్ 2 సినిమా షూటింగ్ పూర్తయిన సందర్భంగా బాలీవుడ్ స్టార్ హృతిక్ రోషన్ సోషల్ మీడియాలో ఎమోషనల్ పోస్ట్ పెట్టారు. 149 రోజుల పాటుసాగిన ఈ ప్రయాణాన్ని గుర్తుచేసుకుంటూ, సినిమా కోసం పడిన కష్టాన్ని, చెమటను, గాయాలను గుర్తుచేసుకున్నారు.వార్ 2 షూటింగ్ కంప్లీట్ అయిన నాకు ఏదో తెలియని భావన కలిగింది. 149 రోజుల విరామం లేని పోరాటం, యాక్షన్, డ్యాన్స్, రక్తం, చెమట, గాయాలు%ౌ% ఇదంతా విలువైనదే! తారక్ సర్, మీతో కలిసి పనిచేయడం, మీతో కలిసి ఇంత ప్రత్యేకమైన చిత్రాన్ని రూపొందించడం చాలా గొప్ప గౌరవం. అద్వానీ కియారా, మీలోని ఆ డేంజరస్ సైడ్ చూసేందుకు ప్రపంచం ఆసక్తిగా ఎదురుచూస్తోంది. మీతో స్క్రీన్ షేర్ చేసుకోవడం అద్భుతంగా ఉంది. ఆది, అయాన్ల అద్భుతమైన సినిమాటిక్ విజన్‌ని మీరంతా చూసేందుకు నేను వేచి ఉండలేను. వార్ 2 టీమ్‌కు, నటీనటులకు, సిబ్బందికి.. మీ టాలెం ట్‌ని పంచుకున్నందుకు, ప్రతిరోజు మీ శాయశక్తులా కృషి చేసినందుకు ధన్యవాదాలు.చివరగా.. కబీర్ పాత్రకు గుడ్ బై చెప్పడం ఎప్పుడూ కాస్త బాధగానే ఉంటుంది. మళ్లీ నార్మల్ అవ్వడానికి నాకు కొన్ని రోజులు పడుతుంది. ఆగస్టు 14, 2025న వార్ 2 సినిమాను మీ ముందుకు తీసుకురాబోతున్నామంటూ హృతిక్ వెల్లడించారు

# పంచాయత్ 5.. కొత్త సీజన్ అనౌన్స్‌మెంట్ ఇచ్చిన ప్రైమ్ వీడియో




ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియోలో సూపర్ హిట్ అయిన పాపులర్ వెబ్ సిరీస్ పంచాయత్ తన కొత్త సీజన్‌ను ప్రకటించింది. ఇప్పటికే గత నెల నాలుగో సీజన్‌ను వదిలిన మేకర్స్ తాజాగా ఐదవ సీజన్ అప్‌డేట్ ఇచ్చారు. ఐదో సీజన్ వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు రాబోతున్నట్లు తెలిపారు. ఈ విషయాన్ని తెలుపుతూ 'అమెజాన్ ప్రైమ్ వీడియో' కొత్త పోస్టర్‌ను పంచుకుంది .సీజన్4లో ఫులేరా గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో సాగగా.. వచ్చే కొత్త ఎలా ఉండబోతుందని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. జితేంద్ర కుమార్, నీనా గుప్తా, రఘుబీర్ యాదవ్ తదితరులు ఇందులో కీలక పాత్రల్లో నటించగా.. దీపక్ కుమార్ మిశ్రా, అక్షత్ సంయుక్తంగా తెరకెక్కించారు.

# ఫిష్ వెంకట్‌కి ఆర్థిక సాయం అందించిన విశ్వక్ సేన్




ప్రముఖ తెలుగు నటుడు, కామెడీ విలన్‌గా ప్రేక్షకులకి ఫుల్ ఎంటర్టైన్‌మెంట్ అందించిన ఫిష్ వెంకట్ ప్రస్తుతం తీవ్ర ఆరోగ్య సమసలతో బాధపడుతున్నారు. కిడ్నీ సంబంధిత వ్యాధితో అతని ఆరోగ్యం రోజు రోజుకూ క్షీణిస్తోంది. ప్రస్తుతం బోడుప్పల్‌లోని ఆర్బీఎం ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయనకు అత్యవసరంగా కిడ్నీ మార్పిడి అవసరం ఏర్పడింది. వెంకట్ కుమార్తె స్రవంతి తెలిపిన వివరాల ప్రకారం, ఆయన రెండు కిడ్నీలు పూర్తిగా పనిచేయకపోవడంతో గత కొన్నేళ్లుగా డయాలసిస్ చేయిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం కిడ్నీ మార్పిడి తప్ప మరో మార్గం లేదని ఆమె పేర్కొంది. అయితే డోనర్ కోసం ప్రయత్నాలు కొనసాగుతున్నాయని, తమ కుటుంబం ఆర్థికంగా చాలా ఇబ్బంది పడుతోందని వాపోయారు.వెంకట్ ఆరోగ్య పరిస్థితిపై స్పందించిన యువ హీరో విశ్వక్ సేన్ మంచి మనసు చాటుకున్నారు. ఆయన రూ.2 లక్షల చెక్కును వెంకట్ కుటుంబానికి అందజేశారు. దీనికి సంబంధించిన ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. విశ్వక్ చేసిన సాయం పట్ల పలువురు సినీ ప్రముఖులతో పాటు అభిమానులు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు .ఇక వెంకట్ ఆపరేషన్‌కి కావల్సినంత మనీని ప్రభాస్ ఏర్పాటు చేస్తాడని అనేక వార్తలు వచ్చాయి.. కానీ ఈ వార్తల్లో నిజం లేదని, వెంకట్ భార్య సువర్ణ , కుమార్తె స్రవంతి స్పష్టం చేశారు. ఎవరో "ప్రభాస్ మేనేజర్" పేరుతో ఫోన్ చేసి తమని తప్పుదారి పట్టించారని చెప్పారు. అయితే ప్రభాస్‌కు ఈ విషయం నిజంగా తెలియకపోవచ్చు, తెలిస్తే ఆయన ఖచ్చితంగా సహాయం చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.సినీ తమ కుటుంబం ఆర్థికంగాపరిశ్రమ పెద్దలు స్పందించాలంటూ వెంకట్ కుటుంబం వేడుకుంటుంది. టాలీవుడ్ సీనియర్ ప్రముఖులు, పెద్దలు, నటులు ముందుకొచ్చి సహాయం చేయాలంటూ కన్నీటి విజ్ఞప్తి చేశారు. తమ ఇల్లు అమ్మినా కిడ్నీ మార్పిడి ఖర్చులకు సరిపోవడం లేదని చెప్పారు. ప్రస్తుతం డోనర్ కోసం అనేక సంస్థలను సంప్రదిస్తున్నాం అని తెలిపారు. ఫిష్ వెంకట్ టాలీవుడ్‌లో కమెడియన్‌గా, విలన్‌గా మంచి గుర్తింపు పొందారు. బన్నీ, గబ్బర్ సింగ్, దిల్, కంచె, అదుర్స్, ఆడో రకం ఈడో రకం, ఖైదీ నెం.150 వంటి పలు చిత్రాల్లో తనదైన స్టైల్‌తో అలరించారు. ఇటీవల 'కాఫీ విత్ ఏ కిల్లర్' అనే వెబ్ సిరీస్, 'మా వింత గాధ వినుమా' వంటి చిత్రాల్లో కనిపించారు.

# బాలయ్య హీరోయిన్‌కి ఆగ్రహం తెప్పించిన ఫొటోగ్రాఫర్స్



హీరోయిన్లు పబ్లిక్ ప్లేస్‌లో కనిపిస్తే చాలు, అభిమానులూ, ఫోటోగ్రాఫర్లూ వారి వెనక పడి ఎలాంటి ఇబ్బందులకి గురి చేస్తుంటారో మనం చూస్తూనే ఉన్నాం. సెల్ఫీలు, ఆటోగ్రాఫ్‌లు, వీడియోలు ఇలా ఓ రేంజ్ హడావిడి మొదలవుతుంది. కొంతమంది సెలబ్రిటీలు వారి ప్రేమను ఓపికతో హ్యాండిల్ చేస్తే, మరికొంతమందికి మాత్రం చిరాకు కలుగుతుంది. తాజాగా గ్లామర్ డాల్ ప్రగ్యా జైస్వాల్‌కి కూడా ఇలాంటి పరిస్థితే ఎదురు కాగా, ఆగ్రహంతో వెళ్లింది. ఇందుకు సంబంధించిన వీడియో ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతుంది.ఇటీవల ఓ పార్టీలో పాల్గొన్న ప్రగ్యా జైస్వాల్‌ను చూసిన ఫోటోగ్రాఫర్లు ఒక్కసారిగా ఆమెను చుట్టుముట్టారు. ఆమె వెంటపడి మరీ ఫోటోలు తీయడం మొదలుపెట్టారు. దీంతో ప్రగ్యా కొద్దిగా అసహనం వ్యక్తం చేసింది. ఫోటోగ్రాఫర్స్‌ని ఏదో తిట్టేసుకుంటూ వెళ్లింది. ఇప్పుడు ప్రగ్యా వీడియో నెట్టింట వైరల్ కాగా, దీనిపై నెటిజన్స్ పలు రకాలుగా కామెంట్స్ చేస్తున్నారు. సెలబ్రిటీలని ఇలా ఇబ్బంది పెట్టడం కరెక్ట్ కాదని ఫోటోగ్రాఫర్స్‌పై ఫైర్ అవుతున్నారు. మరి కొందరు అలాంటి డ్రస్ వేసుకుని పబ్లిక్ ప్లేస్‌కు వచ్చావు.. ఇప్పుడు ఫోటోలు తీస్తే ఎందుకు బాధపడుతున్నావు? అంటూ ప్రగ్యానే తప్పు చేసినట్టుగా కామెంట్లు చేస్తున్నారు.తెలుగులో డేగ సినిమాతో ఎంట్రీ ఇచ్చిన ప్రగ్యా, కంచె సినిమా ద్వారా మంచి పేరు తెచ్చుకుంది. ఆ తర్వాత కొన్ని సినిమాలు చేసినా సరైన బ్రేక్ రాలేదు. కానీ బాలయ్యతో చేసిన 'అఖండ' మూవీతో ఆమె క్రేజ్ బాగా పెరిగింది. ఇటీవల 'డాకు మహారాజ్' చిత్రంలోనూ కనిపించి ఆకట్టుకుంది. ఇక సినిమాలతో పాటు యాడ్స్, ఫ్యాషన్ ఈవెంట్స్‌లోనూ ఈ ముద్దుగుమ్మ ఎక్కువగా కనిపిస్తోంది. సోషల్ మీడియాలో కూడా ప్రగ్యా యాక్టివ్‌గా ఉండి తన ఫొటోషూట్లతో కుర్రకారుకు మతి పోగొడుతోంది. అయితే పబ్లిక్ ఫిగర్‌గా ఉండటం అంటే ఫ్యాన్‌ఫాలోయింగ్‌తో పాటు ఇలాంటివి కూడా సహించాల్సిందే అని కొందరు అంటున్నారు.

# ఆమెతోనాకు ఎప్పుడో పెళ్లైపోయింది.. గౌరి స్ప్రాట్‌తో రిలేషన్‌షిప్‌పై ఆమిర్ ఖాన్



బాలీవుడ్ మిస్టర్ పర్ఫెక్షనిస్ట్ ఆమిర్ ఖాన్ ముచ్చటగా మూడోసారి ప్రేమలో పడిన విషయం తెలిసిందే. బెంగళూరుకు చెందిన గౌరీ స్ప్రాట్ అనే మహిళతో కొన్నాళ్లుగా డేటింగ్‌లో ఉన్నాడు. ఇటీవలే తన 60వ పుట్టినరోజు సందర్భంగా మీడియాతో ప్రత్యేకంగా ముచ్చటించిన ఆమిర్.. ఈ విషయాన్ని స్వయంగా వెల్లడించాడు. తాజాగా గౌరీతో తన రిలేషన్ గురించి ఆమిర్ ఖాన్ కీలక విషయాలు వెల్లడించారు. ఆమెతో తనకు ఎప్పుడో పెళ్లైపోయిందంటూ చెప్పుకొచ్చారు.' గౌరీ, నేనూ మా బంధం పట్ల చాలా సీరియస్‌గా ఉన్నాం. చాలా నిబద్ధతతో కూడిన బంధంలో ఉన్నాం. మేము ఇప్పుడు జీవిత భాగస్వాములం. ఇక పెళ్లి గురించి అంటారా.. నా మనసులో నేను ఇప్పటికే ఆమెను వివాహం చేసుకున్నాను. దానిని అధికారికంగా ఎప్పుడు ప్రకటించాలనేదానిపై ముందు ముందు నిర్ణయించుకుంటాం' అని చెప్పుకొచ్చారు. ఆమిర్ కామెట్స్ ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. 1986లో రీనా దత్తాను పెళ్లి చేసుకున్న ఆమిర్.. 2002లో విడాకులు తీసుకున్నాడు. ఆ తర్వాత బాలీవుడ్ మహిళా డైరెక్టర్ కిరణ్ రావుతో ప్రేమలో పడి.. 2005లో పెళ్లిపీటలెక్కాడు. ఈ జంట కూడా 2021లో విడిపోయిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం గౌరీతో డేటింగ్ చేస్తున్నారు. ప్రస్తుతం తన ఆరేళ్ల కొడుకుతో కలిసి గౌరీ బెంగళూరులోనే ఉంటున్నది. ఈమె తల్లి కూడా సెలెబ్రిటీ స్టయిలిస్ట్. వీరికి బెంగళూరు, ముంబయి నగరాల్లో సెలూన్లు ఉన్నాయి. ఏడాదిన్నరగా డేటింగ్‌లో ఉన్న ఆమిర్ %-% గౌరీ బంధానికి ఇరు కుటుంబాలు ఓకే చెప్పాయట. దాంతో.. తమ బంధం గురించి బయటపెట్టాడు ఆమిర్. "గౌరీ, నేను పాతికేళ్లుగా స్నేహితులం. ఏడాది కాలంగా ఇద్దరం డేటింగ్‌లో ఉన్నాం!" అంటూ ఆమిర్ ఇటీవలే వెల్లడించాడు.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861